# బాబాపై స్నేహానికి గుర్తు - బాబా సమానంగా అవ్వటం .... 18-1-92

## అవ్యక్త దినోత్సవానికి అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బేహద్ తల్లి, తండ్రి ఎదురుగా బేహద్ పరివారం అంతా ఉంది. కేవలం ఈ సభయే కాదు, నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి పిల్లల యొక్క చిన్న బ్రాహ్మణపరివారం అతీతమైన మరియు ప్రియమైన పరివారం, అలౌకిక పరివారం, చిత్రంలో ఉంటూ విచిత్ర అమూల్య పరివారం ఎదురుగా ఉంది. బాప్‌దాదా అమృతవేళ నుండి పిల్లలందరి స్నేహం, బాబాని కలుసుకోవాలి, వరదానం తీసుకోవాలని మధురాతిమధురమైన ఆత్మికసంభాషణ వింటున్నారు. అందరి మనస్సులో స్నేహం యొక్క భావన మరియు సమానంగా అవ్వాలనే శ్రేష్టకామన యొక్క ఉత్సాహ ఉల్లాసాలను నలువైపుల చూసారు. ఈరోజు ఎక్కువమంది పిల్లల ఎదురుగా నెంబర్‌వన్ శ్రేష్టాత్మ అయిన బ్రహ్మ తల్లి, తండ్రి రూపంలో ప్రత్యక్షరూపంలో ఉన్నారు. అందరి మనస్సులో ఈరోజు విశేషంగా ప్రేమసాగరుడైన బాప్‌దాదా యొక్క ప్రేమస్వరూపం ప్రత్యక్షరూపంలో నయనాల ఎదురుగా ఉంది. నలువైపుల ఉన్న పిల్లలందరి స్నేహగీతాలు మరియు మనస్సు యొక్క పాటలు బాప్‌దాదా విన్నారు. ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా పిల్లలకు ఇదే వరదానం ఇస్తున్నారు - సదా ప్రతి సమయం, ప్రతి ఆత్మతో, ప్రతి పరిస్థితిలో స్నేహమూర్తి భవ! ఎప్పుడు కూడా మీ స్నేహమూర్తి, స్నేహ ముఖం, స్నేహవ్యవహారం, స్నేహ సంబంధ, సంపర్కాలను వదలవద్దు, మర్చిపోవద్దు. ఏ వ్యక్తి లేదా ప్రకృతి, మాయ ఎటువంటి వికరాలరూపం, జ్వాలారూపం ధరించి ఎదురుగా వచ్చినా కానీ ఆ వికరాల జ్వాలా రూపాన్ని సదా స్నేహమనే శీతలత ద్వారా పరివర్తన చేసుకుంటూ ఉండాలి. ఈ క్రొత్త సంవత్సరంలో విశేషంగా స్నేహం ఇవ్వాలి, స్నేహం తీసుకోవాలి. సదా స్నేహదృష్టి, స్నేహవృత్తి, స్నేహమయ కృతి ద్వారా స్నేహసృష్టిని తయారుచేయాలి. ఎవరైనా స్నేహం ఇవ్వకపోయినా కానీ మాస్టర్ స్నేహస్వరూప ఆత్మలైన మీరు దాత అయ్యి ఆత్మికస్నేహాన్ని ఇస్తూ వెళ్ళండి. ఈరోజుల్లో అనేక జీవాత్మలు స్నేహం అంటే సత్యమైనప్రేమ కోసం దాహంతో ఉన్నారు. ఒక ఘడియ స్నేహం కోసం అంటే ఒక బిందువు కోసం దాహంతో ఉన్నారు. సత్యమైన స్నేహం కోసం అలజడి అయ్యి భ్రమిస్తున్నారు, సత్యమైన ఆత్మికస్నేహం కోసం వెతుకుతున్నారు. అటువంటి దాహంతో ఉన్న ఆత్మలకు తోడునిచ్చేవారు మాస్టర్ జ్ఞానసాగరులైన మీరే. మిమ్మల్ని మీరు అడగండి- ఆత్మలైన మీరందరు బ్రాహ్మణపరివారంలోకి పరివర్తన చేసింది, మిమ్మల్ని ఆకర్షితం చేసిన విశేష ఆధారం ఏమిటి? ఈ సత్యమైన ప్రేమ, తల్లి, తండ్రి యొక్క ప్రేమ, ఆత్మిక పరివారం యొక్క ప్రేమయే; ఈ ప్రేమ యొక్క ప్రాప్తియే మిమ్మల్ని పరివర్తన చేసింది. జ్ఞానం తర్వాత అర్ధం చేసుకుంటారు కానీ మొదట ఆకర్షించేది - సత్యమైన నిస్వార్ధమైన పరివారిక ప్రేమ. ఇదే పునాది కదా, దీని ద్వారానే అందరూ వచ్చారు కదా! విశ్వంలో కోటానుకోట్లకు అధిపతులైనవారు చాలామంది ఉన్నారు కానీ పరమాత్మ యొక్క సత్యమైన ప్రేమ కోసం దాహంతో ఉన్నారు ఎందుకు? కోట్లతో ఈ ప్రేమ లభించదు. వైజ్ఞానికులను చూడండి - అల్పకాలిక సుఖ సాధనాలు ఎన్నింటినో విశ్వానికి ఇచ్చారు కానీ ఎంత పెద్ద వైజ్ఞానికులో అంతగా ఇంకా ఏదో పరిశోధన చేయాలి, ఇంకా ఏదో పరిశోధన చేయాలి.... అనుకుంటూ పరిశోధనలోనే నిమగ్నమై

Created by Universal Document Converter

ఉన్నారు, సంతుష్టత యొక్క అనుభూతి లేదు, ఇంకా ఏదో చేయాలి, ఇంకా ఏదో చేయాలి, దీనిలోనే సమయాన్ని పోగొట్టుకుంటున్నారు. వారికి పరిశోధనయే ప్రపంచం అయిపోయింది. మీవంటి స్నేహసంపన్న జీవితం యొక్క అనుభూతి లేదు. నాయకులను చూడండి! తమ కుర్చీని సంభాళించుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు. రేపు ఏమౌతుందో అనే చింతలో నిమగ్నమై ఉన్నారు. మరియు బ్రాహ్మణాత్మలైన మీరు సదా పరమాత్మ ప్రేమ యొక్క ఊయలలో ఊగుతున్నారు. రేపటి చింత లేదు. రేపటి గురించి చింత లేదు, మృత్యువు గురించి చింత లేదు. ఎందుకు? ఎందుకంటే మీకు తెలుసు - ఏది జరుగుతుందో అది కూడా మంచిది మరియు ఏది జరగాలో అది ఇంకా మంచిది. ఇలా మంచిది, మంచిది అంటూ మంచిగా అయిపోయారు.

బ్రాహ్మణజీవితం అంటే చెడుకి వీడ్కోలు ఇవ్వటం మరియు సదా అన్నీ చాలా మంచివి అని శుభాకాంక్షలు ఇవ్వటం. ఇలా చేసారా లేదా ఇప్పుడు వీడ్కోలు ఇస్తున్నారా? పాత సంవత్సరానికి వీడ్కోలు, క్రొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు ఇచ్చారు కదా! శుభాకాంక్షల కార్డులు చాలా వచ్చాయి కదా! చాలామంది పిల్లల శుభాకాంక్షల కార్డులు లేదా ఉత్తరాలు వచ్చాయి. బాప్‌దాదా అంటున్నారు - క్రొత్త సంవత్సరం యొక్క కార్డులు పంపించారు లేదా సంకల్పం చేసారు కానీ సంగమయుగంలో ప్రతి సెకను క్రొత్తది కదా! సంగమయుగం యొక్క ప్రతి సెకను శుభాకాంక్షల యొక్క కార్డులు పంపించకండి, అలా పంపిస్తే కార్డులను సంభాళించడమే కష్టం అయిపోతుంది. కనుక కార్డుకి బదులు రికార్డ్ పెట్టుకోండి - ప్రతి సెకను క్రొత్తదిగా అనుభవం చేసుకున్నానా? ప్రతి క్రొత్త సెకనులో క్రొత్త ఉత్సాహ,ఉల్లాసాలను అనుభవం చేసుకున్నానా? ప్రతి సెకను స్వయంలో ఏ నవీనత అంటే దివ్యత, విశేషతను అనుభవం చేసుకున్నారా? వాటికి శుభాకాంక్షలు చెప్పాలి. ఏదొక ఉత్సవం జరుగుతుంటే శుభాకాంక్షలు చెప్పుకుంటారు కదా! బ్రాహ్మణాత్మలైన మీకు అన్నింటికంటే పెద్ద ఉత్సవం ఏమిటి? ఉత్సవం అంటే సంతోషకర సమయం లేదా సంతోషకర రోజు. ఉత్సవంలో అన్నింటికంటే ముఖ్యంగా అందరు కలుసుకుంటారు. కలుసుకోవడమే సంతోషం. మీ అందరికీ ప్రతి సమయం పరమాత్మ మిలనం మరియు శ్రేష్టాత్మల మిలనం జరుగుతుంది కదా! అంటే ప్రతి సమయం ఉత్సవం అయ్యింది కదా! నాట్యం చేయండి, పాడండి మరియు తినండి - ఇదే ఉత్సవం. బ్రహ్మాబాబా యొక్క భండారీ నుండి తింటున్నారు అంటే బ్రహ్మాభోజనం తింటున్నారు. కుటుంబంలో ఉండేవారు తమ సంపాదనతో తినటం లేదు, సెంటర్‌లో ఉండేవారు సెంటర్ యొక్క భండారీ నుండి తినటంలేదు కానీ బ్రహ్మాబాబా యొక్క భండారీ నుండి మరియు శివబాబా యొక్క భండారీ నుండి తింటున్నారు. నా కుటుంబం, నా సెంటర్ అనకూడదు. కుటుంబంలో ఉంటున్నా నిమిత్తులు, బాబా శ్రీమతానుసారం నిమిత్తమయ్యారు, మరియు సెంటర్‌లో ఉంటున్నా కానీ అది బాబా సెంటర్, నాది కాదు. అనుకోవాలి. అందువలన శివబాబా యొక్క భండారీ మరియు బ్రహ్మాబాబా యొక్క భండారా - ఈ స్మృతి ద్వారా భండారీ కూడా నిండుగా ఉంటుంది. భండారా కూడా నిండుగా ఉంటుంది. నాది అనేది వస్తే భండారా లేదా భండారీలో వృద్ధి అనేది ఉండదు. ఏ కార్యంలో అయినా ఒకవేళ ఏదైనా లోపం లేదా లోటు వస్తే దానికి కారణం - బాబాది అనుకోవడానికి బదులు నాది అనే కల్తీ చేస్తున్నారు అందువలనే లోటు వస్తుంది. బంగారంలో కల్తీ కలిసినట్లు ఇక్కడ కూడా కల్తీ కలిస్తే లోటు వస్తుంది. బ్రాహ్మణజీవితం అంటే ప్రతి సెకను ఉత్సవం జరుపుకునే శుభాకాంక్షల యుగం.

Created by Universal Document Converter

అర్థమైందా! ఈరోజు మీరందరు మాటలకి అతీతంగా వెళ్తున్నారు మరియు మాటలకు అతీతమైన బాప్‌దాదాని మాటలలోకి తీసుకువస్తున్నారు. ఈ అభ్యాసం చాలా మంచిది - ఇప్పుడిప్పుడే మాటలలోకి రావాలి, ఏదైనా చర్చించుకుంటున్నా కానీ అటువంటి వాతావరణంలో కూడా మాటలకి అతీతం అవ్వాలి అని సంకల్పం చేయగానే సెకనులో మాటలకి అతీతంగా ఫరిస్తా స్థితిలో స్థితులైపోండి. ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే ఫరిస్తా అంటే మాటలకి అతీతమైన అవ్యక్తస్థితి. వాతావరణం చాలా మాటలతో ఉంది అందువలన మాటలకి అతీతం అవ్వడానికి సమయం కావాలి ఇలా అనకూడదు, ఇలా ఉండకూడదు. ఎందుకంటే అంతిమ సమయంలో నలువైపుల వ్యక్తుల యొక్క మరియు ప్రకృతి యొక్క అలజడి మరియు ధ్వనులు ఉంటాయి. అరవటం మరియు కదిలించటం - ఇదే వాతావరణం ఉంటుంది. అటువంటి సమయంలోనే సెకనులో అవ్యక్తఫరిస్తా నుండి నిరాకారి అశరీరి ఆత్మను అనే అభ్యాసం ఉండాలి. ఈ అభ్యాసమే విజయిగా చేస్తుంది. ఈ స్మృతి అంటే స్మరణయే విజయీమాలలోకి తీసుకువస్తుంది. అందువలన ఈ అభ్యాసం ఇప్పటినుండే చాలా అవసరం. వీరినే ప్రకృతిజీత్, మాయాజీత్ అంటారు. యజమాని అయ్యి కావాలంటే నోటి పాట పాడండి లేదా చెవుల ద్వారా వినండి ఒకవేళ వద్దనుకుంటే సెకనులో ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టేయండి. సగం స్టాప్ కాదు, ఫుల్‌స్టాప్. ఇదే బ్రహ్మాబాబా సమానంగా అవ్వటం. స్నేహానికి గుర్తు - సమానంగా అవ్వటం. నాకే ఎక్కువ స్నేహం అని ప్రతి ఒక్కరు అంటున్నారు. ఎవరికి బ్రహ్మాబాబాపై ఎక్కువ స్నేహం ఉంది అని అడిగితే, అందరూ నాకే ఎక్కువ అంటారు కదా! ఎలా అయితే స్నేహంలో నాది ఎక్కువ అనుకుంటున్నారో అదేవిధంగా సమానంగా అవ్వటంలో కూడా తీవ్రపురుషార్థం చేయండి - నేను నెంబర్‌వన్ ఆత్మతో, దంపతపూసతో పాటు ఉండే పూసగా మాలలో గ్రుచ్చబడతాను అని. దీనినే స్నేహానికి బదులు ఇవ్వటం అంటారు. స్నేహంతో మధువనానికి పరుగు పెట్టటంలో తెలివైనవారు. అందరు త్వరత్వరగా పరుగుపెట్టుకుని వచ్చేశారు కదా! ఈ ప్రత్యక్ష స్వరూపాన్ని ఎలా అయితే చూపించారో అదేవిధంగా సమానంగా అయ్యే ప్రత్యక్షస్వరూపాన్ని చూపించండి. స్థానం చిన్నది కానీ హృదయం పెద్దది కనుక స్థానం లభించలేదు అని నిందించకండి. హృదయం విశాలంగా ఉంటే, ప్రేమ ఉంటే ఆ ప్రేమలో ఏ కష్టం కష్టంగా అనిపించదు. బాప్‌దాదా పిల్లల యొక్క కష్టం కూడా చూడలేకపోతున్నారు. యోగం చేయండి స్థానం తయారైపోతుంది.

**నలువైపుల దేశవిదేశాలలో స్నేహంలో ఇమిడి ఉన్న శ్రేష్ఠాత్మల యొక్క చాలా చాలా సంకల్పాల** ద్వారా, ఉత్తరాల ద్వారా, సందేశాల ద్వారా ఈ స్మృతిదినోత్సవం యొక్క లేదా క్రొత్త సంవత్సరం యొక్క ప్రియస్మృతులు బాప్‌దాదాకి వచ్చాయి. అందరి మనస్సు యొక్క మధురాతి మధురమైన పాట బాప్‌దాదా విన్నారు. రిటన్‌లో బాప్‌దాదా కూడా పిల్లలందరికీ మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలు అంటూ ప్రియస్మృతులు ఇస్తున్నారు. ఎగురుతున్నారు మరియు తీవ్రగతితో ఎగురుతూ ఉండండి. మాయ యొక్క ఆటను ఆటగాడివలె చూస్తూ నడవండి. ప్రకృతి యొక్క పరిస్థితులను మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యి ఆటగా భావించి దాటేయండి. బాబా యొక్క చేయి మరియు తోడు అంటే శ్రీమతరూపీ చేయి మరియు దివ్యబుద్ధి యోగం రూపీ తోడుని సదా అనుభవం చేసుకుంటూ సమర్థంగా అయ్యి సదా పాస్‌విత్‌ఆనర్‌గా అవుతూ నడవండి. సదా స్నేహమూర్తి భవ! అనే వరదానాన్ని సదా స్మృతిస్వరూపంలో ఉంచుకోండి. ఈవిధమైన సర్వ స్నేహిమూర్తులకు, సదా మాస్టర్‌దాత ఆత్మలకు తల్లి, తండ్రి యొక్క శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# అనేక జన్మలు ప్రేమ సంపన్న జీవితం తయారుచేసుకోవడానికి ఆధారం - ఈ జన్మలోని పరమాత్మ ప్రేమ .... 13-2-92

**ఫిబ్రవరి 14వ తారీఖున విదేశీయులు ప్రేమికుల రోజు జరుపుకుంటారు అందువలన ఈరోజు ఓంశాంతి భవనాన్ని సుందర స్వర్గంగా అలంకరించారు, అలా అలంకరించిన వేదికపై బాప్‌దాదా వచ్చారు -**

ఈరోజు సర్వశక్తుల సాగరుడు మరియు సత్యమైన స్నేహ సాగరుడు మనోభిరాముడైన బాప్‌దాదా తన అతిస్నేహి సమీప పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక స్నేహమిలనం లేదా ప్రేమతో కూడిన మేళా యొక్క విచిత్రమిలనం. సత్యయుగం ఆది నుండి కలియుగం వరకు అనేక మిలన మేళాలు జరిగాయి కానీ ఈ ఆత్మిక మిలనమేళా ఇప్పుడే, సంగమయుగంలోనే జరుగుతుంది. ఈ మిలనం ఆత్మికమిలనం. మనోభిరాముడైన తండ్రి మరియు సత్యమైన మనస్సు కలిగిన పిల్లల యొక్క మిలనం ఇది. ఈ మిలనం అనేక రకాల అలజడులను తొలగించే మిలనం. ఆత్మికగౌరవం యొక్క స్థితిని అనుభవం చేయించేది. సహజంగా పాతజీవితాన్ని పరివర్తన చేసే మిలనం ఇది. ఈ మిలనం సర్వశ్రేష్ఠ ప్రాప్తుల యొక్క అనుభూతులతో సంపన్నంగా చేసేది. ఈవిధమైన విచిత్ర ప్రియమైన మేళాకి కోటానుకోట్ల భాగ్యవాన్ ఆత్మలైన మీరందరు వచ్చారు. పరమాత్మని ఈ మేళా సర్వప్రాప్తులను పొందే మేళా, సర్వసంబంధాలను అనుభవం చేసుకునే మేళా, సర్వ ఖజానాలతో సంపన్నంగా అయ్యే మేళా. సంగమయుగీ శ్రేష్ఠ అలౌకిక ప్రపంచం యొక్క మేళా ఇది. ఎంతో ప్రియమైనది! ఈ అనుభూతిని పొందే పాత్రులుగా కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన మీరు పరమాత్మకి ప్రియమైన ఆత్మలు. కోటానుకోట్ల ఆత్మలు ఈ అనుభూతి గురించి వెతుకుతున్నారు కానీ మీరు మిలనం చేసుకుంటున్నారు. మరియు సదా పరమాత్మ మిలన మేళాలోనే ఉంటున్నారు. ఎందుకంటే మీకు బాబా అంటే ప్రియం మరియు బాబాకి మీరంటే ప్రియం. మరయితే ప్రియమైనవారు ఎక్కడ ఉంటారు? సదా ప్రేమ యొక్క మిలనమేళాలో ఉంటారు. మీరు కూడా సదా మేళాలో ఉంటున్నారా లేక ఒంటరిగా ఉంటున్నారా? బాబా మరియు మీరు ఇద్దరు కలిసి ఉంటున్నారు అంటే ఏమైనట్లు, మిలనమేళా అయ్యింది కదా! మీరు ఎక్కడ ఉంటున్నారు? అని ఎవరైనా అడిగితే; మేము పరమాత్మ మిలన మేళాలో ఉంటున్నాము అని నిశ్చయంతో చెప్తారు. దీనినే ప్రేమ అంటారు. సత్యమైన ప్రేమ అంటే ఒకరి నుండి ఒకరు తనువుతో, మనస్సుతో వేరవ్వరు. వేరవ్వరు మరియు ఎవరూ వేరు చేయలేరు. ప్రపంచమంతటిలో ఉన్న కోట్లాది ఆత్మలు, ప్రకృతి, మాయ, పరిస్థితులు వేరు చేయాలనుకున్నా, పరమాత్మ మిలనం నుండి వేరు చేసే శక్తి ఎవరికీ లేదు. దీనినే సత్యమైనప్రేమ అంటారు. ప్రేమను తొలగించేవారు తొలగిపోతారు కానీ ప్రేమ తొలగదు. ఇలా పక్కా మరియు సత్యమైన ప్రేమికులు కదా?

ఈరోజు పక్కా ప్రేమికులరోజుని జరుపుకుంటున్నారు కదా? ఇటువంటి ప్రేమ ఇప్పుడే మరియు ఈ ఒక్క జన్మలోనే లభిస్తుంది. ఈ సమయంలోని పరమాత్మ ప్రేమ అనేక జన్మలు ప్రేమసంపన్న జీవితం యొక్క ప్రాలబ్ధాన్ని తయారుచేస్తుంది. కానీ ప్రాప్తిని పొందే సమయం ఇదే, బీజం వేసే సమయం ఇప్పుడే.కనుక ఈ సమయానికి ఎంతో గొప్పతనం ఉంది! ఎవరైతే సత్యమైన

Created by Universal Document Converter

హృదయం కలిగిన ప్రేమికులు ఉంటారో వారు సదా ప్రేమలో లీనం అయ్యి లవలీనంగా ఉంటారు. ఎవరైతే ప్రేమలో లీనమై లవలీన ఆత్మలుగా ఉంటారో అటువంటి లవలీన ఆత్మల ముందుకి రావడానికి, సమీపంగా రావడానికి, ఎదుర్కోవడానికి ఎవరికీ ధైర్యం చాలదు. ఎందుకంటే మీరు లీనమై ఉన్నారు, ఎవరి ఆకర్షణ మిమ్మల్ని ఆకర్షితం చేయలేదు. విజ్ఞానశక్తి భూమి యొక్క ఆకర్షణకు అతీతంగా ఎలాగైతే తీసుకు వెళ్తుందో, అలాగే ఈ లవలీనస్థితి సర్వ హద్దు ఆకర్షణలకు చాలాచాలా దూరంగా తీసుకువెళ్తుంది. ఒకవేళ లీనం అవ్వకపోతే అలజడి అయ్యే అవకాశం ఉంది. ప్రేమ ఉంది కానీ ప్రేమలో లీనం అవ్వలేదు. ఇప్పుడు ఎవరినైనా, మీకు బాబాపై ప్రేమ ఉందా అని అడిగితే అందరూ ఉంది అంటారు కదా! కానీ సదా ప్రేమలో లీనమై ఉంటున్నారా అంటే ఏమంటారు? దీనిలో అవును అనటంలేదు. కేవలం ప్రేమ ఉంది – ఇంతవరకే ఉండిపోకూడదు, లీనం అయిపోండి. ఇలా లీనం అయిపోయే శ్రేష్ఠస్థితినే ప్రజలు చాలా శ్రేష్ఠంగా భావిస్తారు. మేము జీవన్ముక్తిలోకి వెళ్తాం అని మీరు ఎవరికైనా చెప్పారనుకోండి అప్పుడు వారు మీరు చక్రంలోకి వచ్చేవారు కానీ మేము చక్రం నుండి ముక్తి అయిపోయి లీనం అయిపోతాము అని అనుకుంటారు. ఎందుకంటే లీనం అవ్వటం అంటే బంధనాల నుండి ముక్తి అవ్వటం. అందువలనే వారు లీనస్థితిని చాలా ఉన్నతంగా భావిస్తారు. కానీ మీకు తెలుసు – వారు ఏ లీనస్థితి అంటున్నారో అది డ్రామానుసారం ఎవరికీ లభించదు. బాబా సమానంగా కాగలరే కానీ బాబాలోనే కలిసిపోరు. వారి లీనస్థితిలో ఏ అనుభూతి లేదా ఏ ప్రాప్తి ఉండదు. కానీ మీరు లీనం అవుతున్నారు కూడా మరియు అనుభూతులు, ప్రాప్తులు కూడా పొందుతున్నారు. లీనస్థితి లేదా కలిసిపోయే స్థితి కోసం మీరు ప్రయత్నం చేస్తున్నారు కానీ మేము జీవిస్తూనే కలిసిపోవటం లేదా లీనం అయ్యే అనుభూతిని ఇప్పుడే చేసుకుంటున్నాము అని మీరు శపథం చేయవచ్చు. లవలీనం అయిపోయినప్పుడు, స్నేహంలో కలిసిపోయినప్పుడు ఏమైనా గుర్తు ఉంటాయా? బాబా మరియు నేను సమానం, స్నేహంలో లీనమైపోయి ఉంటారు. బాబా తప్ప మరేదీ లేనప్పుడు ఇద్దరు కలిసి ఒకటి అయిపోతారు. సమానంగా అవ్వటం అంటే కలిసిపోవటం, ఒకటి అయిపోవటం. ఈవిధమైన అనుభవం ఉంది కదా? కర్మయోగి స్థితిలో ఈవిధమైన లీనస్థితిని అనుభవం చేసుకోగలరా? ప్రత్యేకంగా కూర్చుని మాత్రమే లీనం కాగలరా? ఏమనుకుంటున్నారు? కర్మయోగి స్థితిలో ఈవిధంగా లీనం కాగలరా? కాలేరా? కష్టమా? కర్మ కూడా చేయండి మరియు లీనమై ఉండండి – ఆవిధంగా  ఉండగలరా? కర్మ చేయడానికి క్రిందికి రావలసి ఉండదా?  కర్మ చేస్తూ కూడా లీనం కాగలరా? ఇంత తెలివైనవారు అయిపోయారా?

కర్మయోగి అయిన వారికి కర్మలో కూడా బాబా తోడు ఉన్న కారణంగా బాబా నుండి వారికి మరింత సహాయం లభిస్తుంది. ఎందుకంటే ఒకరి నుండి ఇద్దరు అయ్యారు కనుక పనిని కూడా పంచుకుంటారు కదా! ఎవరో ఒకరు ఒక పని చేస్తున్నప్పుడు రెండవవారు సహాయం చేస్తే అప్పుడు సహజం అవుతుందా లేక కష్టం అవుతుందా? చేతులు మీవే, బాబా అయితే తన కాళ్ళుచేతులతో పనిచేయరు కదా! కనుక చేయి మీదే కానీ సహాయం బాబాది; అప్పుడు డబల్ శక్తితో పని బాగా అవుతుంది కదా! ఎంత కష్టమైన పని అయినా కానీ బాబా యొక్క సహాయం తప్పక ఉంటుంది. ఆ సహాయం సదా ఉత్సాహఉల్లాసాలను, ధైర్యాన్ని, శక్తిని ఇచ్చి అలసట లేకుండా చేస్తుంది. ఏ కార్యంలో అయితే ఉత్సాహ, ఉల్లాసాలు లేదా అలసిపోయేస్థితి ఉంటుందో ఆ పని

Created by Universal Document Converter

సఫలం అవుతుంది కదా! బాబా చేతులతో పని చేయరు కానీ సహాయాన్ని అందించే పని చేస్తారు. కనుక కర్మయోగి జీవితం అంటే డబల్‌శక్తితో కార్యం చేసే జీవితం. మీరు మరియు బాబా, ప్రేమలో ఏ కష్టం లేదా అలసట అనుభవం అవ్వదు. ప్రేమ అంటే అన్నింటినీ మర్చిపోవటం. ఎలా అవుతుందో, ఏమౌతుందో, బాగా అవుతుందో, అవ్వదో.... ఇవన్నీ మర్చిపోవాలి. జరిగే ఉంది. ఎక్కడ పరమాత్మ యొక్క ధైర్యం ఉంటుందో అక్కడ ఏ ఆత్మ యొక్క ధైర్యం చాలదు. ఎక్కడ పరమాత్మ యొక్క ధైర్యం మరియు సహాయం ఉంటాయో అక్కడ నిమిత్తఆత్మలో శక్తి వచ్చేస్తుంది. ఈవిధంగా తోడుని అనుభవం చేసుకునేవారికి, సహాయాన్ని అనుభవం చేసుకునేవారికి సదా ఏమి సంకల్పం ఉంటుందంటే - క్రొత్తదేమీ కాదు, విజయం లభించే ఉంది, సఫలత లభించే ఉంది అని. ఇదే సత్యమైన ప్రేమ యొక్క అనుభూతి. హద్దులోని ప్రియుడు ఎక్కడ చూసినా నీవే నీవు అని అనుభవం చేసుకుంటాడు. అతను సర్వశక్తివంతుడు కాదు కానీ బాబా సర్వశక్తివంతుడు. బాబా సాకార శరీరధారి కాదు కానీ ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడికి కావాలంటే అక్కడికి సెకనులో చేరిపోగలరు. కర్మయోగి జీవితంలో లవలీనస్థితి ఉండదు అనుకోకండి. ఉంటుంది. తోడు యొక్క అనుభవం అంటే ప్రేమ యొక్క రుజువు వెంట ఉండాలి. సహజయోగి, సదా యోగి అయిపోయారు కదా! ప్రేమికులు అంటే సదా సహజయోగి. అందువలనే ఆజ్ఞ కూడా ఇచ్చారు కదా - బహుమతి పొందడానికి తపస్యా సంవత్సరానికి సమీపంగా వస్తున్నారు కానీ సమాప్తికి కాదు. అభ్యాసం కొరకు సేవను తక్కువ చేసారు మరియు తపస్సుకి ఎక్కువ గొప్పతనం ఇచ్చారు కానీ ఈ తపస్యా సంవత్సరం సంపన్నం అయిన తర్వాత బహుమతి అయితే తీసుకోవాలి సరే కానీ ఆ తర్వాత కర్మ మరియు యోగం, సేవ మరియు యోగం యొక్క సమానస్థితి గురించి ఏదైతే చెప్పానో ఆ సమానత ఉండాలి. స్మృతి లేదా తపస్సు మరియు సేవ రెండింటి సమానత ఉండాలి. శక్తి మరియు స్నేహం యొక్క సమానత ఉండాలి, అతీతం మరియు అతిప్రియం యొక్క సమానత ఉండాలి. కర్మ చేస్తూ కూడా కర్మకి అతీతంగా ఉండటం మరియు ప్రత్యేకంగా కూర్చునే స్థితి రెండింటి సమానత ఉండాలి. ఎవరైతే ఈ సమానత అనే కళలో నెంబర్ పొందుతారో వారు మహాన్‌గా అవుతారు. రెండూ చేస్తున్నారా లేదా సేవ ప్రారంభిస్తున్నప్పుడు పైనుండి క్రిందికి వచ్చేస్తున్నారా? ఈ సంవత్సరం అంతా పక్కాగా అయిపోయారు కదా! ఇప్పుడు సమానత ఉంచుకోగలరా? లేదా! సేవలో గొడవలు వస్తాయి కానీ వాటిలో కూడా పాస్ అవ్వాలి కదా! ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - కర్మ చేస్తూ, కర్మయోగి అవుతూ కూడా లవలీనం కాగలరు, అప్పుడు విజయీ అయిపోతారు కదా! ఎవరైతే సమానత అనే విషయంలో విజయీ అవుతారో వారికే ఇప్పుడు బహుమతి లభిస్తుంది.

ఈరోజు విశేష ఆహ్వానం ఇచ్చారు. మీ స్వర్గం ఇలా ఉంటుందా? పిల్లలు జరుపుకోవటమే తను జరుపుకోవటం అని బాప్‌దాదా భావిస్తారు. మీరు స్వర్గంలో జరుపుకుంటారు, బాబా ఈ జరుపుకోవటంలోనే జరుపుకుంటారు. బాగా జరుపుకోవాలి, నాట్యం చేయాలి, బాగా ఊగాలి, సదా సంతోషంగా ఉండాలి. పురుషార్థానికి ప్రాలబ్ధం తప్పక లభిస్తుంది. ఇక్కడ సహజపురుషార్థులు మరియు అక్కడ సహజ ప్రాలబ్ధీలు. కానీ వజ్రం నుండి బంగారంగా అయిపోతారు. ఇప్పుడు వజ్రాలు. సంగమయుగం అంతా మీ కొరకు అంటే విశేషంగా తండ్రి మరియు పిల్లలు కలిసి ఉండే ప్రేమికులరోజు. కేవలం ఈరోజే ప్రేమికులరోజా లేక సదా ప్రేమికులరోజునా? బేహద్‌డ్రామా

Created by Universal Document Converter

యొక్క ఆటలో ఇవన్నీ కూడా చిన్న చిన్న ఆటలు. స్వర్గ అలంకరణ చేశారు, శుభాకాంక్షలు. ఈ అలంకరణ బాబాకి అలంకరణగా కనిపించడంలేదు కానీ ఈ అలంకరణలో అందరి మనస్సు యొక్క ప్రేమ కనిపిస్తుంది. మీ సత్యమైనప్రేమ ముందు ఈ అలంకరణ గొప్పదేమీ కాదు. బాప్‌దాదా ప్రేమను చూస్తున్నారు. ఎవరైనా ఎవరినైనా ఆహ్వానించినప్పుడు ఆహ్వానించినవారు పలకరిస్తారు కానీ వచ్చినవారు పలకరించరు. పిల్లలకు చాలా ప్రేమ ఉంది, బాబా లేకుండా ఏదీ సంపూర్ణం కాదు, బాబా లేకపోతే ఏదో లోటు అనుకుంటారు, ఆ హృదయపూర్వక ప్రేమను తెలియజేయడానికి ఈరోజు ఈ ఆటను రచించారు. మంచిది.

**సదా స్నేహంలో ఇమిడి ఉండే ఆత్మలకు, సదా స్నేహంలో తోడు అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా ఒక బాబా తప్పమరెవ్వరులేరు అని సమీపంగా, సమానంగా ఉండే ఆత్మలకు, సంగమయుగం యొక్క శ్రేష్ఠప్రాలబ్ధమైన స్వర్గం యొక్క అధికారి ఆత్మలకు, సదా కర్మయోగీ జీవితం యొక్క శ్రేష్ఠకళను అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా సర్వ హద్దు యొక్క ఆకర్షణల నుండి ముక్తి అయ్యే లవలీన ఆత్మలకు, బాబా యొక్క సర్వసంబంధాల స్నేహ, సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మహాశివరాత్రి జరుపుకోవటం అంటే ప్రతిజ్ఞ చేయుటం, వ్రతం తీసుకోవటం మరియు బలి అవ్వటం .... 1-3-92

### జ్యోతిర్బిందు శివబాబా జ్యోతిర్బిందు సాలిగ్రామాలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు దివ్యమహాజ్యోతి అయిన బాబా తన యొక్క జ్యోతిర్బిందు పిల్లలను కలుసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా మహాజ్యోతి మరియు పిల్లలైన మీరు కూడా మహాజ్యోతి స్వరూపులు. దివ్యజ్యోతి అయిన బాబా తన దివ్యజ్యోతి ఆత్మలను కలుసుకుంటున్నారు. ఈ మహాజ్యోతి ఎంతో ప్రియమైనది మరియు అతీతమైనది. బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకం మధ్యలో మెరుస్తున్న జ్యోతిని చూస్తున్నారు, ఆ దృశ్యం ఎంతో దివ్యమైన మరియు అతీతమైన దృశ్యమో! మెరుస్తున్న ఆత్మిక సితారల యొక్క సంఘటన ఎంతో బావుంది. ఈ ఆత్మిక జ్యోతిర్మయ నక్షత్ర మండలం అలౌకికమైనది మరియు అతిసుందరమైనది. మీరందరు కూడా ఈ దివ్య నక్షత్ర మండలంలో మెరిసేటువంటి మీ బిందు స్వరూపాన్ని చూస్తున్నారా? ఇదే మహాశివరాత్రి. శివజ్యోతితో పాటు అనేక జ్యోతిర్బిందు సాలిగ్రామాలైన మీరు కూడా ఉన్నారు. తండ్రి కూడా మహాన్ మరియు పిల్లలు కూడా మహాన్ అందువలనే మహాశివరాత్రి అంటారు. మీరెంతో శ్రేష్ఠభాగ్యవాన్ ఆత్మలు! చైతన్యంగా సాకారస్వరూపంలో శివతండ్రితో పాటు శివరాత్రి జరుపుకుంటున్నారు. ఇటువంటి అలౌకిక శివరాత్రి జరుపుకునే సాలిగ్రామ ఆత్మలం మేము అని ఎప్పుడు సంకల్పంలో లేదా స్వప్నంలో కూడా అనుకోలేదు. ఇప్పుడు మీరందరు చైతన్య రూపంలో జరుపుకుంటున్నారు. దీనికి

Created by Universal Document Converter

స్మృతిచిహ్నంగానే భక్తులు జడచిత్రాలలో చైతన్య భావనతో జరుపుకోవటం చూస్తున్నారు. సత్యమైన భక్తులు భావనతో చిత్రాలలో భావనాస్వరూపాన్ని అనుభవం చేసుకుంటారు కానీ సాలిగ్రామ ఆత్మలైన మీరు సమ్ముఖంగా జరుపుకుంటున్నారు. మరయితే ఎంత భాగ్యం! కోటానుకోట్లు, నూరుకోట్లు, పదివేల కోట్లు... కూడా మీ భాగ్యం ముందు గొప్పవి కాదు. అందువలన పిల్లలందరు మేము చూసాము, మేము పొందాము అని నిశ్చయంతో గట్టిగా చెప్తారు. ఈ పాట అందరిదా లేదా కొందరిదేనా? అందరు పాడుతున్నారు కదా? లేక చూస్తాము, పొందుతాము అనే పాట పాడుతున్నారా? పొందరా అపేక పొందాలా? డబల్‌విదేశీయులు ఏమని భావిస్తున్నారు? పొందారా? బాబాని చూసారు కూడా కదా! బాబాని చూసాము, పొందాము అని మనస్సుతో చెప్తారు కదా! కేవలం చూడటం మరియు పొందటమే కాదు బాబానే మీ వారిగా చేసేసుకున్నారు. బాబా మీ వారు అయిపోయారు కదా! బాబా మీ వారు అయిపోయారు కనుకే మీరు పిలిస్తే బాబా వచ్చేస్తున్నారు అంటే అధికారి అయిపోయారు కదా!

మహాశివరాత్రి యొక్క విశేషతలు ఏమిటి? 1. బాబా ముందు ప్రతిజ్ఞ చేస్తారు. 2. బాబాపై ప్రేమతో వ్రతం పెట్టుకుంటారు. ఎందుకంటే ప్రేమ మరియు సంతోషంతో అన్నీ మర్చిపోతారు అందుకే వ్రతం పెట్టుకుంటారు.సంతోషమనే భోజనం తింటారు కనుక స్థూలభోజనం అవసరం ఉండదు. మిలనం యొక్క సంతోషంతో వ్రతం పెట్టుకుంటారు. వ్రతం అంటే సంతోషానికి గుర్తు మరియు వ్రతం అంటే ప్రేమలో త్యాగభావన. కొన్నింటిని వదలటం అంటే త్యాగభావనకు గుర్తు. 3. శివరాత్రికి బలి ఇస్తారు. స్మృతిచిహ్నరూపంలో స్థూలబలి ఇస్తారు కానీ మనస్సు, బుద్ధి, సంబంధాలతో సమర్పితం అవ్వటమే వాస్తవిక బలి. ఈ మూడూ మహాశివరాత్రి యొక్క విశేషతలు. కనుక శివరాత్రి జరుపుకోవటం అంటే ఈ మూడు విశేషతలను ప్రత్యక్ష జీవితంలోకి తీసుకురావటం. కేవలం చెప్పటం కాదు, చేయాలి. చెప్పటం మరియు చేయటం సదా సమానంగా ఉండాలి. బాప్‌దాదా పిల్లల యొక్క సంతోషకర సమాచారం కూడా విన్నారు. భారతవాసీ పిల్లలు లేదా డబల్‌విదేశీ పిల్లలు అందరు మహాశివరాత్రి యొక్క ప్రత్యక్షస్వరూపం గురించి ప్రతిజ్ఞ తీసుకున్నారు ప్రతిజ్ఞ అంటే చెప్పటం, చేయటం రెండు సమానంగా ఉండాలి. అందరు బాప్‌దాదాకి ప్రతిజ్ఞ అంటే శ్రేష్టసంకల్పం అనే ఉన్నతోన్నత జన్మదినబహుమతిని ఇచ్చారు చాలా మంచి విషయం. బాప్‌దాదా కూడా పిల్లలందరు ఇచ్చిన బహుమతికి ధన్యవాదాలు చెప్తున్నారు. బహుమతిగా ఇచ్చిన ప్రతిజ్ఞ సదా స్మృతిలో ఉండటం ద్వారా ఆ స్మృతి మిమ్మల్ని సమర్ధంగా తయారుచేస్తుంది. ముందు నుండే ప్రతిజ్ఞ అయితే చేస్తున్నాము కానీ నడవగలమో లేదో, నిలుపుకోగలమో లేదో అని ఆలోచించకండి. ఇలా ఆలోచించడం అంటే బలహీనతను ఆహ్వానించడం. స్వయమే బలహీనతను అంటే మాయను ఆహ్వానిస్తున్నప్పుడు ఆ బలహీనత రావడానికి ముందే తయారుగా ఉంటుంది. మీరు దానిని ఆహ్వానిస్తున్నారు అందువలన ఏ సంకల్పం లేదా కర్మ చేస్తున్నా కానీ సమర్ధస్థితిలో స్థితులై సమర్ధతతో చేయండి. బలహీన సంకల్పాన్ని కలపకండి. ధైర్యం మరియు ధ్యాస మాది కనుక బాబా సహాయం తప్పక లభిస్తుంది అనే శ్రేష్టసంకల్పం చేయండి. ఈవిధితో ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకురావటం చాలా సహజంగా అనుభవం చేసుకుంటారు. అనేక కల్పాలుగా విజయీ ఆత్మను నేను అని సదా అనుకోండి. విజయం యొక్క సంతోషం, విజయం యొక్క నషా శక్తిశాలిగా తయారుచేస్తుంది. విజయం బ్రాహ్మణాత్మలైన మీ యొక్క సదాకాలిక తోడుగా

Created by Universal Document Converter

బంధించబడి ఉంది కనుక ఇంక్కెడికి వెళ్తుంది! పాండవులకు తప్ప విజయం ఎవరికైనా తోడు అయ్యిందా! ఆ పాండవులు మీరు కదా! బాబా మీ తోడు అయినప్పుడు విజయం కూడా మీకే తోడు. సదా మీ మస్తకంపై విజయీతిలకం పెట్టబడి ఉంది చూసుకోండి. ప్రభు కంఠహారంగా అయినవారు ఎప్పుడు ఓడిపోరు. విజయం మరియు ఓటమి మాల అనే మహిమ లేదు కదా! విజయీమాల అనే మహిమే ఉంది. మీరు విజయీమణులు కదా! విజయీమాలలో మణులు ఎప్పుడూ ఓడిపోరు. ప్రతి ఒక్కరు సంకల్పం చేసారు బాప్‌దాదా దృశ్యం అంతా చూసారు. మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో సంతోషంతో ప్రతిజ్ఞ చేసారు. చైతన్య సాలిగ్రామాలైన మీరు ప్రతిజ్ఞ చేసారు కనుకనే భక్తులు కూడా దాని యొక్క స్మృతిచిహ్నం జరుపుకుంటున్నారు. (56వ శివజయంతి సందర్భంగా నిన్న అందరు తపస్సుకి సంబంధించిన 56 ప్రతిజ్ఞలు చేసారు) బలి అయిపోయారు. బలి అవ్వటం అంటే మహాబలవంతులుగా అవ్వటం. వేటిని బలి ఇస్తున్నారు? బలహీనతలను బలి చేస్తున్నారు. బలహీనతలను బలి ఇచ్చేస్తే ఏవిధంగా అయిపోతారు? మహాబలవంతులు అయిపోతారు. అన్నింటికంటే పెద్ద బలహీనత – దేహాభిమానం.

దేహాభిమానాన్ని సమర్పితం చేయటం అంటే దాని యొక్క వంశాన్ని కూడా సమర్పితం చేయటం ఎందుకంటే దేహాభిమానం యొక్క సూక్ష్మవంశం చాలా పెద్దది. చిన్న, పెద్ద దేహాభిమానాలు అనేకరకాలు ఉన్నాయి. దేహాభిమానాన్ని బలి చేయటం అంటే వంశసహితంగా సమర్పితం అవ్వటం. అంశం కూడా ఉండకూడదు. అంశమాత్రంగా అయినా మిగిలి పోయిందంటే మాటిమాటికి అయస్కాంతం వలె ఆకర్షిస్తూ ఉంటుంది. కొన్ని సమయాల కొరకు, కొన్ని రకాల పనులు కొరకు దేహాభిమానాన్ని దాచి ఉంచాము అనుకోకండి. ఇది లేకుండా పని జరగదు అంటారు దీనితో పని జరుగుతుంది నిజమే కానీ అల్పకాలిక విజయమే మీకు కనిపిస్తుంది. అభిమానాన్ని స్వమానంగా భావిస్తున్నారు కానీ ఈ అల్పకాలిక విజయంలో చాలా కాలం యొక్క ఓటమి నిండి ఉంది మరియు దేనినైతే అల్పకాలిక ఓటమిగా భావిస్తున్నారో అది మీకు సదాకాలిక విజయాన్ని ప్రాప్తింపచేస్తుంది కనుక అంశమాత్ర సహితంగా దేహాభిమానాన్ని సమర్పణ చేయాలి దీనినే శివబాబాకి బలి అవ్వటం అంటే మహాబలవంతులుగా అవ్వటం అంటారు. అటువంటి శివరాత్రి జరుపుకున్నారా? ఈ వ్రతాన్ని తీసుకోవాలి. వారు స్థూలపదార్థాల యొక్క వ్రతం పెట్టుకుంటారు కానీ మీరు ఏ వ్రతం తీసుకుంటున్నారు? శ్రేష్టవృత్తి ద్వారా బలహీనవృత్తిని తొలగించుకుని శుభశ్రేష్టవృత్తిని ధారణ చేస్తాము అనే వ్రతం తీసుకుంటున్నారు కదా! వృత్తిలో శ్రేష్టత ఉంటే సృష్టి కూడా శ్రేష్టంగానే కనిపిస్తుంది.ఎందుకంటే వృత్తితో దృష్టి మరియు కృతికి సంబంధం ఉంది. ఏ మంచి లేదా చెడు విషయం అయినా కానీ మొదట వృత్తిలో ధారణ అవుతుంది ఆ తర్వాత మాట మరియు కర్మలోకి వస్తుంది కనుక వృత్తిని శ్రేష్టంగా ఉంచుకుంటే మాట మరియు కర్మ స్వతహాగానే శ్రేష్టంగా ఉంటాయి. విశ్వపరివర్తన అనే మీ శ్రేష్టసేవ కూడా శుభవృత్తి ద్వారానే జరుగుతుంది. వృత్తి ద్వారా తరంగాలను లేదా వాయుమండలాన్ని తయారుచేస్తారు కనుక శ్రేష్టవృత్తి యొక్క వ్రతాన్ని తీసుకోవటమే శివరాత్రి జరుపుకోవటం. విన్నారు కదా! వినటం అంటే తయారుఅవ్వటం మరియు చెప్పటం అంటే చేయటం. సిద్ధిని ప్రాప్తింపచేసుకున్న ఆత్మలను ప్రజలు తమ భాషలో సిద్ధిపురుషులు అని అంటారు కానీ మీరు సిద్ధిస్వరూప ఆత్మల అని అంటారు. అటువంటి సిద్ధిస్వరూపులు స్వయం కోసం లేదా ఇతరుల కోసం ఏదైతే సంకల్పం చేస్తారో ఆ సంకల్పం కర్మ రూపంలో సిద్ధిస్తుంది. వారు [illegible]

Created by Universal Document Converter

మాటలు సిద్ధిస్తాయి. దీనినే సత్యవచనం అని అంటారు. అందరికంటే ఉన్నతోన్నత సిద్ధిస్వరూప ఆత్మలు మీరు. మరి మీ సంకల్పం మరియు మాట సిద్ధి అవుతాయి కదా! సిద్ధించటం అంటే ఫలిచటం. ప్రత్యక్షస్వరూపంలోకి రావటమే సిద్ధి స్వరూపంగా అవ్వటం. మేము సిద్ధి స్వరూప ఆత్మలం అని సదా స్మృతిలో ఉంచుకోండి. సిద్ధిస్వరూప ఆత్మలైన మా యొక్క ప్రతి సంకల్పం, ప్రతి మాట, ప్రతి కర్మ స్వయం కొరకు మరియు ఇతరుల కొరకు సిద్ధిని ప్రాప్తింపచేసేది. వ్యర్ధమైనది కాదు. అన్నారు మరియు జరిగింది అంటే సిద్ధించినట్లే కదా! చెప్పారు, ఆలోచించారు కానీ చేయలేదు అంటే అది వ్యర్ధం అయినట్లు. మాకు స్వయం కొరకు లేదా సేవ కొరకు చాలా మంచి సంకల్పాలు వస్తున్నాయి, చాలా మంచిమంచి ఆలోచనలు వస్తున్నాయి, ఉల్లాసం వస్తుంది కానీ సంకల్పం వరకే ఉండిపోతున్నాయి, ప్రత్యక్ష కర్మలోకి, స్వరూపంలోకి రావటం లేదు అని కొందరు అంటున్నారు. దీనిని ఏమంటారు? సంకల్పం చాలా మంచిది కానీ కర్మలో తేడా ఎందుకు? దీనికి కారణం ఏమిటి? బీజం మంచిది అయినా కానీ ఫలం మంచిగా రావటం లేదు అంటే ఏమనాలి? భూమి లేదా సాగు సరిగ్గా లేదు. అదేవిధంగా సంకల్పం అనే బీజం బావుంది, బాప్‌దాదా దగ్గరకి సంకల్పం చేరుకుంటుంది, బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు - చాలా మంచి బీజం వేశారు, చాలా మంచి సంకల్పం చేశారు, ఇక ఇప్పుడు ఫలం లభించనున్నది అని కానీ ఏమి జరుగుతుంది? ధృఢ ధారణ అనే భూమి యొక్క లోపం మరియు మాటిమాటికి ధ్యాస యొక్క సాగు చేయటం లోపం. బాప్‌దాదా నవ్వు వచ్చే ఆటను చూస్తూ ఉంటారు - పిల్లలు గ్యాస్ బుడగను ఎగరవేస్తారు కదా! గ్యాస్‌ను బాగా నింపి ఎగరేస్తారు, సంతోషిస్తారు, బుడగ పైకి వెళ్తుంది, బాగా ఎగురుతుంది... కానీ అలా ఎగురుతూ ఎగురుతూ క్రిందకి వచ్చేస్తుంది. అదేవిధంగా పురుషార్ధంలో ఎప్పుడూ కూడా నిరాశ అవ్వకండి. చేయాల్సిందే, జరగాల్సిందే, తయారవ్వాల్సిందే... అనుకోకూడదు, విజయీ మాల నా స్మృతిచిహ్నమే అని అనుకోవాలి. నిరాశ అయ్యి చేసేస్తాం, చూస్తాం... అనకూడదు. రేపు కాదు, ఇప్పుడే చేయాలి. నిరాశకు కొన్ని సెకనులు లేదా నిమిషాలు మీలో స్ధానాన్ని ఇస్తే అది సహజంగా వెళ్ళదు, దానికి కూడా బ్రాహ్మణాత్మల దగ్గర చాలా మజా వస్తుంది, అందువలన ఎప్పుడూ కూడా నిరాశ అవ్వకండి. అభిమానం కూడా ఉండకూడదు మరియు నిరాశ కూడా ఉండకూడదు. కొందరు అభిమానంలోకి వచ్చేస్తున్నారు, కొందరు నిరాశలోకి వచ్చేస్తున్నారు. ఈ రెండు మహా బలవంతులుగా కానివ్వవు. ఎక్కడ అభిమానం ఉంటుందో అక్కడ అవమానం యొక్క ఫీలింగ్ కూడా ఎక్కువ వస్తుంది. ఒకొక్కసారి అభిమానం, ఒకొక్కసారి అవమానం రెండింటితో ఆడుకుంటున్నారు. ఎక్కడ అభిమానం ఉండదో అక్కడ అవమానం కూడా అవమానం వలె అనిపించదు. వారు సదా నిర్మానంగా ఉంటారు మరియు నిర్మాణ కార్యంలో బిజీగా ఉంటారు. ఎవరైతే నిర్మానంగా ఉంటారో వారే నిర్మాణం చేయగలరు. కనుక శివరాత్రి జరుపుకోవటం అంటే నిర్మానం అయ్యి నిర్మాణం చేసే కర్తవ్యంలో నిమగ్నమవ్వాలి. అర్ధమైందా!

కనుక ఈరోజు అందరు మీ మనస్సుల్లో సంకల్పం అనే త్రాడుతో విజయీ జెండాను ఎగరవేయాలి. స్థూలజెండా ఎగరవేయటం బ్రాహ్మణుల విధివిధానం కానీ దానితో పాటు సదా విజయీ జెండా ఎగరవేస్తూ ఉండాలి. దు:ఖ సమయాలలో జెండాను దించేస్తారు కానీ మీ జెండా ఎప్పుడూ క్రిందకి రాదు, సదా ఉన్నతంగానే ఉంటుంది. అటువంటి జెండాను ఎగరవేస్తారు కదా! మంచిది. తపస్య సంవత్సరం యొక్క ఫలితం కూడా లభించింది. అందరూ తమకు తామే

Created by Universal Document Converter

న్యాయమూర్తులై నెంబరు తీసుకున్నారు. మంచిగా చేశారు. నలువైపుల ఫలితాన్ని బట్టి ఎక్కువగా కనిపించింది ఏమిటంటే ఈ తపస్య సంవత్సరం అందరికీ స్వ పురుషార్థం పట్ల మంచి ధ్యాసను ఇప్పించింది. ధ్యాస పెట్టుకుంటే ఒత్తిడి కూడా తొలగిపోతుంది కదా! కనుక మొత్తంమ్మీద కొంతమంది ఫలితం బావుంది. రెండవనెంబరు వారు ఎక్కువగా ఉన్నారు. మూడవ నెంబరు వారు కూడా ఉన్నారు. మొదటి మరియు నాల్గవ నెంబరు వారు తక్కువమంది. రెండవనెంబరు లెక్కతో చూస్తే మొదటి మరియు నాల్గవ నెంబరు వారు తక్కువమంది. రెండవ మరియు మూడవ నెంబరు వారు ఎక్కువమంది ఉన్నారు. బాప్‌దాదా ఒక విషయం గురించి విశేషంగా సంతోషంగా ఉన్నారు - అందరూ ఈ తపస్య సంవత్సరానికి గొప్పతనం ఇచ్చారు. అందువలన పరీక్షలు వచ్చినా కానీ ఎక్కువమంది మంచిగా పాస్ అయ్యారు. తపస్సు చేయాల్సిందే అని సంకల్పం చేశారు, ఆ సంకల్పం యొక్క సమర్థతయే మీకు సహయోగాన్ని ఇచ్చింది. అందువలన ఫలితం బావుంది, శుభాకాంక్షలు. ఇక ఇప్పుడు బహుమతి అయితే దాదీలు ఇస్తారు. బాబా అయితే అందరికీ చాలా మంచిది, చాలా బాగా చేశారు అనే బహుమతి ఇచ్చారు. ఇక తపస్య సంవత్సరం పూర్తి అయిపోయింది కదా అనుకుని సోమరిగా కాకూడదు. ఇంకా పెద్ద బహుమతిని తీస్కోవాలి. చెప్పాను కదా - కర్మ మరియు యోగం యొక్క సమానత పెట్టుకుని బహుమతి తీస్కోవాలి. సేవ మరియు తపస్సు యొక్క సమానత యొక్క ఆశీర్వాదాలు అనుభవం అవ్వాలి మరియు నిమిత్తమాత్రంగా బహుమతి తీస్కోవాలి. సత్యమైన బహుమతి ఏమిటంటే బాబా మరియు పరివారం యొక్క ఆశీర్వాదాలు. అవి అయితే అందరికీ లభిస్తున్నాయి. మంచిది.

ఈరోజు సూక్ష్మవతనాన్ని తయారు చేశారు. వాయుమండలం మంచిగా తయారై ఉంది. ఆ జ్యోతిదేశం ముందు, తయారు చేసిన ఈ సూక్ష్మవతనం ఒక మోడల్‌గానే ఉంటుంది కదా! అయినా కానీ పిల్లల యొక్క ఉత్సాహ ఉల్లాసాలు వాయుమండలాన్ని తప్పక ఆకర్షిస్తాయి. అందరూ సూక్ష్మవతనంలో కూర్చున్నారా? సాకార శరీరంలో ఉంటూ మనస్సుతో సూక్ష్మవతనవాసియై మిలనం చేస్కోండి. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది - పిల్లలకు సూక్ష్మవతనం అంటే చాలా ప్రేమ అందువలనే సూక్ష్మవతనాన్ని తయారు చేశారు కదా! చాలా కష్టపడి తయారుచేశారు మరియు ప్రేమతో తయారుచేశారు. శ్రేష్ఠ ఉత్సాహ ఉల్లాసాలతో కూడిన సంకల్పంతో తయారు చేశారు. అందువలన బాప్‌దాదా సంకల్పం చేసినవారికి, సాకారంలోకి తీసుకువచ్చినవారికి అందరికీ శుభాకాంక్షలు చెప్తున్నారు. బేహద్ ఆటలో ఇది ఒక ఆట. ఇంకేమి ఆడుకుంటారు, ఈ ఆటలే ఆడుకుంటారు కదా! ఒకొక్కసారి స్వర్గం తయారుచేస్తారు, ఒకొక్కసారి సూక్ష్మవతనాన్ని తయారుచేస్తారు. ఇవి బుద్ధిని ఆకర్షిస్తాయి. మంచిది. నలువైపుల ఉన్న జ్యోతిర్బిందు సాలిగ్రామాలకు, బాబా యొక్క దివ్యజన్మ లేదా పిల్లల దివ్యజన్మ యొక్క శుభాకాంక్షలు.

ఈవిధంగా సర్వ శ్రేష్ఠ సదా సిద్ధిస్వరూప ఆత్మలకు, సదా మెరిసే దివ్యసితారలకు, సదా అభిమానం మరియు అవమానానికి అతీతంగా స్వమానంలో స్థితులై ఉండే ఆత్మలకు, సదా శ్రేష్ఠ పురుషార్థం మరియు శ్రేష్ఠ సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాల శ్రేష్ఠ ఆశలదీపాన్ని వెలిగించే ఆత్మలకు, సదా స్వయం యొక్క హృదయంలో విజయీ జెండా ఎగురవేసే శివమయి శక్తిసేనకు, సదా పురుషార్థంలో సఫలతను సహజంగా అనుభవం చేసుకునే సఫలతాస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

53వ శివజయంతికి బాప్‌దాదా జెండా ఎగరవేస్తూ పిల్లలందరికీ అభినందనలు తెలిపారు.సదా విశ్వంలో బాబా మరియు విజయీ పిల్లలకు సుఖము, శాంతి ఇచ్చే జెండా ఎగరవేస్తూ ఉంటారు. నలువైపుల శివతండ్రి మరియు శివశక్తి ఆత్మికసేన అయిన వారి పేరు ప్రత్యక్షం అవుతూ ఉంటుంది. ఈ మహాన్ మరియు ఉన్నతమైన జెండా విశ్వానికి సదా ఎగురుతూ కనిపిస్తుంది. ఈ అవినాశి జెండా అవినాశి బాబా మరియు అవినాశి శ్రేష్ఠాత్మలకు స్మృతిచిహ్నం. సదా సంతోషం యొక్క అలలలో, సంతోషం యొక్క జెండా, బాబా పేరుని ప్రత్యక్షం చేసే జెండా ఎగురవేస్తున్నారు, ఎగరవేస్తూ ఉంటారు. ఇలా మహాశివరాత్రి రోజున పిల్లలందరికీ మరియు నలువైపుల ఉన్న బ్రాహ్మణ విశేషాత్మలందరికీ పుట్టినరోజు యొక్క చాలా, చాలా శుభాకాంక్షలు మరియు ప్రియస్మృతులు.

## హోలీ జరుపుకోవటం అంటే ధృఢసంకల్పమనే అగ్నిలో బలహీనతలను అంటించాలి మరియు మిలనం యొక్క మజాను జరుపుకోవాలి 16-3-92

అవ్యక్త బాప్‌దాదా పవిత్రహంసలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు ఆత్మికపూలతోటకి యజమాని అయిన బాప్‌దాదా డబల్ పూలతోటను చూస్తున్నారు. (ఈరోజు స్టేజ్‌పై చాలా సుందరమైన పూలతోట అలంకరించబడి ఉంది) ఒకవైపు ప్రకృతి యొక్క సుందరత మరియు రెండవవైపు ఆత్మిక గులాబీల ఆత్మికతోట యొక్క సుందరత. డ్రామాలో ఆదికాలం అయిన సత్యయుగంలో ప్రకృతి యొక్క సతోప్రధాన సుందరత మాస్టర్ ఆదిదేవ్, ఆది శ్రేష్టాత్మలైన మీకే లభిస్తుంది. ఈ సమయంలో అంటే అంతిమసమయంలో కూడా ప్రకృతి యొక్క సుందరతను చూస్తున్నారు. కానీ ఆది సమయం మరియు అంతిమ సమయానికి ఎంత తేడా ఉంది! మీ సత్యయుగీ రాజ్యంలో ప్రకృతి యొక్క స్వరూపం ఎంత శ్రేష్టంగా సతోప్రధానంగా సుందరంగా ఉంటుంది! అక్కడి తోట మరియు ఇక్కడి మీ తోటకి ఎంత తేడా ఉంటుంది! అక్కడి వాస్తవిక సువాసన అనుభవం చేసుకున్నారు కదా? అయినప్పటికీ ప్రకృతి అంతిమం వరకు కూడా తన పాత్రను మంచిగా అభినయిస్తుంది. కానీ మీరు ప్రకృతిపతి శ్రేష్టాత్మలు. ప్రకృతిపతులు మీరు, ఈ ప్రకృతి యొక్క ఆటను చూసి సంతోషపడుతున్నారు. ప్రకృతి అలజడి చేసినా, ప్రకృతి సుందరమైన ఆట చూపించినా - రెండింటిలో కూడా ప్రకృతిపతి ఆత్మలైన మీరు సాక్షి అయ్యి ఆట చూస్తున్నారు. ఆటలో మజా పొందుతున్నారు కానీ భయపడరు. అందువలనే బాప్‌దాదా తపస్సు ద్వారా సాక్షిస్థితి అనే ఆసనంపై అచంచలంగా, స్థిరంగా స్థితులయ్యేటందుకు అభ్యాసం చేయిస్తున్నారు. ఈ స్థితి యొక్క ఆసనం అందరికీ ఇష్టమనిపిస్తుందా లేక అలజడి చేసే ఆసనం ఇష్టంగా అనిపిస్తుందా? అచంచల ఆసనం ఇష్టమనిపిస్తుంది కదా!

Created by Universal Document Converter

ప్రకృతి ద్వారా లేదా వ్యక్తి ద్వారా ఏ విషయం జరిగినా కానీ రెండు కూడా అచంచలస్థితి యొక్క ఆసనాన్ని కొద్దిగా కూడా చలింపచేయలేవు. ఇంత గట్టిగా ఉన్నారా లేదా ఇప్పుడు అవ్వాలా?

ప్రకృతికి కూడా అయిదుగురు ఆటగాళ్ళు ఉన్నారు, మాయకు కూడా అయిదుగురు ఆటగాళ్ళు ఉన్నారు. ఈ పది ఆటగాళ్ళ గురించి బాగా తెలుసు కదా? ఆటగాళ్ళు ఆట లేకుండా ఉంటారా ఏమిటి? అప్పుడప్పుడు ఒక ఆటగాడు ఎదురుగా వస్తాడు, అప్పుడప్పుడు మరొకడు వస్తాడు. ఈరోజుల్లో పాత ప్రపంచంలో కూడా ఆటలను చూడాలని చాలా అభిరుచి ఉంటుంది కదా? ఎంతో ప్రేమతో ఆటను చూస్తారు! వారు పాతప్రపంచం వారు, మీరు సంగమయుగి బ్రాహ్మణాత్మలు, మీరు ఆటను చూస్తూ ఆనందించాలా లేక భయపడాలా? కొందరు పడిపోతారు, కొందరు పడేస్తారు కానీ ఆటను చూసేవారికి వారు పడిపోవటం చూసినా కూడా మజా వస్తుంది మరియు విజయం పొందటం చూసి కూడా మజా వస్తుంది. అదేవిధంగా ఇది కూడా చాలా పెద్ద ఆట. కేవలం ఆసనాన్ని వదలకండి అంతే. ఎంతగా ఎవరు చలింపచేసినా కానీ శక్తిశాలి ఆత్మలైన మీరు చలించకూడదు. బాప్‌దాదా ఈరోజు ప్రతి ఒక ఆత్మిక గులాబీని చూస్తున్నారు. తోటలోకి పిలిచినప్పుడు తోటలో ఆకులను చూస్తారా లేదా పువ్వులను చూస్తారా? అలంకరణ చాలా బాగా చేశారు. శ్రమ చేసినవారిది అద్భుతం. కానీ బాప్‌దాదా ఆత్మికపువ్వులను చూస్తున్నారు. రకరకాలుగా ఉంటాయి కదా! కొన్ని చాలా సుందర రంగు రూపం కలిగి ఉన్నాయి. రంగు కూడా ఉంది, రూపం కూడా బావుంది. మరియు కొన్ని రంగు, రూపం మరియు సువాసన కూడా కలిగి ఉన్నాయి. రెండూ ప్రియంగా అనిపిస్తున్నాయి. ఇక్కడ కూడా కొంతమంది సువాసన కలిగి ఉంటారు, కొందరు కేవలం రంగుతో ఉంటారు. రంగు మరియు రూపం అయితే పిల్లలందరిలో వచ్చింది. బాబా సాంగత్యమనే రంగు అందరికీ అంటుకుంది. ఏవైనా వ్యవహారానికి సంబంధించిన విషయాలలో, పురుషార్థం యొక్క విషయాలలో సంపూర్ణ సంతుష్టత లేకపోవచ్చు కానీ బాబా సాంగత్యమనే రంగు అందరికీ చాలా ప్రియమనిపిస్తుంది. అంటే రంగు అందరిలో వచ్చింది మరియు రూపం కూడా మారిపోయింది ఎందుకంటే బ్రాహ్మణాత్మలుగా అయిపోయారు. ఎటువంటి పురుషార్థి ఆత్మ అయినా కానీ బ్రాహ్మణాత్మ అవ్వటం ద్వారా రూపం తప్పక మారిపోతుంది. బ్రాహ్మణాత్మ యొక్క మెరుపు, సుందరత ప్రతి బ్రాహ్మణాత్మలో వస్తుంది. అందువలన రంగు మరియు రూపం అందరిలో కనిపిస్తున్నాయి. సువాసన నెంబర్‌వారీగా ఉంది. సువాసన అంటే సంపూర్ణపవిత్రత. ఎవరైతే బ్రాహ్మణులుగా అవుతారో, వారందరినీ బ్రహ్మాకుమారీ మరియు బ్రహ్మాకుమార్ అని అంటారు. కుమారీ మరియు కుమారులుగా అవ్వటం అంటే పవిత్రంగా అవ్వటం. పవిత్రత యొక్క పరిభాష చాలా సూక్ష్మమైనది. పవిత్రత అంటే కేవలం బ్రహ్మాచర్యమే కాదు. తనువుతో బ్రహ్మాచారి అంటే దేహం యొక్క తగుల్పాటుతో అతీతం. కేవలం తనువుతో బ్రహ్మాచారి అవ్వడాన్ని సంపూర్ణపవిత్రత అని అనరు. మనస్సుతో కూడా బ్రహ్మాచారి అవ్వాలి అంటే మనస్సు కూడా ఒక బాబాతో తప్ప ఎవరి తగుల్పాటులోకి రాకూడదు. తనువుతో కూడా బ్రహ్మాచారి, సంబంధంలో కూడా బ్రహ్మాచారి, సంస్కారంలో కూడా బ్రహ్మాచారి అవ్వాలి. దీని పరిభాష చాలా ప్రియమైనది మరియు గుహ్యమైనది. ఈ విషయం యొక్క విస్తారం తర్వాత చెప్తాను. ఈరోజు హోలీ జరుపుకోవాలి కదా, గుహ్య విషయాలు చెప్పుకోవటం కాదు, ఈరోజు జరుపుకోవాలి.

Created by Universal Document Converter

హోలీ జరుపుకునే వారు ఎవరు? హోలీహంసలు కదా! హోలీహంస ఎంత ప్రియమైనది! హంస సదా నీటిలో ఈదుతూ ఉంటుంది. అదేవిధంగా హోలీహంసలు కూడా సదా జ్ఞానజలంలో ఈదేవారు. ఎగిరేవారు మరియు ఈదేవారు. మీ అందరికీ కూడా ఎగరటం మరియు ఈదటం తెలుసు కదా, జ్ఞానాన్ని మననం చేయడమే జ్ఞానామృతంలో ఈదటం అంటారు మరియు ఎగరటం అంటే సదా ఉన్నతస్థితిలో ఉండటం. రెండూ తెలుసు కదా? అందరి మనస్సులో బాబాపై ప్రేమ అయితే 100% కంటే ఎక్కువే ఉంది మరియు బాబాకి కూడా ప్రతి బిడ్డపై ప్రేమ ఉంటుంది - వారు పడిపోతున్నా, ఎక్కుతున్నా, ఆట ఆడుతున్నా కానీ బాబాకి ఇష్టమే. ఆట ను చూసి బాబా అనుకుంటారు వీరు కొంచెం అల్లరిపిల్లలు అని. పిల్లలందరు ఒకేవిధంగా ఉండరు కదా! కొందరు అల్లరిగా, కొందరు గంభీరంగా, కొందరు రమణీయంగా ఉంటారు, కొంతమంది చాలా తీవ్రవేగవంతస్వభావం కలిగి ఉంటారు అయినప్పటికీ పిల్లలే కదా! పిల్లలు అనే మాటే బాబాకి అతి ప్రియమైనది. ఎలా అయితే మీ అందరికీ బాబా అనే మాట ప్రియమైనదో అదేవిధంగా బాబాకి పిల్లలంటే ఇష్టం. బాబా ఎప్పుడు ఏ బిడ్డ గురించి నిరాశ చెందరు, సదా శుభ ఆశలు పెట్టుకుంటారు. ఒకవేళ ఎవరైనా బాబాని వదిలేసినా కానీ వారిపై కూడా బాబా ఆశ పెట్టుకుంటారు - ఈరోజు కాకపోతే రేపు వస్తారు, ఎక్కడికి వెళ్తారు? అని. శారీరక కర్మలఖాతాలో కూడా కొంతమందికి ఎక్కువ అనారోగ్యం ఉంటుంది, కొంతమందికి తక్కువ ఉంటుంది. ఎక్కువగా ఉన్నవారికి నయం అవ్వడానికి కూడా సమయం పడుతుంది. కొద్దిగా ఉన్నవారు త్వరగా సరి అయిపోతారు కానీ రోగం అయితే ఇద్దరికీ ఉంది కదా! ఎటువంటి రోగం అయినా కానీ ఎప్పుడు ఆశ వదులుకోరు. ఈరోజు కాకపోతే రేపు సరైపోతుంది అని సదా ఆశ పెట్టుకుంటారు. అదేవిధంగా బాప్‌దాదా కూడా ఏ బిడ్డతో నిరాశ చెందరు, సదా శుభ ఆశలు పెట్టుకుంటారు - ఈరోజు కొద్దిగా బలహీనంగా ఉన్నా రేపు తెలివైనవారు అయిపోతారు అని. గమ్యం ఒక్కటే, తండ్రి ఒక్కరే అయినప్పుడు బాబా దగ్గరికి తప్ప మరెక్కడికి వెళ్తారు? వారసత్వం కూడా అందరికీ తండ్రి నుండే లభించాలి కదా! ఒకవేళ బాబాని నిందించినా కానీ బాబా ముక్తి వారసత్వాన్ని ఇచ్చి తీరతారు. విశ్వంలోని సర్వాత్మలకు ముక్తి లేదా జీవన్ముక్తి యొక్క వారసత్వం తప్పక లభించవలసిందే. ఎందుకంటే బాబా సృష్టిపై అవతరించి పిల్లలను వారసత్వం నుండి వంచితం చేయలేరు. బాబా వారసత్వం ఇవ్వవలసిందే. తీసుకున్నా, తీసుకోకపోయినా బాబా ఇవ్వవలసిందే. మరియు సర్వాత్మలకు బాబా ద్వారా వారసత్వం లభించింది కనుకనే అందరూ తండ్రీ! అని పిలుస్తారు. తండ్రి అంటేనే వారసత్వం ఇచ్చేవారు అని అర్ధం. ఏ ధర్మంలోకి వెళ్ళిపోయినా కానీ తండ్రీ! అంటూ జ్ఞాపకం చేస్తారు కదా! ఒక్క ఆత్మ కూడా వారసత్వం నుండి వంచితంగా ఉండదు. సాకారసృష్టిపై పాత్ర అభినయిస్తూ పిల్లలకు వారసత్వం ఇవ్వకపోతే తండ్రి అని ఎలా అంటారు? కానీ మీరు డైరెక్ట్‌గా వారసత్వం తీసుకుంటున్నారు, గ్రహింపుతో తీసుకుంటున్నారు. మీకు డైరెక్ట్ సంబంధం. సాకార మాధ్యమంగా బ్రహ్మాబాబా నిమిత్తంగా అయినా కానీ మీరు బ్రహ్మాతో యోగం జోడించడంలేదు, బాబాతోనే యోగం జోడిస్తున్నారు. బ్రహ్మాబాబా కూడా చెప్తారు - బాబాని జ్ఞాపకం చేయండి అని, నన్ను జ్ఞాపకం చేయండి అని అనరు. ఎప్పుడైనా కానీ తండ్రి యొక్క పూర్తి వారసత్వం ఇతర ఏ సంబంధం నుండి లభించదు. మీరు డైరెక్ట్ బాబాతో సంబంధం జోడించి మూడు కాలాలలో వారసత్వాన్ని పొందుతున్నారు. ఇప్పుడు కూడా వారసత్వం లభిస్తుంది

Created by Universal Document Converter

కదా! శక్తుల యొక్క, గుణాల యొక్క వారసత్వం లభిస్తుంది. లభించిందా? మరియు ముక్తిధామంలో కూడా ఎక్కడ ఉంటారు? సమీపంగా ఉంటారు కదా! ఇప్పుడు కూడా వారసత్వం లభిస్తుంది, ముక్తిధామం మరియు మరలా 21 జన్మల వారసత్వం కూడా లభిస్తుంది. అంటే మూడు కాలాలలో వారసత్వానికి అధికారిగా అవుతున్నారు. ప్రజలు మీతో అంటారు కదా - మీ జీవన్ముక్తి కంటే మా ముక్తి మంచిది అని. మీరు చక్రంలోకి వస్తారు మేము చక్రం నుండి ముక్తులయిపోతాం అని. కానీ మీరు నిశ్చయంగా చెప్పవచ్చు - ముక్తి వారసత్వం అయితే మాకు కూడా లభిస్తుంది కానీ మేము ముక్తి తర్వాత మరలా జీవన్ముక్తి యొక్క వారసత్వం తీసుకుంటాము అని. రెండూ లభిస్తాయి. వయా ముక్తిధామం మీదుగా వెళ్తారు కదా! డైరెక్ట్ సంబంధం కనుక వర్తమానం మరియు మృత్యువు తర్వాత మరియు ఆ తర్వాత క్రొత్తశరీరం తీసుకుంటారు ఈవిధంగా మూడు కాలాలలో వారసత్వానికి అధికారి అవుతున్నారు. ఇంత నషా ఉందా?

ఈరోజు హోలీ జరుపుకుంటున్నారు కదా! హోలీ అంటే కాలుస్తారు కూడా మరియు జరుపుకుంటారు కూడా! మొదట కాలుస్తారు ఆ తర్వాత జరుపుకుంటారు. హోలీ జరుపుకోవటం అంటే కొంచెం కాల్చటం మరియు కొంచెం జరుపుకోవటం. అంటించకుండా జరుపుకోవటం జరుగదు. అంటే ధృఢసంకల్పం అనే అగ్నితో మొదట మీ బలహీనతలను కాల్చాలి అప్పుడు జరుపుకునే ఆనందాన్ని అనుభవం చేసుకుంటారు. ఒకవేళ కాల్చకపోతే జరుపుకునే ఆనందం యొక్క అనుభూతి సదాకాలికంగా ఉండదు. హోలీ అనే మాట యొక్క అర్ధం కూడా జ్ఞాపకం ఉంచుకోవాలి. కాల్చారు మరియు జరుపుకున్నారు కూడా! హోలీ అంటే అంటించడం మరియు జరుపుకోవటం. రెండు అర్ధాలు. హోలీ అనే మాట బాగా వచ్చు కదా? హోలీ అంటే (హో-లీ) జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అర్ధం. గడిచిపోయిన విషయాన్ని హో-లీ అంటారు. ఏది జరగాలో అది జరిగిపోయింది(హో-లీ). కనుక జరిగిపోయిందేదో జరిగిపోయింది అని భావించటమే హోలీలో కాల్చటం. మీరు బాబా ఎదురుగా వచ్చినప్పుడు నేను బాబావాడిని అయిపోయాను అని అంటారు కదా! అదే హోలీ. హోలీ జరుపుకున్నారు కూడా మరియు జరిగిపోయిందేదో జరిగిపోయింది అనుకున్నారు కూడా. జరిగిపోయిన దానిని మర్చిపోవటమే కాల్చడం. హోలీ అనే ఒకే మాటలో కాల్చటం మరియు జరుపుకోవటం రెండూ ఉన్నాయి. పాట పాడతారు కదా - నేను బాబావాడిగా అయిపోయాను అని. పక్కాయే కదా? ఎందుకంటే బాప్‌దాదా అందరి తపస్సు యొక్క ఖాతాను చూసారు. తపస్సు ఎప్పుడైనా తక్కువైతే దానికి కారణం ఏమవుతుంది? జరిగిపోయిన దానిని జరిగిపోయినదిగా భావించి బిందువు పెట్టడానికి బదులు ప్రశ్నార్ధకం పెట్టారు. చిన్న పొరపాటు చేస్తున్నారు, పొరపాటు చిన్నదే కానీ చాలా నష్టం చేస్తుంది. ఆ పొరపాటు ఏమిటి? దేనిని మర్చిపోవాలో దానిని జ్ఞాపకం చేస్తున్నారు మరియు దేనిని జ్ఞాపకం చేయాలో దానిని మర్చిపోతున్నారు. మర్చిపోవటం వస్తుంది కదా? బాబాని మర్చిపోవాలనుకోవటం లేదు అయినా కానీ మర్చిపోతున్నారు. ఏ సమయంలో వేటిని మర్చిపోవాలనుకుంటున్నారో అప్పుడు ఏమంటున్నారు? మర్చిపోవాలనుకుంటున్నాము కానీ మర్చిపోవటం లేదు. మాటిమాటికి జ్ఞాపకం వస్తుంది అని. స్మృతి చేయటం మరియు మర్చిపోవటం రెండూ వస్తున్నాయి కానీ ఏమి జ్ఞాపకం చేయాలి మరియు ఏమి మర్చిపోవాలి? ఏ సమయంలో మర్చిపోవాలో ఆ సమయంలో జ్ఞాపకం చేస్తున్నారు, ఏ సమయంలో జ్ఞాపకం చేయాలో ఆ సమయంలో మర్చిపోతున్నారు. చిన్న పొరపాటు

Created by Universal Document Converter

కదా? దీనిని హో-లీ చేయండి అంటే కాల్చేయండి. అంశ సహితంగా సమాప్తి చేయండి. జ్ఞానీ ఆత్మలు కదా? జ్ఞానులు అంటే తెలివైనవారు అని అర్థం. మీరైతే మూడుకాలాలు తెలిసినవారు. కనుక హోలీ జరుపుకోవటం అంటే ఈ పొరపాటుని కాల్చటం. దేనిని మర్చిపోవాలో దానిని సెకనులో మర్చిపోవాలి మరియు దేనిని జ్ఞాపకం చేయాలో అది సెకనులో జ్ఞాపకం రావాలి. కేవలం బిందువు పెట్టడానికి బదులు ప్రశ్నార్థకం పెడుతున్నారు, ఇదే కారణం. ఎందుకు అని ఆలోచించారంటే క్యూ మొదలైపోతుంది. ఇలా, అలా, ఎందుకు, ఏమిటి... ఇలా పెద్ద వరస ప్రారంభం అవుతుంది. కేవలం ప్రశ్నార్థకం పెట్టడం ద్వారా క్యూ మొదలైపోతుంది, బిందువు పెట్టేస్తే ఏమౌతుంది? మీరు కూడా బిందువు, బాబా కూడా బిందువు మరియు వ్యర్థానికి కూడా బిందువు, అంటే ఫుల్‌స్టాప్. కేవలం స్టాప్ కాదు, ఫుల్‌స్టాప్. దీనినే హోలీ అంటారు. ఈ హోలీ ద్వారా సదా బాబా సాంగత్యం యొక్క రంగు హోలీ, మిలన హోలీ జరుపుకుంటూ ఉంటారు. అన్నింటికంటే గట్టిగా అంటుకునే రంగు ఏమిటి? స్థూలరంగు ఎంత గట్టిది అయినా కానీ అన్నింటికంటే శ్రేష్టమైన మరియు గట్టిరంగు - బాబా సాంగత్యం అనే రంగు. కనుక ఈ రంగుతో జరుపుకోండి. గోపగోపికలు హోలీ జరుపుకోవటం మీకు స్మృతిచిహ్నామే. ఆ చిత్రంలో ఏమి చూపిస్తారు? బాబా మరియు మీరు ఇద్దరు కలిసి హోలీ ఆడతున్నట్లు ఉంటుంది. ఒక్కొక్క గోపగోపికతో గోపీవల్లభుడిని చూపిస్తారు, అంటే అది సాంగత్యం అయ్యింది కదా! తోడు మరియు సాంగత్యం యొక్క అవినాశిహోలీ. బాబా సాంగత్యం యొక్క రంగుకి స్మృతిచిహ్నాంగా హోలీ నృత్యాన్ని చూపించారు. అయితే హోలీ జరుపుకోవటం వస్తుంది కదా? ఇలా అయిపోయింది, ఏం చేయను, అనుకోవటంలేదు కానీ అయిపోతుంది...ఈరోజు నుండి వీటిని కాల్చండి అంటే సమాప్తి చేసే హోలీ జరుపుకోండి. మాస్టర్ సర్వశక్తివంతులు ఎప్పుడూ సంకల్పంలో కూడా ఇలా ఆలోచించరు. మంచిది.

డబల్‌విదేశీయులు కూడా సేవ యొక్క వృద్ధిలో మంచిగా ముందుకు వెళ్తున్నారు. బాబాతో కూడా ప్రేమ ఉంది మరియు సేవతో కూడా ప్రేమ ఉంది. సేవ అంటే స్వ మరియు సర్వాత్మల సేవ వెనువెంట ఉండాలి. మొదట స్వ సేవ ఎందుకంటే స్వస్థితి ఉన్నవారే ఇతరాత్మలను పరిస్థితుల నుండి తొలగించగలరు. సేవా సఫలతకు ఆధారం - స్వయం మరియు సర్వులు, రెండింటి సమానస్థితి. సేవలో చాలా బిజీగా ఉన్నాము కదా అందువలన స్వస్థితి యొక్క చార్ట్ బలహీనం అయిపోయింది అని ఎప్పుడూ అనకండి. ఒకవైపు సంపాదించుకున్నారు, రెండవవైపు పోగొట్టుకున్నారు అంటే మిగిలిందేమిటి? అందువలన ఎలాగైతే బాబా మరియు మీరు కంబైండ్, శరీరం మరియు ఆత్మ కంబైండ్, మీ భవిష్య విష్ణురూపం కంబైండ్ అలాగే స్వసేవ మరియు సర్వుల సేవ కంబైండ్‌గా ఉండాలి. వీటిని వేరు చేయకండి లేకపోతే శ్రమ ఎక్కువ, సఫలత తక్కువ లభిస్తుంది ఎందుకంటే సగం అయిపోయింది కదా! ఈ గ్రూప్ యొక్క చార్ట్‌లో కూడా రెండవనెంబర్ ఎక్కువమంది ఉన్నారు. మొదటి నెంబర్ కూడా తక్కువ మరియు నాలుగు, ఐదు నెంబర్ వారు కూడా తక్కువ. రెండవనెంబర్ వరకు చేరుకున్నారు రెండుకి ముందు ఏమిటి? ఒకటి కదా! రెండులోకి అడుగు పెట్టేశారు ఇప్పుడిక ఒకేసారి ఒకటిలో అడుగు వేసేయటమే. దానికి విధి - కంబైండ్‌స్వరూపం యొక్క సేవ. పిల్లలు సేవకు ప్లాన్స్ కూడా తయారుచేస్తున్నారు కదా! బాప్‌దాదా అయితే సైగ చేసేశారు - ఇప్పటి సమయానుసారం ఏదేతే సేవ చేసారో అది చాలా బాగా చేసారు, దీని ద్వారా బాబాని

Created by Universal Document Converter

మరియు మిమ్మల్ని ప్రత్యక్షం చేసారు, వాయుమండలం మరియు తరంగాలు పరివర్తన అయ్యాయి. స్నేహి - సహయోగి ఆత్మలు నలువైపుల నుండి ఎక్కువ సంఖ్యలో సమీపంగా వచ్చారు. కానీ ఇప్పుడు ఒకరి ద్వారా అనేకులకు సేవ జరిగే సేవను చేయాలి. విశ్వమంతటికీ సందేశం ఇవ్వాలి. ఒక్కొక్కరికీ సందేశం ఇస్తున్నారు, రాజధానిలోకి వచ్చే ఆత్మలు తమ భాగ్యాన్ని తయారుచేసుకుని ముందుకి వచ్చారు. కానీ ఇప్పటి వరకు వచ్చిన రాజ్యాధికారులకంటే సందేశం ఇచ్చిన వారి సంఖ్య ఎక్కువ. ఉన్నతకుటుంబంలోకి వచ్చేవారు లేదా రాజ్యసింహాసనంపై కూర్చునేవారు ఇద్దరు బాగా వచ్చారు. రాజ్యాధికారిగా కూడా మీరే అవుతారు కదా! మీరు అవుతారా లేదా ఇతరులను చేస్తారా? ఇతరులను రాజ్యాధికారిగా చేస్తే మీరు ఏమి అవుతారు?

ఇప్పుడు నలువైపులకు సందేశాన్ని చేర్చేటందుకు ఇటువంటి ఆత్మలను సమీపంగా తీసుకురండి - ఒకరు అనేకులకి నిమిత్తం అవ్వాలి అప్పుడు సందేశం ఇవ్వటం వేగంగా జరుగుతుంది. అందువలనే బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సైగ చేసారు - ఎక్కడ ఎక్కువ సంఖ్య ఉంటారో అంటే సంస్థలు మరియు పరిశ్రమలలో ఎక్కువమంది ఉంటారు. కనుక అటువంటి ఆత్మలను నిమిత్తంగా చేయండి; వారు సేవలో మీకు సహయోగులై ఇతరులను సమీపంగా తీసుకురావాలి. మీరు సందేశం ఇస్తూ ముందుకు వెళ్ళిపోతూ ఉండాలి. సందేశం ఇవ్వడానికి వారిని నిమిత్తం చేయాలి. ఇప్పుడు ఆత్మలైన మీ స్థితి ప్రకారం మీకు తయారుగా ఉన్న వేదిక లభిస్తుంది. సేవలో తనువు-మనస్సు-ధనాలను ఉపయోగించే అవకాశం ఇతరులకు ఇవ్వండి. వారు తనువు ఉపయోగించినా, మనస్సు ఉపయోగించినా, ధనాన్ని ఉపయోగించినా కానీ ఉపయోగించినప్పుడే సత్యయుగీ ప్రజల్లోకి వస్తారు. వారిని బీజం నాటుకోనివ్వండి, మీరైతే నాటుకున్నారు మరియు ఫలం పొందుతూ ఉన్నారు. ఒకనెల లేదా రెండు నెలల పాటు కొందరు ఒకవైపు, మరికొందరు మరోవైపు సందేశం ఇవ్వడానికి నిమిత్తమవ్వాలి. ఇప్పుడు అటువంటి గ్రూప్‌ని తయారుచేయండి. ఒకే సమయంలో 7-8 గ్రూపులను తయారుచేయండి మరియు ఒకొక్క గ్రూపు వారు తమతమ ప్రాంతాల్లో సేవ చేయాలి. చిన్న దేశం అయినా, పెద్ద దేశం అయినా కానీ ఎవరెవరికి ఏది సమీపమో అక్కడి నుండి గ్రూపు తయారుచేసి ఆ గ్రూపుని పంపండి కానీ ఆ గ్రూపు కూడా సేవ యొక్క ఈ విధినే బుద్ధిలో ఉంచుకోవాలి - ఇతరులను మేల్కొల్పగలిగే ముఖ్యమైన వారిని మేల్కొల్పాలి అని. అక్కడి నుండే తయారుచేయండి మరియు ముందుకి వెళ్తూ ఉండండి. ఎందుకంటే సేవని పెంచాలనుకున్నప్పుడు సహయోగులు ఎక్కడినుండి వస్తారు? అని మొదట ప్రశ్న వస్తుంది. ప్రతి ప్రాంతంలో ఈవిధమైన ఆత్మలను తయారుచేయండి మరియు తయారైనవారికి మరియు నమ్మకమైన సహయోగులకు విశేషసమయం తీసి శిక్షణ ఇవ్వండి అప్పుడు వారు నడుస్తూ ఉంటారు. నిమత్తమైనవారు మాత్రం చుట్టూ తిరుగుతూ ఉండాలి, పాతసెంటర్స్ అయితే పక్కా అయిపోయాయి కనుక క్రొత్తస్థానాలు తిరుగుతూ క్రొత్తవారిని పాతవారిగా తయారుచేయండి. యోగ్య సహయోగులను తయారుచేసే సాధనం - సమయానుసారం సహయోగులకు శిక్షణ ఇవ్వాలి. సమీపంగా ఉన్నవారు 8 మంది ఉన్నా, 10 మంది ఉన్నా కానీ సమయానుసారం శిక్షణ లభించడం చాలా అవసరం. ఎలా అయితే మొదట్లో భారతదేశంలో కూడా యువకుల గ్రూపు, విద్యావంతుల గ్రూపు, వైద్యుల గ్రూపు అని తయారుచేసారు కదా, అలాగే మిగిలిన స్థానాలలో కూడా ఇక్కడి నుండే ఎవరో ఒకరిని నిమిత్తం చేయాలి అనే లక్ష్యం

Created by Universal Document Converter

పెట్టుకోండి. నిమిత్తంగా చేస్తూ ఉండండి, ముందుకి వెళ్ళిపోతూ ఉండండి. ఇప్పుడు మీకు సంబంధ,సంపర్కాలు బాగా తయారయ్యాయి. అందరిలో ప్రభావం కూడా బాగా పడింది. లక్ష్యం పెట్టుకుంటే అటువంటి సహయోగి ఆత్మలు కూడా దొరుకుతారు. కాన్ఫ్రెన్స్‌లు, యోగశిబిరాలు పెట్టడం, ఉపన్యాసం చెప్పి రావటమే కాదు, సహయోగులను తయారుచేయాలనే లక్ష్యం ఉండాలి. గీతాపాఠశాలల వలె నడిపించండి. నెమ్మదినెమ్మదిగా గీతాపాఠశాల నుండి ఉప సేవాకేంద్రంగా, ఉపసేవాకేంద్రం నుండి కేంద్రంగా అయిపోతాయి. కానీ ఏ గ్రూపు ఎక్కడికి వెళ్ళినా కానీ కంబైండ్ సేవ లేకుండా సఫలత లభించటం అసంభవం. సేవ చేయడానికి వెళ్ళి వచ్చిన తర్వాత మాయ వచ్చేసింది, మూఢ్ ఆఫ్ అయిపోయింది, అలజడి అయిపోయాము అనకూడదు. దీని కారణంగా నిమిత్త ఆత్మలు మిమ్మల్ని సేవకు పంపించడానికి కూడా భయపడతారు, ధైర్యం చాలదు. ఇతరుల సేవ చేస్తూ వీరు బలహీనం అవ్వరు కదా అనుకుంటారు. అందువలన దీనిని అండర్‌లైన్ చేసుకోండి. సేవలో సఫలత లేదా సేవా వృద్ధికి సాధనం – స్వ మరియు సర్వుల సేవ కంబైండ్‌గా ఉండాలి. డబల్‌విదేశీయులందరు అన్నిస్థానాల నుండి ప్రియస్మృతుల ఉత్తరాలు చాలా తీసుకువచ్చారు. బాప్‌దాదాకి మూడు రకాలైన ఉత్తరాలు చేరుకున్నాయి. 1. అతిస్నేహంతో, శుభవార్తలు గల ఉత్తరాలు 2. పురుషార్థంలో ముందుకు వెళ్ళడానికి ఏవిధమైన లక్ష్యం పెట్టుకున్నారో ఆ సమాచారంతో కూడిన ఉత్తరాలు మరియు 3. మధ్యమధ్యలో కొద్దికొద్దిగా చేసిన తుంటరితనం యొక్క ఉత్తరాలు. ఒకొక్కరు ఒకొక్కటి వ్రాశారు. కానీ ఉత్తరం వ్రాసే పిల్లలందరికీ బాప్‌దాదా ఇదే జవాబు ఇస్తున్నారు – సదా కంబైండ్‌స్థితి అంటే బాబా మరియు మీరు, కంబైండ్‌సేవ మరియు సదా ఫరిస్తాస్వరూపం యొక్క సంపూర్ణలక్ష్యాన్ని ఎదురుగా పెట్టుకోండి. ఈరోజు పురుషార్థి, రేపు ఫరిస్తా. ఎలా అయితే స్వయం యొక్క స్వరూపం సదా స్మృతిలో ఉంటుందో, మీ స్థూలరూపాన్ని ఎప్పుడు మర్చిపోరో అదేవిధంగా ఫరిస్తా స్వరూపం సదా ఎదురుగా ఉండాలి. ఎలా అయితే మీ స్థూలస్వరూపం సదా స్మృతి ఉంటుందో అలాగే మీ ఫరిస్తస్వరూపం సదా స్పష్టంగా ఎదురుగా ఉండాలి. ఇప్పుడిక తయారైపోయినట్లే అన్నట్లుగా ఉండాలి. ఫరిస్తాగా ఉండేవాళ్ళం, ఇప్పుడు ఫరిస్తా మరియు కల్పకల్పం మేమే అవుతాం అనుకోవాలి. ధైర్యము, ఉత్సాహ ఉల్లాసాలతో ఎగురుతూ ఉండండి. స్వచ్ఛమైన హృదయంతో వ్రాస్తారు, చాలా మంచిది, డబల్‌విదేశీయుల విశేషత ఇది. స్పష్టంగా ఉంటారు, దాచుకునేవారు కాదు. స్పష్టం అంటే శ్రేష్టం అని అర్థం. డబల్‌విదేశీయులలో పరిశీలనాశక్తి చాలా బావుంది. కానీ ఇప్పుడు పరివర్తనాశక్తిని కూడా అంతమాత్రంగానే ఉంచుకోండి. పరిశీలన ఎక్కువగా ఉంది, పరివర్తనా శాతం కొద్దిగా తక్కువగా ఉంది, వీటి సమానత కూడా ఉంచుకోండి. స్పష్టంగా మరియు శ్రేష్టంగా, పరిశీలన మరియు పరివర్తన ఉండాలి. అర్థమైందా! అందరి ఉత్తరాలు చేరాయి, ప్రియస్మృతులు చాలా మనస్ఫూర్వకంగా ఇస్తారు మరియు తీసుకుంటారు కూడా! ఆ సమయంలోనే జవాబు లభించేస్తుంది. ఎవరైనా కానీ సత్యమైన మనస్సుతో తమ బలహీనత వ్రాస్తే బాబా క్షమాసాగరుడు కనుక ఆ సమయంలోనే క్షమించేస్తారు. చాలా ప్రేమతో కూడిన కార్డులు, చాలా ప్రేమతో వ్రాసిన ఉత్తరాలు బాప్‌దాదా చూస్తున్నారు. బహుమతి ఇచ్చే మీరే బాబాకి బహుమతి. బహుమతి ఇవ్వటం అంటే సహాయం తీసుకోవటం. కనుక బహుమతి ఇవ్వటమే కాదు, సహాయాన్ని కూడా తీసుకోవాలి, మంచిది. కల్పపూర్వపు వారసత్వం తీసుకునేటందుకు క్రొత్తక్రొత్త పిల్లలందరు వచ్చారు, వారిని బాప్‌దాదా స్వాగతిస్తున్నారు మరియు క్రొత్తజన్మ యొక్క జన్మదిన శుభాకాంక్షలు ఇస్తున్నారు.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న కంబైండ్ స్థితిలో స్థితులయ్యేవారికి, సదా కంబైండ్‌సేవలో అలసిపోని సేవ ద్వారా నిమిత్తంగా అయ్యేవారికి, సదా జరిగిపోయినదానిని జరిగిపోయినదిగా భావించి బాబా సాంగత్యమనే రంగు యొక్క హోలీ జరుపుకునే హోలీహంసలకు, సదా మూడు కాలాల వారసత్వం యొక్క సంతోషంలో ఉండేవారికి, సదా సాక్షి అయ్యి ప్రకృతి మరియు మాయ యొక్క ఆట చూసేవారికి, ఈవిధంగా సదా విజయీ, సదా ఎగిరేకళలో ఉండేవారికి, సదా ఫరిస్తా స్వరూపాన్ని ఎదురుగా అనుభవం చేసుకునేవారికి, శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఎగిరేకళను అనుభవం చేసుకునేటందుకు జ్ఞానయుక్తభావన మరియు స్నేహయుక్తయోగం రెండింటి సమానత అవసరం ....1-4-92

అవ్యక్త బాప్‌దాదా తన యొక్క జ్ఞాని ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా తన యొక్క స్నేహి, భావనామూర్తి ఆత్మలను మరియు జ్ఞానస్వరూప యోగి ఆత్మలను చూస్తున్నారు. రెండు రకాలైన ఆత్మలు బాబాకి ప్రియం మరియు ఇద్దరూ కూడా తమ, తమ స్నేహం మరియు భావనను అనుసరించి బాబా నుండి పొందే ప్రత్యక్షఫలం యొక్క వారసత్వానికి అధికారులు. జ్ఞానస్వరూప యోగి ఆత్మలు తమ శక్తిననుసరించి బాబాకి సమీపంగా సమానంగా సర్వశక్తుల అనుభూతి యొక్క వారసత్వాన్ని పొందుతున్నారు. ఇద్దరూ ప్రాప్తిస్వరూపులే కానీ ఇద్దరి ప్రాప్తిలో తేడా ఉంది. స్నేహి మరియు భావనామూర్తి పిల్లలు భావన కారణంగా సదా స్మృతిలో ఉంటున్నారు. ఆ భావనకు ఫలస్వరూపంగా బాబా నుండి ప్రేమ యొక్క మరియు శక్తి యొక్క అనుభవాన్ని చేసుకుంటారు కానీ సదా మరియు సర్వశక్తులను అనుభవం చేసుకోరు. కానీ జ్ఞానస్వరూప యోగిఆత్మలు సదా సర్వశక్తుల యొక్క అనుభూతి ద్వారా సహజ విజయీగా అయ్యే విశేష అనుభవం చేసుకుంటారు, సమానతను అనుభవం చేసుకుంటారు. ఇలా రెండు రకాలైన పిల్లలు వృద్ధిని పొందుతున్నారు. సదా అచంచల మరియు స్థిరమైన స్థితి యొక్క అనుభవం యోగిఆత్మలే చేసుకుంటారు. స్నేహి లేదా భావనాస్వరూప ఆత్మలు భావనతో, స్నేహంతో ముందుకు వెళ్తున్నారు కానీ సదా విజయీగా ఉండరు. స్నేహి ఆత్మల మనస్సులో, నోటిలో సదా బాబా, బాబా అని ఉంటుంది కనుక సమయానుసారం సహయోగం లభిస్తూ ఉంటుంది. భావనకు ఫలం సమయానుసారంగా బాబా నుండి ప్రాప్తిస్తుంది కానీ సమానంగా అవ్వటంలో జ్ఞానియోగి ఆత్మలు సమీపంగా ఉంటారు. అందువలన భావన మరియు జ్ఞానస్వరూపంగా అయ్యే లక్ష్యం పెట్టుకోండి. ఎంత భావనయో అంత జ్ఞానస్వరూపంగా కూడా ఉండాలి. కేవలం భావన లేదా కేవలం జ్ఞానం ఉండటం కూడా సంపూర్ణత కాదు. జ్ఞానయుక్త భావన, మరియు స్నేహసంపన్న యోగిఆత్మ - ఈ రెండింటి సమానత సహజంగా ఎగిరేకళను అనుభవం చేయిస్తుంది. బాబా సమానం అంటే రెండింటి సమానత ఉండాలి. వర్తమాన సమయంలో సేవలో భావనాస్వరూప

Created by Universal Document Converter

ఆత్మలు ఎక్కువ వస్తున్నారు. ఇటువంటి ఆత్మలు కూడా స్థాపనాకార్యంలో, ఆదిసనాతన దేవీదేవతాధర్మ స్థాపన లేదా రాజ్యస్థాపన రెండింటిలో అవసరం. కానీ ఇప్పుడు సమయానుసారం జ్ఞానీ యోగి ఆత్మలు ఎక్కువ అవసరం. ఎందుకంటే మున్ముందు సమయాల్లో వైరాగ్యవృత్తి యొక్క వాయుమండలం కారణంగా భావనాస్వరూప ఆత్మలు ఇంకా సహజంగా వస్తారు. అందువలన సేవాలక్ష్యంలో జ్ఞాని యోగి ఆత్మలపై ఎక్కువ ధ్యాస పెట్టాలి. ఇటువంటి ఆత్మల వృద్ధి అవసరం. అర్థమైందా! సంఖ్య బాగా పెరుగుతుంది అనుకోకండి. కానీ బాబా సమానంగా సర్వశక్తుల అనుభూతి కలిగిన ఆత్మలను తయారు చేయండి. రాజధాని అయితే చాలా మంచిగా వృద్ధి అవుతుంది. కానీ విశ్వపరివర్తనకి రెండు స్వరూపాల సమానత కలిగిన ఆత్మలే నిమిత్తం అవుతారు. ఎందుకంటే విశ్వపరివర్తన కొరకు చాలా సూక్ష్మ శక్తిశాలిస్థితి కలిగిన ఆత్మలు కావాలి. వారు తమ వృత్తి ద్వారా, శ్రేష్ఠసంకల్పం ద్వారా అనేకాత్మలను పరివర్తన చేయగలగాలి. స్నేహం లేదా భావన కలిగిన ఆత్మ స్వయంలో చాలా బాగా నడుస్తారు కానీ ఆ స్నేహం మరియు భావన విశ్వం పట్ల ఉండదు. స్వయం పట్ల లేదా సమీపంగా ఉండే కొందరి ఆత్మల పట్ల ఉంటుంది. బేహద్‌సేవ లేదా విశ్వసేవ సమానత కలిగిన ఆత్మలే చేయగలరు. స్వయం యొక్క శక్తిశాలి మనసాశక్తి ద్వారా, శుభభావన, శుభకామనల ద్వారానే బేహద్ సేవ జరుగుతుంది. కేవలం స్వయం పట్ల భావన కలిగినవారిగా కాదు కానీ ఇతరులను కూడా శుభభావన మరియు శుభకామన ద్వారా పరివర్తన చేయగలుగుతున్నారా? ఈవిధమైన భావన, జ్ఞానం, స్నేహం మరియు యోగశక్తి ఉండాలి ఈవిధమైన ఆత్మలుగా అయ్యారా లేక కేవలం స్నేహి మరియు భావన కలిగిన ఆత్మలను చూసి సంతోషపడిపోతున్నారా? కళ్యాణకారి అయ్యారా లేక బేహద్ విశ్వకళ్యాణకారి అయ్యారా? పరిశీలించుకోండి. ఫలితం ఏమిటి? బాప్‌దాదా అయితే చెప్పారు కదా - బాప్‌దాదాకి ఇద్దరూ ఇష్టమే. రెండు రకాలైన ఆత్మలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అయినప్పటికీ స్నేహీఆత్మలుగా అయ్యి బాబాని మీవారిగా చేసుకున్నారు కదా? గ్రహించారు, వారసత్వానికి అధికారి అయ్యారు, కోట్లలో కొద్దిమంది యొక్క వరుసలోకి వచ్చారు, మీ గమ్యానికి మీరు చేరుకున్నారు, శరీరం ద్వారా, మనస్సు ద్వారా భ్రమించడం నుండి రక్షించబడ్డారు అందువలన సంతోషంగా ఉంటారు కదా! బాబా కూడా సంతోషం మరియు పిల్లలు కూడా సంతోషం. అదృష్టవంతులుగా అయితే అయ్యారు కదా? ప్రాపంచిక లెక్కతో స్వయంగా బాబా వారిగా అయినవారిని చూడండి - ఎంత సాధారణాత్మలు! విశ్వశిక్షకుని విద్యార్థులను చూడండి ఎంత అద్భుతంగా ఉంటారో! చదివించేవారు చాలా ఉన్నతోన్నతమైనవారు మరియు చదువుకునేవారు సాధారణమైనవారు, కానీ సాధారణమైనవారే సాధారణస్వరూపంలో వచ్చే బాబాని తెలుసుకుంటారు. బాప్‌దాదా కూడా వి.ఐ.పిగా రావటంలేదు, సాధారణరూపంలో వస్తున్నారు. ఏ ప్రధానమంత్రి శరీరంలో లేదా రాజా శరీరంలో రావటంలేదు. అందువలన గ్రహించిన సాధారణమైనవారే ప్రాప్తిని పొందుతున్నారు. అదృష్టవంతులు కదా, ఎంత భాగ్యం లభించింది! కోటానుకోట్లు అనినా కూడా తక్కువే. కానీ ఇప్పుడేమనిపిస్తుంది? దీని కంటే పెద్దహాల్ కావాలని కదా! ఎంత పెద్దది తయారుచేస్తూ ఉంటారో అంత అది చిన్నది అయిపోతూ ఉంటుంది - ఇది బ్రాహ్మణుల వరదానం. ఎవరైతే వచ్చారో వచ్చినవారందరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు కానీ కేవలం భావన కలిగినవారిగానే కాదు, జ్ఞానిగా కూడా అవ్వండి. ప్రకృతి యొక్క జ్ఞానిగా కూడా అవ్వండి. కేవలం ఆత్మ యొక్క జ్ఞానమే కాదు,

Created by Universal Document Converter

ఆత్మ, పరమాత్మ మరియు ప్రకృతి, దీనిలో డ్రామా కూడా వచ్చేస్తుంది మూడింటి జ్ఞానం కావాలి. ఎక్కడికి వెళ్తున్నారు మరియు మీ కొరకు ఏమి ధ్యాస ఉండాలో ఆ ప్రకృతి యొక్క జ్ఞానం లేకపోయినా జ్ఞానసాగరులు కాదు. స్థానం యొక్క, వ్యక్తి యొక్క, స్థితి యొక్క మూడింటి జ్ఞానం ఉండాలి. వెళ్ళాల్సిందే మరియు తేవాల్సిందే అని కేవలం భావన కలిగిన వారిగా మాత్రమే అవ్వకండి, జ్ఞానస్వరూపం అంటే దూరదేశీ, త్రికాలదర్శి, మూడింటి జ్ఞానం స్పష్టంగా ఉంటే సఫలత లభిస్తుంది. ఒకవేళ ఎవరైనా తమ పొరపాటు వలన మాటిమాటికి రోగిగా అవుతుంటే బాప్‌దాదా అటువంటి వారిని జ్ఞాని యోగి అనరు. జ్ఞానం అంటే తెలివి కనుక మీ స్థితి గురించి కూడా అర్థం చేసుకోండి మరియు మీ శరీరం గురించి కూడా అర్థం చేసుకోండి. ఆత్మ యొక్క స్థితి, శరీరం యొక్క స్థితి, వాయుమండలం యొక్క జ్ఞానం అంతా బుద్ధిలో ఉంటే మీరు జ్ఞానసాగరులు. అందువలన కేవలం భావనతో రాజీ అయిపోకండి. వచ్చేవారి గురించి, తీసుకువచ్చే వారి గురించి రెండింటి జ్ఞానం ఉండాలి. ఏది జరుగుతుందో దానిని మధురమైన డ్రామా అనే అంటారు. అలజడి అయితే రారు కదా, అచంచులు. కానీ ఇక ముందు  కొరకు  ధ్యాసగా ఉండండి. బాప్‌దాదాకి కూడా తెలుసు - పిల్లలు ఎంతో శ్రమ పడి వచ్చారు. దీని కొరకైతే శుభాకాంక్షలు చెప్పేశారు. ఏ ఆత్మకు ఏ వారసత్వమో అది వారికి లభించాల్సిందే. వారసత్వం నుండి ఎవరూ వంచితంగా ఉండలేరు. సాకారంలో ఎదురుగా ఉన్నా లేదా తమ స్థానంలో మన్మనాభవగా ఉన్నా వారసత్వం తప్పక లభిస్తుంది. డబల్ జ్ఞానసాగరులుగా అవ్వాలి, సగం జ్ఞానసాగరులుగా అవ్వకండి. మంచిది.

**నలువైపుల ఉన్న అదృష్టవంతులకు, స్నేహం మరియు యోగశక్తి యొక్క సమానతను అనుభవం చేసుకునే ఆత్మలకు, భావన మరియు జ్ఞానస్వరూప ఆత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే లక్ష్యాన్ని పూర్తి చేసుకునే ఆత్మలకు, సదా సమీపంగా అనుభవం చేసుకునే ఆత్మలకు, ఈవిధంగా సదా అచంచలంగా - స్థిరంగా ఉండే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రహ్మాబాబాపై ప్రేమకు గుర్తు - అవ్యక్తఫరిస్తాగా అవ్వటం .... 9-4-92

**అవ్యక్త బాప్‌దాదా తన ఆదిరచన ఆత్మలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు బేహద్ బాబా తన యొక్క ఆది శ్రేష్ఠ డైరెక్ట్ రచనను చూస్తున్నారు. బ్రాహ్మణాత్మలు డైరెక్ట్ శివవంశీ బ్రహ్మాకుమారీ మరియు కుమారులు. బ్రాహ్మణాత్మలు ఆదిదేవుని ఆదిరచన. అందువలన కల్పవృక్షంలో బ్రాహ్మణాత్మలను పునాదిలో అంటే వేర్లలో చూపించారు. మీ స్థానం చూసారు కదా? వృక్షంలో ఆది రచన అయిన మిమ్మల్ని బీజానికి సమీపంగా వేర్లలో చూపించారు. అందువలన మీరు ప్రత్యక్ష (డైరెక్ట్) రచన. ఇతరాత్మలు  తల్లి, తండ్రి అంటే శివతండ్రి మరియు బ్రహ్మాతల్లి అంటే పరమాత్మని ప్రత్యక్ష రచన కాదు. మీరు తల్లితండ్రుల ప్రత్యక్ష రచన. తేడా ఉంది కదా! ఆది రచన అయిన మీరు మరియు ఇతర ధర్మాత్మల రచన రెండింటిలో తేడా ఉంది.

Created by Universal Document Converter

పరమాత్మ రచన అయిన మీకు మీ రచయిత అయిన తల్లితండ్రి ఇద్దరి గురించి బాగా తెలుసు. ఇతర ధర్మాత్ములు మీ కాండం నుండి వచ్చారు. మీరు వేర్లు కూడా మరియు కాండం కూడా! బ్రాహ్మణరూపంలో వృక్షం యొక్క వేర్లలో ఉన్నారు మరియు దేవతారూపంలో వృక్షం యొక్క కాండంలో ఉన్నారు. మిగిలిన అన్ని ధర్మాలు కాండం అయిన మీ నుండే వస్తాయి. ప్రత్యక్ష రచన అయిన మీకు ఎంత గొప్పతనం ఉంది! స్వయంగా బీజంతో సంబంధం ఉంది. వారిది పరోక్ష సంబంధం, మీది ప్రత్యక్ష సంబంధం. మీరందరు ఆత్మిక నషాతో చెప్తారు - మేము పరమాత్మ సంతానం అని. ఇతర ధర్మాత్ములు ఎవరైతే వస్తారో వారు తమని తాము మేము క్రైస్తవులం, బౌద్ధులం, మహ్మదీయులం అని అంటారు. డైరెక్ట్ శివవంశీ లేదా ఆదిదేవ్ బ్రహ్మ యొక్క రచన అని చెప్పలేరు. క్రైస్తవులు క్రీస్తు వంశీయులం అని అంటారు, ధర్మపిత అయిన క్రీస్తు యొక్క క్రైస్తవులం అనేదే వారికి తెలుసు. వారందరు ధర్మపితల వంశం కానీ మీరు పరమాత్మ పిల్లలం అంటారు. ధర్మపిత మరియు పరంపిత - ఎంత తేడా ఉంది! డబల్‌విదేశీయులు తమని తాము పరమపిత వారిగా భావిస్తున్నారా లేక ధర్మపితవారిగా భావిస్తున్నారా? పరమపిత వారు అంటే డైరెక్ట్ రచన కదా! పరోక్షం మరియు ప్రత్యక్షంలో ఎంత తేడా ఉంది! నషాలో కూడా తేడా కనుక ప్రాప్తిలో కూడా తేడా ఉంటుంది. అందువలనే భక్తిమార్గంలో కూడా పరోక్షంగా తమ ఇష్టదేవతల ద్వారా బాబాని జ్ఞాపకం చేస్తారు. ఒకవేళ శివ భక్తులైనప్పటికీ శివుడు, శంకరుడు ఒకటే అని భావించి స్మృతి చేస్తారు. కనుక అది కూడా పరోక్షం అయ్యింది కదా! రామునికి కూడా రామేశ్వరుడు ఉన్నాడని తెలుసు అయినప్పటికీ రాముడినే జ్ఞాపకం చేస్తారు. అంటే భక్తి పరోక్షమైనది అయ్యింది కదా! ఎందుకంటే భక్తి ఆత్మల రచన కూడా వెనుక వచ్చే ఆత్మలు. మీరు స్వయంగా పరమాత్మ వంశీ ఆత్మలు. ద్వాపరయుగంలో భక్తి కూడా చేసారు, తెలియనప్పుడు కూడా శివతండ్రి యొక్క భక్తియే చేసేవారు. బ్రహ్మ, విష్ణు, శంకరుల ముగ్గురి సూక్ష్మదేవతల పూజ తర్వాత ప్రారంభం అవుతుంది, ఆదిలో లేదు. ఇతరాత్మల రచన కూడా పరోక్షంగా ఆత్మల ద్వారా మరియు భక్తి కూడా పరోక్షభక్తి. మీరు ప్రత్యక్ష భక్తులు, పరోక్ష భక్తులు కాదు అంటే శివుని పూజతోనే ప్రారంభిస్తారు.

ప్రాప్తిలో కూడా చూడండి - డైరెక్ట్ ఆత్మలైన మీకు అంటే డైరెక్ట్ రచనకు అనేక జన్మలకు జీవన్ముక్తి వారసత్వం లభిస్తుంది. ఇతరాత్మలకు జీవన్ముక్తి యొక్క వారసత్వం ఇంత సమయం లభించదు. మీకు అర్ధకల్పం జీవన్ముక్తి లభిస్తుంది మరియు ఇతరాత్మలకు అయితే జీవన్ముక్తి మరియు జీవనబంధన రెండూ అర్ధకల్పంలోనే లభిస్తాయి. అది కూడా ద్వాపరయుగంలోని ఆది ఆత్మలకే. వెనుక వచ్చే ఆత్మలకైతే కొన్ని జన్మలలోనే రెండూ (జీవన్ముక్తి - జీవనబంధన) లభిస్తాయి. విశేషత ఏమిటంటే - మీ జీవన్ముక్తి అంటే బంగారు, వెండి యుగాల్లోనే బంగారు, వెండి యుగాల ప్రాప్తి లభిస్తుంది మీ స్థితి కూడా బంగారుతుల్యంగా ఉంటుంది అప్పుడు ప్రకృతి మరియు యుగం కూడా బంగారుతుల్యంగా ఉంటాయి. చక్రం గురించి బాగా తెలుసు కదా! ఇతరాత్మలకు అయితే రాగియుగం మరియు ఇనుప యుగంలో బంగారుయుగం. కానీ మీకు బంగారుయుగంలోనే బంగారుయుగం. ఎంత తేడా ఉంది? మీరు సత్వప్రధానంగా ఉంటే ప్రకృతి కూడా సత్వప్రధానంగా ఉంటుంది. వారు రజోప్రధాన ప్రకృతిలో సత్వప్రధానస్థితిగా అనుభవం చేసుకుంటారు. కనుక పరోక్ష మరియు ప్రత్యక్ష రచనలో ఎంత తేడా ఉంది! మేము స్వయంగా పరమాత్మని రచన అనే నషా ఉందా! సదా నషా ఉంటుందా లేదా అప్పుడప్పుడు నషా ఎక్కుతుందా? శాతంలో తేడా

Created by Universal Document Converter

వస్తుంది. అప్పుడప్పుడు 100%, అప్పుడప్పుడు 50% ఉంటుంది, కానీ అసలు ఎలా ఉండాలి? సదా ఉండాలి కదా! కావాలి, కావాలి అని ఎంత వరకు అంటారు? సదా నషా ఉంటుంది అని నిశ్చయంతో చెప్పటంలేదు, ఉండాలి అంటున్నారు. కనుక సంపూర్ణంగా అవ్వటం అంటే కావాలి అనే మాట సమాప్తి అయిపోవాలి, సదా ఉంది అనే మాట అందరి నోటి నుండి రావాలి. అలా రావడానికి ఎన్ని సంవత్సరాలు కావాలి? బాబా కూడా కావాలా? అని అడుగుతున్నారు. ఎన్ని సంవత్సరాలు కావాలి, 10 సంవత్సరాలు కావాలా లేదా అంత కంటే ఎక్కువ లేదా తక్కువ కావాలా? ఎందుకంటే తపస్యా సంవత్సరం ప్రారంభించారు మరియు సమాప్తి అయిపోయే సమయం కూడా వచ్చింది. కానీ ప్రారంభించినప్పుడు అందరు ఏ సంకల్పం చేసారు? సంపన్నంగా అయిపోతాము అనే అనుకున్నారు కదా! సంవత్సరం అయితే సంపన్నం అయిపోయింది కానీ మీరు సంపన్నం అయిపోయారా లేదా అవ్వాలా? మరో సంవత్సరం కావాలా? ఇతరులకు శపథం చేస్తారు కదా – సెకనులో ముక్తి – జీవన్ముక్తి యొక్క వారసత్వం తీసుకోండి అని. లేదా 25 సంవత్సరాలలో తీసుకోండి అంటున్నారా? 12 నెలలలో ఎన్ని సెకనులు, ఎన్ని రోజులు అయిపోయాయి? అందరు సంపన్నంగా అవ్వాలా లేక ఇంకా సమయం కావాలా? ఫలితం ఏమిటి? ఎన్ని సంవత్సరాలు కావాలో చెప్పండి. మరో సంవత్సరం సమాప్తి అయిపోయిన తర్వాత మరలా సమయం కావాలి అని పాటలు పాడకండి. ఈ కావాలి, కావాలి అనే పాట ఎంత సమయం పాడతారు? పాటకి కూడా 3 నిమిషాలు లేదా 5 నిమిషాలు సమయం ఉంటుంది కదా! తపస్యా సంవత్సరంలో ధృడసంకల్పం చేసారా లేదా కేవలం సంకల్పం చేసారా? ధృడతకు గుర్తు – సఫలత. ఈ సంవత్సరం ఇంకా శక్తిశాలి తపస్సు చేయాలి కదా! లేక సేవ చేయాలా? రెండూ చేయలేరా? మీకు కర్మయోగి అనే బిరుదు లేదా కేవలం యోగి అనే ఉందా? ఇలా చూస్తే సేవ అని దేనిని అంటారంటే – దానిలో స్వయం మరియు సర్వుల సేవ ఇమిడి ఉండాలి. ఇతరుల సేవ చేస్తూ స్వ సేవలో సోమరిగా అయిపోతే దానిని యదార్ధసేవ అని అనరు. సేవ యొక్క పరిభాషయే – సేవ ద్వారా మేవా(ఫలం) లభిస్తుంది. సేవ అనగా మేవా అంటే ప్రత్యక్షఫలం. సేవ చేయండి మరియు ఫలం తినండి. ఒకవేళ స్వయంలో సోమరిగా అయిపోతే ఆ సేవ శ్రమగా, ఖర్చుగా, అలసటగా అనిపిస్తుంది కానీ ప్రత్యక్షఫలంగా సఫలత రాదు. మొదట స్వయం యొక్క సఫలత, వెనువెంట ఇతరులకు కూడా సఫలత అనుభవం అవ్వాలి. వెనువెంట ఉండాలి. స్వయానికి ఉండి ఇతరులకు కాకపోతే అది కూడా యధార్ధ సేవ కాదు, ఇతరులకు ఉండి స్వయానికి లేకపోయినా యదార్ధ సేవ కాదు. సేవలో సేవ మరియు స్మృతి రెండూ వెనువెంట ఎందుకు ఉండటంలేదు? దానికి కారణం ఏమిటి? ఒకటి చూస్తే రెండవది బలహీనం అయిపోతుంది, రెండవదానిని చూస్తే మొదటిది బలహీనం అయిపోతుంది – దీనికి కారణం ఏమిటి? కారణమేమిటంటే సేవ యొక్క ప్లాన్స్ చాలా బాగా తయారుచేస్తున్నారు కానీ స్వచ్ఛమైన బుద్ధితో ప్లాన్ తయారు చేయటంలేదు. స్వచ్ఛమైన బుద్ధి అంటే సేవ చేస్తున్నప్పుడు నిమిత్తభావం మరియు నిర్మాన భావం తప్ప మరే ఇతర విషయం బుద్ధిని టచ్ చేయకూడదు. నిర్మాణం చేస్తూ నిర్మానస్థితి తక్కువగా ఉంటుంది అందువలన నిర్మాణకార్యం ఎంత సఫలం చేయాలను కుంటున్నారో అంత సఫలం అవ్వటంలేదు. శుభభావన లేదా శుభకామనకు బీజం – నిమిత్తభావం మరియు నిర్మాన భావం. హద్దు యొక్క గౌరవం కోరుకూడదు నిర్మానంగా ఉండాలి. అందువలన సేవాప్లాన్స్ తయారుచేసేటప్పుడు

Created by Universal Document Converter

స్వచ్ఛమైన బుద్ధి కలిగి ఉండటం చాలా అవసరం. ఒకవేళ స్వచ్ఛమైన బుద్ధికి బదులు బుద్ధిలో వేరే అయదార్ధభావం యొక్క కలిస్తే ఏ సేవాపద్ధతులైతే తయారుచేస్తున్నారో వాటిలో రత్నాలతో పాటు రాళ్ళు కూడా జోడించబడతాయి. రత్నాలు మరియు రాళ్ళు కలిసిపోతాయి. నవరత్నాలు జోడిస్తే ఒక రాడు కలిసిపోతుంది. ఏ వస్తువులో అయినా తొమ్మిది స్వచ్ఛమైనవి ఉండి ఒకటి కృత్రిమమైనది ఉంటే దాని విలువ ఎలా ఉంటుంది? తీసుకునేవారికి ఈ తొమ్మిదీ కూడా స్వచ్ఛమైనవేనా లేదా కల్తీవా? అనే సంకల్పం నడుస్తుంది. అందువలన సేవా పద్ధతులతో పాటు స్వచ్ఛబుద్ధి యొక్క ధ్యాస కూడా మొదట పెట్టుకోండి. ఒకవేళ స్వచ్ఛమైన బుద్ధి ఉండి సేవాపద్ధతులు పెద్దగా వేయలేకపోయినా కానీ బుద్ధి యొక్క స్వచ్ఛత ఉన్నవారికి నష్టం ఉండదు, బరువు ఉండదు. సేవ యొక్క లాభం తక్కువగా ఉంటుంది కానీ నష్టం రాదు కదా! కల్తీబుద్ధి వలనే నష్టం వస్తుంది. అందువలన ఈ సంవత్సరం కూడా తపస్సు చేస్తారా? సేవలో అయితే అంటున్నారు క్రిందికి వచ్చేస్తున్నాము అని కనుక ఏం చేస్తారు? కేవలం తపస్సే చేస్తారా? ఎప్పుడైతే స్వయం సంపన్నంగా అవుతారో అప్పుడు విశ్వపరివర్తనా కార్యం కూడా సంపన్నం అవుతుంది. మీ అందరి సంపన్నత యొక్క లోపం కారణంగానే విశ్వపరివర్తనాకార్యం సంపన్నమవ్వటం ఆగి ఉంది. ప్రకృతి దాసీ అయ్యి మీ సేవ కోసం ఎదురు చూస్తుంది – బ్రాహ్మణాత్మలు; బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా, ఫరిస్తా నుండి దేవతగా అయిపోతే మనస్సుతో లేదా ప్రాణప్రదంగా, దయ లేదా ప్రేమతో నేను సేవ చేయాలి అని. ఎందుకంటే ఫరిస్తాగా కాకుండా దేవతగా కాలేరు. బ్రాహ్మణుల నుండి ఫరిస్తాగా అవ్వవలసిందే. ఫరిస్తా అంటే వారికి పాతప్రపంచం, పాతసంస్కారాలు, పాతదేహం యొక్క ఏ ఆకర్షణ యొక్క బంధన ఉండదు. మూడింటిలో పాస్ అవ్వాలి. మూడింటి నుండి ముక్తి అవ్వాలి. మామూలుగా డ్రామాలో కూడా మొదట ముక్తి యొక్క వారసత్వం ఆ తర్వాత జీవన్ముక్తి యొక్క వారసత్వం. వయా ముక్తిధామం వెళ్ళకుండా మీరు జీవన్ముక్తిలోకి వెళ్ళలేరు. కనుక ఫరిస్తా అంటే ముక్తి మరియు ముక్తి ఫరిస్తా నుండి జీవన్ముక్తి దేవతగా అవుతారు. ఫరిస్తాగా ఎంత శాతం అయ్యారు? లేక బ్రాహ్మణులుగా అవ్వటంలోనే సంతోషపడిపోతున్నారా? ఫరిస్తా అవ్వటం అంటే అవ్యక్త ఫరిస్తాస్వరూపం అయిన బ్రహ్మాబాబాపై ప్రేమ ఉన్నట్లు. ఎవరికి ఫరిస్తాస్థితిపై ప్రేమ ఉండదో వారికి నాపై ప్రేమ ఉంది అని బ్రహ్మాబాబా ఒప్పుకోరు. ప్రేమ అంటేనే సమానంగా అవ్వటం అని అర్ధం. బ్రహ్మాబాబా ఫరిస్తా కదా! ఫరిస్తాగా అయ్యి మిమ్మలందరినీ ఫరిస్తాగా చేయడానికే ఫరిస్తాల ప్రపంచంలో ఆగి ఉన్నారు. బాబాపై చాలా ప్రేమ ఉంది, ఆ ప్రేమను ఎలా వర్ణించము అని కేవలం నోటితో అనకండి. కేవలం చెప్పటం ద్వారా బ్రహ్మాబాబా సంతోషపడరు, తయారవ్వటం ద్వారా సంతోషపడతారు. చెప్పేవారు భక్తులు, అలాంటి వారు చాలా మంది ఉన్నారు. ఎంతో ప్రేమతో పాటలు పాడతారు! ఎంత ప్రేమగా పాటలు పాడతారంటే అనేకులను నవ్విస్తారు మరియు ఏడిపిస్తారు కూడా! వారందరు చెప్పేవారు కానీ మీరు తయారయ్యేవారు. ఒకవేళ కేవలం చెప్పూనే ఉండిపోతే భక్తి యొక్క అంశం ఉండిపోయింది అనుకోండి. జ్ఞానిఆత్మ, యోగి ఆత్మ అనరు భక్తి యోగి ఆత్మ అని అంటారు. కనుక ఇప్పుడేమి చేస్తారు? ఏమైనా నవీనత చూపిస్తారా లేదా ఈ సంవత్సరం చేసిందే చేస్తారా? బాప్‌దాదా చేసేవారిని, తయారయ్యేవారినే కలుసుకుంటారు, చెప్పేవారిని కాదు; అటువంటి సమయం కూడా వస్తుంది. ఇప్పుడైతే అందరినీ అనుమతిస్తున్నారు భావన ఉన్నవారు కూడా రండి, జ్ఞాని, యోగిఆత్మలు కూడా రండి అని

Created by Universal Document Converter

అంటున్నారు. కానీ సమయం పరివర్తన కానున్నది. అందువలన మీపై మరింత పదిరెట్లు అండర్‌లైన్ చేసుకుని పరివర్తనయై చూపించండి. ఆ తర్వాత ఇలా ఎలా జరుగుతుంది, ఇలా ఎందుకు చేసారు అని బాప్‌దాదాని నిందించకండి. మీరు పురుషార్ధంలో కఠినం కాకపోతే బాబా కఠినంగా అవ్వవలసి ఉంటుంది. ఇప్పుడైతే తండ్రి యొక్క ప్రేమ స్వరూపంతో నడుస్తున్నారు మరియు పాలింపబడుతున్నారు కానీ ఆ తర్వాత ధర్మరాజు రూపం కాదు కానీ సద్గురువు యొక్క రూపంలో ఉంటారు. సద్గురువు యొక్క ఆజ్ఞను శిరసా వహించాలి అని మహిమ చేస్తారు. ఇప్పుడైతే బాప్‌దాదా మధురమైన పిల్లలూ! ప్రియమైన పిల్లలూ! అంటూ నడిపిస్తున్నారు. ఒకవేళ మీకు ప్రేమ ఉండి, బాబాని కలుసుకోవాలనే దప్పిక ఉంటే సమానంగా అయ్యి కలుసుకోండి. మహా తేడాతో కలుసుకోకండి. సమానంగా అయ్యి కలుసుకోవటంలో చాలా మజా ఉంటుంది. ఆ మజాయే వేరు. మంచిది, బాబాని కలుసుకున్నాం, దృష్టి తీసుకున్నాం, తిరిగి అక్కడికి వెళ్ళిన తర్వాత బలహీనత వచ్చేసింది, శక్తి లభించింది మరియు కార్యంలో ఉపయోగించాము, ఒకటి, రెండుసార్లు విజయీ అయ్యాము మరలా బలహీనం అయిపోయాము అనటం అంటే ఇది మీ విధానం ప్రకారం కలుసుకోవటం. కానీ యదార్ధప్రేమ, యదార్ధకలయిక దీని కంటే చాలా ఉన్నతమైనది. చాలా చాలా ప్రియమైనది దానిని అనుభవం చేసుకోండి. అర్ధమైందా!

సద్గురువు యొక్క ఆజ్ఞను పాటించకపోతే సద్గురువు సద్గురువే కదా! తండ్రి ముందు అయితే పిల్లల ఒయ్యారము, ప్రేమ నడుస్తాయి. ఒకవేళ బాబాపై సత్యమైన ప్రేమ ఉంటే ఈ సంవత్సరం ఫరిస్తాగా తయారై చూపించండి. ఇప్పుడు ఇంతమంది కలుసుకునేటందుకు వచ్చారు చాలా మంచిది, కానీ ఇంకా చాలా మంచిగా చేయాలి. ప్రేమించడం మరియు ప్రేమను నిలుపుకోవటంలో తేడా ఉంది. అందరూ ప్రేమించేవారే, ప్రేమ లేకపోతే ఇంతమంది ఎందుకు వస్తారు! కానీ ప్రేమించడం మరియు నిలుపుకోవటంలో తేడా వస్తుంది. ప్రేమించేవారు అనేకమంది ఉంటారు మరియు నిలుపుకునేవారు ఎంతమంది ఉంటారు! మీరు నిలుపుకునేవారేనా? నిలుపుకునేవారు కావాలి కావాలి అని అనరు. ప్రత్యక్షస్థితి ఉండాలి, కేవలం నోటితో చెప్పటం కాదు. చెప్పాను కదా – తపస్సు యొక్క చార్ట్‌లో కూడా స్వయానికి స్వయం మార్కులు ఇచ్చుకునేవారు, సర్టిఫికెట్ ఇచ్చుకునేవారు అయితే చాలామంది ఉన్నారు కానీ సర్వుల సంతుష్టత అనే సర్టిఫికెట్ ఎవరో కొద్దిమందికే లభిస్తుంది. చార్ట్ పెట్టుకునేవారు కూడా చాలామంది ఉన్నారు. తమకు తాము మంచి సర్టిఫికెట్ ఇచ్చుకునే వారు కూడా చాలామంది ఉన్నారు. చాలా మంది కాదు కానీ కొద్దిమంది ఉన్నారు. రెండవనెంబర్ వారు ఎక్కువగా ఉన్నారు. అవును వీరు నెంబర్‌వన్ అని అందరి నోటి నుండి రావాలి. అందరి మనస్సుల నుండి ఆశీర్వాదాల సర్టిఫికెట్ లభించాలి అటువంటి వారే నెంబర్‌వన్.

కొంతమంది పిల్లలు అంటున్నారు – మేమైతే మంచిగానే ఉన్నాము, కానీ కొంతమందితో మాకు ఏదో కఠినఖాతా ఉంది అందువలన వారిని సంతుష్టం చేసినా కానీ వారు సంతుష్టం అవ్వటంలేదు అని. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – ఒకవేళ అలా కఠిన కర్మలఖాతా ఏదైనా ఉన్నా కానీ తక్కువలో తక్కువ 95% సర్టిఫికెట్ తీసుకోవాలి. 5% కఠిన కర్మలఖాతా ఉన్నా క్షమిస్తారు. కానీ 95% మంది మనస్సుతో ఆశీర్వాదాలు ఇవ్వాలి. అందరితో సంతుష్టంగా ఎవరున్నారు? అలాంటి వారు ఒకరు కూడా కనిపించడంలేదు అని కొందరు అంటున్నారు.

Created by Universal Document Converter

పెద్దవారి గురించి కూడా ఆలోచిస్తున్నారు - వీరితోనే కోపగించుకుంటుంటే ఇక మాతో కోపగించుకోవటం గొప్పవిషయమా అంటున్నారు. కానీ 95% మనస్సుతో రాజీ అవ్వాలి. పెద్దవారి విషయం వేరు. పెద్దవారు న్యాయమూర్తిగా అవ్వవలసి ఉంటుంది. ఇద్దరిలో ఒకరి విషయాన్ని అవును అని అంటే వారు అంటారు చాలామంచివారు అని; కాదు అని అన్నవారు వీరు కూడా మంచివారు కాదు అంటారు. న్యాయమూర్తి ఒకరిదే అవును అంటారా లేదా ఇద్దరిదీ అంటారా? కనుక ఆ విషయాలు వేరు. కానీ వారికి లభించే మనస్పూర్వక తపస్సు, మనస్పూర్వక ప్రేమ, నిమిత్తభావం, శుభభావం అనే సర్టిఫికెట్‌లను ఎదురుగా చూడండి. పెద్దవారితో కూడా సంతుష్టంగా లేరు కనుక మేము పాస్ అయిపోతాం అని అనుకోకండి, ఈ విషయంలో వారిని అనుసరించకండి. ఒకవేళ 95%మంది సంతుష్టంగా ఉంటే నెంబర్ లభిస్తుంది. అర్థమైందా! మంచిది.

**నలువైపుల ఉన్న ఆదిపిత యొక్క ఆదిరచన, డైరెక్ట్ రచన, శ్రేష్టాత్మలకు, అనేక జన్మలు జీవన్ముక్తి వారసత్వాన్ని పొందే ఆత్మలందరికీ, బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవతగా అయ్యే అధికారి ఆత్మలందరికీ, సదా స్వచ్ఛమైన బుద్ధితో సేవాప్లాన్స్‌లో సఫలత పొందే ఆత్మలకు, బాబాతో సత్యమైనస్నేహం, సత్యమైనప్రేమ నిలుపుకునే సమీప ఆత్మలందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రాహ్మణుల యొక్క రెండు గుర్తులు – నిశ్చయం మరియు విజయం .... 15-4-92

### అవ్యక్త బాప్‌దాదా నిశ్చయబుద్ధి శ్రేష్టాత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న బ్రాహ్మణపిల్లల యొక్క రెండు గుర్తులను విశేషంగా చూస్తున్నారు. బ్రాహ్మణులు అంటే నిశ్చయబుద్ధి మరియు నిశ్చయబుద్ధి అంటే విజయీ. కనుక ప్రతి ఒక బ్రాహ్మణాత్మ నిశ్చయబుద్ధిగా ఎంత వరకు అయ్యారు మరియు విజయీగా ఎంత వరకు అయ్యారు! ఎందుకంటే బ్రాహ్మణజీవితానికి పునాది - నిశ్చయం మరియు నిశ్చయానికి రుజువు - విజయం. నిశ్చయం మరియు విజయం రెండింటి శాతం ఒకేవిధంగా ఉందా లేదా తేడాగా ఉందా? ఫలితం ఏమి చూసి ఉంటారు? అందరిలో నిశ్చయం యొక్క శాతం ఎక్కువగా ఉంది మరియు విజయం యొక్క శాతం నిశ్చయం కంటే తక్కువగా అనుభవం చేసుకుంటున్నారు. ఎప్పుడైనా ఎవరినైనా - నిశ్చయం ఎంత ఉంది? అని అడిగితే 100% ఉంది అంటారు కానీ నిశ్చయానికి గుర్తు విజయం ఎంత ఉంది? అంటే దానిలో 100% ఉంది అంటారా? నిశ్చయబుద్ధి విజయంతి! ఇది మీ స్లోగన్. మరలా నిశ్చయం మరియు విజయంలో తేడా ఎందుకు? నిశ్చయం మరియు విజయం రెండు గుర్తులు సమానంగా ఉండాలి కదా? కానీ తేడా ఎందుకు వస్తుంది? దీనికి కారణం ఏమిటి? ఏదైనా పునాదిని గట్టిగా చేసేటప్పుడు ఆ స్థానాన్ని ధ్యాసతో నలువైపుల గట్టిగా చేస్తారు. ఒకవేళ నలుమూలల్లో ఒక మూల ... గట్టిగా

Created by Universal Document Converter

ఉంటుందా లేదా కదులుతూ ఉంటుందా? అలాగే నిశ్చయం యొక్క పునాది నలువైపుల అంటే విశేషంగా నాలుగు విషయాలలో సంపూర్ణ నిశ్చయం ఉండాలి. ఆ నాలుగు విషయాలు ఇదివరకు కూడా చెప్పాను.

1. బాబాపై సంపూర్ణనిశ్చయం. బాబా ఎవరు, ఎలాంటివారో మరియు ఏ శ్రీమతాన్ని ఎలా ఇచ్చారు, ఆ విధిపూర్వకంగా యదార్ధంగా తెలుసుకోవాలి, అంగీకరించాలి మరియు నడవాలి.

2. మీ శ్రేష్టస్వమాన సంపన్న శ్రేష్ట భాగ్యవాన్ ఆత్మ యొక్క స్వరూపాన్ని తెలుసుకోవాలి, అంగీకరించాలి మరియు నడవాలి.

3. మీ శ్రేష్టబ్రాహ్మణ పరివారాన్ని యదార్ధ విధితో ఎవరు, ఎలా ఉన్నారో ఆవిధంగా తెలుసుకోవాలి, అంగీకరించాలి మరియు నడవాలి.

4. కల్పమంతటిలో ఈ శ్రేష్ట పురుషోత్తమయుగం లేదా సమయాన్ని ఆ గొప్పతనంతోనే తెలుసుకోవాలి, అంగీకరించాలి మరియు నడవాలి. ఈ నాలుగు విషయాలలో ఎవరైతే స్థిరమైన నిశ్చయబుద్ధిగా ఉంటారో మరియు నాల్గింటిలో సంపన్నశాతం ఉంటే వారిని సంపూర్ణ యదార్ధ నిశ్చయబుద్ధి అని అంటారు.

ఈ నాలుగూ నిశ్చయం అనే పునాదికి స్థంబాలు. కేవలం ఒక బాబాపై నిశ్చయం ఉండి మిగిలిన మూడు విషయాలలో ఏ స్థంభం అయినా బలహీనంగా ఉంటే, సదా గట్టిగా లేకుండా అప్పుడప్పుడు కదులుతూ, అప్పుడప్పుడు స్థిరంగా ఉంటే ఆ కదలిక ఓడిస్తుంది, విజయీగా చేయదు. ఏదైనా కదలిక ఉంటే అది బలహీనం చేసేస్తుంది మరియు బలహీనలు సదా విజయీగా అవ్వలేరు. అందువలనే నిశ్చయం మరియు విజయంలో తేడా వచ్చేస్తుంది. బాప్‌దాదా ఎదురుగా చాలామంది పిల్లలు భోళాగా ఆత్మికసంభాషణ చేస్తున్నారు - బాబా మేము నీవాళ్ళము, నీవు మావాడివి అనే నిశ్చయం అయితే మాకు పూర్తిగా, పక్కాగా ఉంది, దీనిలో 100% ఏమిటి 500% నిశ్చయం ఉంది. కానీ అలజడి కూడా ఉంది. మరలా బ్రతిమాలుతున్నట్లు అంటారు - నీవు మావాడివే కదా అని పక్కా చేయిస్తారు. చాలా అమాయక విషయాలు మాట్లాడతారు - నేను ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నీ వాడిని లేదా నీ దానిని అని. అప్పుడు బాబా కూడా అంటారు - మీరు ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నావారు అని. కానీ బాబా ఎవరో, ఎలాంటివారో ఆవిధంగా మీవాడు. అమాయకంగా అవ్వటం మంచిదే, మనస్సుతో అమాయకంగా అవ్వండి కానీ విషయాలలో మరియు కర్మలో అమాయకంగా అవ్వకండి. మనస్సుతో భోళాగా ఉండేవారు భోళానాధుడైన బాబాకి ఇష్టం. విషయాలలో అమాయకంగా అయితే స్వయం కూడా మోసపోతారు, ఇతరులను కూడా మోసం చేస్తారు. కర్మలో అమాయకులు అయితే స్వయానికి స్వయం నష్టపోతారు మరియు సేవలో కూడా నష్టం తీసుకువస్తారు.అందువలన మనస్సుతో అమాయకంగా అవ్వండి, పూర్తిగా సాధువుగా అంటే అమాయకంగా అయిపోండి. సాధువు అంటే మహాన్‌ఆత్మ. కానీ విషయాలలో మాత్రం త్రికాలదర్శి అయ్యి విషయాలు వినండి మరియు మాట్లాడండి. కర్మలో ప్రతి కర్మ యొక్క పరిణామాన్ని జ్ఞానసాగరులై తెలుసుకోండి మరియు ఆ తర్వాత చేయండి. జరగకూడదు అనుకున్నాను కానీ జరిగిపోయింది, మాట్లాడాలనుకోలేదు కానీ మాట్లాడేసాను అని అనకూడదు. దీని ద్వారా ఏమి రుజువు అవుతుందంటే కర్మ యొక్క పరిణామాన్ని తెలుసుకోకుండా అమాయకంగా కర్మ చేసేస్తున్నాడు అని. మేము అమాయకులం అయినామనే

Created by Universal Document Converter

ఇలా అవుతుంది అని చెప్తూ మిమ్మల్ని మీరు తప్పించుకోకూడదు. మనస్సుతో అమాయకులు అయినవారు అందరికీ ప్రియంగా ఉంటారు. దేనిలో అమాయకులు అవ్వాలో అర్ధమైందా? నిశ్చయం మరియు విజయం సమానంగా చేసుకునే విధి ఏమయ్యింది? నలువైపుల, నాలుగు విషయాలలో నిశ్చయం యొక్క శాతం సమానంగా ఉండాలి. కొంతమంది పిల్లలు ఇంకేమంటున్నారంటే – బాబా మీపై అయితే నిశ్చయం ఉంది కానీ మాపై మాకు అంత నిశ్చయం లేదు అని. అప్పుడప్పుడు ఉంటుంది, అప్పుడప్పుడు స్వయంపై నిశ్చయం తగ్గిపోతుంది అని. అటువంటి వారి భాష ఏవిధంగా ఉంటుంది? తెలియదు, తెలియదు, తెలియదు...అని ఒకే పాట పాడతారు. ఇలా ఎందుకు అవుతుందో తెలియటంలేదు, నాకు భాగ్యం ఉందో, లేదో తెలియటం లేదు, బాబా సహాయం లభిస్తుందో, లేదో తెలియదు, సఫలత లభిస్తుందో, లేదో తెలియటం లేదు అని అంటూంటారు. మాస్టర్‌సర్వశక్తివంతులైన మీకు ఈ నిశ్చయంలో లోపం ఉంది కనుకే తెలియదు, తెలియదు అనే పాట పాడుతున్నారు. ఇక మూడవవారు ఏమంటున్నారు? బాబా మేమైతే నిన్ను చూసి వ్యాపారం చేసాము, మేము నీ వాళ్ళము, నీవు మావాడివి. ఈ బ్రాహ్మణ పరివారంతో మేము వ్యాపారం చేయలేదు అంటారు. బ్రాహ్మణపరివారంలో గొడవలు ఉన్నాయి, నీవు మంచివాడవు అంటారు. బ్రాహ్మణపరివారంతో నడవటం కష్టం, నీ ఒక్కడితో నడవటం సహజం అంటున్నారు. అప్పుడు బాప్‌దాదా ఏమంటారు? బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. అటువంటి పిల్లలను బాబా ఒక ప్రశ్న అడుగుతున్నారు; ఎందుకంటే అటువంటి ఆత్మలు ప్రసన్నచిత్తంగా ఉండరు, చాలా ప్రశ్నలు అడుగుతారు. ఇది ఇలా ఎందుకు, ఇలా కూడా జరుగుతుందా అని అడుగుతుంటారు. ప్రసన్నచిత్ ఆత్మలు కాదు, ప్రశ్నచిత్‌లుగా ఉంటారు. కనుక బాప్‌దాదా కూడా వారిని ప్రశ్నిస్తున్నారు – ఆత్మలైన మీరు ముక్తిధామంలో ఉండిపోయేవారా లేదా జీవన్ముక్తిలోకి వచ్చేవారా? ముక్తిలో ఉండాలి మరలా జీవన్ముక్తిలోకి రావాలి కదా! జీవన్ముక్తిలో కేవలం బ్రహ్మాబాబాయే ఉంటారా, రాజధాని అంతా ఉంటుందా? కేవలం బ్రహ్మా మరియు సరస్వతి అంటే రాజారాణిగా ఉంటారా? జీవన్ముక్తి యొక్క వారసత్వం పొందాలి కదా! ఆదిసనాతన ధర్మం మరియు ఇతర ధర్మాలకు చాలా తేడా ఉంది అని మీరు శపథం చేస్తారు కదా! వారు కేవలం ధర్మాన్ని మాత్రమే స్థాపన చేస్తారు కానీ మీరు ధర్మం మరియు రాజ్యం రెండింటిని స్థాపిస్తున్నారు. ఇది పక్కాయే కదా! ధర్మస్థాపన మరియు రాజ్యస్థాపన రెండూ చేస్తున్నారు కదా! మరయితే రాజ్యంలో ఏమి ఉంటుంది? కేవలం రాజు – రాణి మరియు వారికి ఒక అబ్బాయి లేదా అమ్మాయి ఉంటారు అంతేనా? రాజ్యం అంటే అలా ఉంటుందా? కనుక మేము రాజధానిలోకి రావాలి అనేది గుర్తుంచుకోండి. రాజధానిలోకి రావటం అంటే బ్రాహ్మణపరివారంతో సంతుష్టంగా ఉండటం మరియు సంతుష్టం చేయటం, శ్రేష్ఠ సంబంధంలోకి రావటం. ఇప్పుడు బాప్‌దాదా అందరినీ అడుగుతున్నారు – మీరు మాలలోకి రావాలనుకుంటున్నారా? లేదా మాల వెలుపల ఉన్నా మంచిదే, పర్వాలేదు అంటారా! మాలలోకి రావాలి. 108 లోకి వచ్చినా లేదా 16000లోకి వచ్చినా రావటం అయితే రావాలి కదా, లేక రారా? (రావాలి) మరయితే ఇప్పుడు బ్రాహ్మణపరివారంతో ఎందుకు భయపడుతున్నారు? ఏదైనా విషయం జరిగితే బాబా నావాడు, అక్కయ్యలు ఏమి చేస్తారు? అన్నయ్యలు ఏమి చేస్తారు? అక్కయ్యలు, అన్నయ్యలతో మేము ప్రతిజ్ఞ చేయలేదు అంటారు కానీ బ్రాహ్మణజీవితం అంటే శుద్ధసంబంధం యొక్క జీవితం, మాల యొక్క జీవితం. మాల యొక్క అర్ధమే సంఘటన.

Created by Universal Document Converter

బ్రాహ్మణపరివారం యొక్క నిశ్చయంలో ఒకవేళ ఏదైనా సంశయం వస్తే, వ్యర్ధసంకల్పం వస్తే అది నిశ్చయాన్ని కదిపేస్తుంది, అలజడిలోకి తీసుకువస్తుంది. బాబా మంచివారు, జ్ఞానం మంచిది, కానీ ఈ దాదీలు మంచివారు కాదు, టీచర్స్ మంచివారు కాదు, పరివారం మంచివారు కాదు...ఇవి నిశ్చయబుద్ధి ఆత్మల మాటలా? ఆ సమయంలో నిశ్చయబుద్ధి అనాలా లేక సంకల్పబుద్ధి అనాలా? వ్యర్ధసంకల్పాలు బుద్ధిని ప్రసన్నచిత్తంగా ఉండనివ్వవు. నిశ్చయం యొక్క విశేషత ఏమిటో అర్ధమైందా? నాల్గవవారు ఏమి ఆత్మికసంభాషణ చేస్తున్నారు? వారు అంటున్నారు – సమయం శ్రేష్ఠం, పురుషోత్తమయుగం, ఆత్మ,పరమాత్మల మిలనం యొక్క యుగం అని అన్నీ అంగీకరిస్తూ మరలా ఏమంటారు? ఇప్పుడింకా కొద్ది సమయమైతే ఉంది, ఇంతలో వినాశనం అవ్వదు, వినాశనం అవుతుంది అని స్థాపనా సమయం నుండి చెప్తున్నారు వినాశనం అయిపోతుంది, మరలా దీపావళి రాదు అని అన్నారు ఇలా స్థాపనాసమయం నుండి వినాశన విషయాలు చెప్తున్నారు, వినాశనం, వినాశనం అంటూ ఎన్ని సంవత్సరాలు గడిచిపోయాయి! ఇప్పుడిక వినాశనం ఎప్పుడవుతుందో తెలియదు అని సోమరితనం, నిర్లక్ష్యం, బలహీనపురుషార్ధం అనే డన్‌లప్ పరుపుపై విశ్రాంతి తీసుకోవచ్చు, సమయానికి సరిపోతాము అంటున్నారు. సమయానికి మేము ముందు నెంబర్ తీసుకుంటాము చూస్తూ ఉండు అని బాబాకి కూడా పక్కాగా చెప్తున్నారు. కానీ బాప్‌దాదా అటువంటి పిల్లలకు సదా హెచ్చరిస్తున్నారు – సమయానికి మేల్కొని, సమయానుసారం పరివర్తన అయితే అదేమీ గొప్ప విషయం కాదు; సమయానికి ముందే పరివర్తన చేసుకుంటే మీ పురుషార్ధంలో ఇప్పుడు చేసిన పురుషార్ధం యొక్క మార్కులు జమ అవుతాయి; ఒకవేళ సమయానుసారం చేస్తే సమయానికి మార్కులు వస్తాయి కానీ మీకు రావు. మొత్తానికి ఫలితం ఏమి వస్తుందంటే సోమరితనం, నిర్లక్ష్యం కారణంగా మోసపోతారు. ఇది కూడా కుంభకర్ణ నిద్ర యొక్క అంశం. పెద్ద కుంభకర్ణులు కాదు, చిన్నవారు. కుంభకర్ణునికి ఏమి జరిగింది? తనని తాను రక్షించుకోగలిగాడా? రక్షించుకోలేకపోయాడు కదా! అలాగే అంతిమసమయంలో కూడా మిమ్మల్ని మీరు పూర్తిపాస్ అయ్యే యోగ్యంగా చేసుకోలేరు. అర్ధమైందా! ఒకొక్కసారి ఒక్కోవిధమైన ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. అప్పుడప్పుడు చాలా ధైర్యంతో ఆత్మికసంభాషణ చేస్తున్నారు, అప్పుడప్పుడు తుంటరితనంతో కూడా చేస్తున్నారు మరియు అప్పుడప్పుడు గొడవ కూడా పెడుతున్నారు.

ఈరోజుతో ఈ సీజన్ సంపన్నం. సమాప్తి అనరు, సంపన్నం అవుతూ ఉంది. అందువలనే ఫలితం చెప్తున్నాను. ఇప్పుడేమి చేయాలి? నిశ్చయం యొక్క పునాది నలువైపుల గట్టిగా ఉందా లేదా ఏదోక విషయంలో గట్టిగా ఉండానికి బదులు విషయాల కారణంగా బలహీనం అవుతుందా అనేది పరిశీలించుకోండి. ఇప్పుడు మరలా తపస్సు చేయాలి కదా! ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – ప్రేమకు రుజువు ఇవ్వాలి మరియు ప్రేమకు రుజువు – సమానంగా అవ్వటం. మరో విషయం ఏమి చేయాలి? ఈ సంవత్సరం హోమ్‌వర్క్ ఇస్తున్నాను. ఒక పని ఏమిటో విన్నారు. రెండవ విషయం – నలువైపుల మీ పునాదిని గట్టిగా చేసుకోండి. ఒక విషయంలో కూడా బలహీనంగా ఉండకూడదు అప్పుడే మాలలో మణి అయ్యి పూజ్యాత్మ లేదా రాజ్యాధికారి ఆత్మగా అవుతారు. ఎందుకంటే బ్రాహ్మణుల నుండి దేవతగా అవ్వాలి. బ్రాహ్మణులుగా కాకుండా దేవతగా కాలేరు. బ్రాహ్మణులతో సంబంధం నిలుపుకోవటం అంటే దైవీరాజ్యాధికారిగా అవ్వటం. కనుక పరివారంతో సంబంధం నిలుపుకోవలసి ఉంటుంది. అలజడిని సమాప్తి చేయవలసి

Created by Universal Document Converter

ఉంటుంది. అప్పుడు నిశ్చయం మరియు విజయం రెండూ సమానం అయిపోతాయి. తేడాను తొలగించే మహామంత్రం ఇదే. నలువైపుల గట్టిగా ఉన్నారు కదా! నాలుగు నిశ్చయాల శాతాన్ని సమానంగా చేసుకోవాలి. అర్థమైందా! హోమ్‌వర్క్ ఏమిటో తెలిసింది కదా! మంచి విద్యార్థులు కదా లేదా మీ సెంటర్ అనే ఇంటికి, కుటుంబం అనే ఇంటికి వెళ్ళిన తర్వాత ఇంటిలోనే హోమ్‌వర్క్ పెట్టేసి వచ్చాం అంటారా! అనరు కదా! తెలివైనవిద్యార్థికి గుర్తు ఏమిటి? హోమ్‌వర్క్‌లో కూడా నెంబర్‌వన్‌గా మరియు ప్రత్యక్ష చదువులో కూడా నెంబర్‌వన్‌గా ఉంటారు. ఎందుకంటే మార్కులు జమ అవుతాయి. మంచిది, ఏమి ఫలితం చూసారు? వర్తమాన సమయంలో పిల్లల యొక్క రెండు రకాల తెలివిని చూసారు. మీ తెలివి మీకు తెలిసే ఉంటుంది కదా? మొదటి తెలివి ఏమి చూశారు? స్వయాన్ని చూసుకోవటం మరియు ఇతరులను చూడటం. స్వదర్శనచక్రధారిగా అవ్వటం లేదా పరదర్శనచక్రధారిగా అవ్వటం. రెండు విషయాలు కదా!

ఎక్కువమంది ఏ విషయంలో తెలివిగా ఉన్నారు? బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - కొంతమంది పిల్లలకు దగ్గరదృష్టి చాలా తీవ్రం అవుతూ ఉంది; మరికొంతమంది పిల్లలకు దూరదృష్టి ఎక్కువ అవుతూ ఉంది. కానీ ఎక్కువమందికి మాత్రం దూరదృష్టి ఎక్కువగా ఉంది మరియు దగ్గరదృష్టి బలహీనంగా ఉంది. చూడాలనుకుంటున్నారు కానీ స్పష్టంగా చూడలేకపోతున్నారు మరలా ఏ తెలివి చూపిస్తున్నారు? ఏదైనా విషయం జరిగితే తమనితాము రక్షించుకోవడానికి ఇతరుల విషయాన్ని పెద్దది చేసి స్పష్టంగా చెప్తారు. తమ యొక్క పెద్ద విషయాన్ని చిన్నదిగా చేసుకుంటారు, ఇతరుల చిన్న విషయాన్ని పెద్దది చేస్తారు ఎక్కువమందిలో ఈ తెలివిని చూసారు. రెండవ తెలివి ఏమి చూశారు? ఈరోజుల్లో ఒక విశేష భాషను బాగా ఉపయోగిస్తున్నారు - మేము అసత్యాన్ని చూడలేకపోతున్నాం, వినలేకపోతున్నాం అందువలన అసత్యాన్ని చూసి, అబద్ధాన్ని విని మాలో ఆవేశం వచ్చేస్తుంది అని అంటున్నారు. ఈ భాష సరైనదేనా? వారు అసత్యమే, ఆ అసత్యాన్ని చూసి మీకు ఆవేశం వస్తుంది, ఆ ఆవేశం సత్యమా? అసత్యమా? ఆవేశం కూడా అసత్యమే కదా! మేము ఇది చేసి చూపిస్తాం, అసత్యాన్ని సమాప్తి చేసి చూపిస్తాం అని శపథం చేయటం సరైనదా? సత్యతకు గుర్తు ఏమిటో సదా గుర్తు ఉంచుకోండి. స్వయం సత్యంగా ఉన్నారు మరియు అసత్యాన్ని సమాప్తి చేయాలనుకుంటున్నారు, లక్ష్యం చాలా మంచిది కానీ అసత్యతను సమాప్తి చేసేటందుకు స్వయంలో కూడా సత్యతాశక్తి కావాలి. ఆవేశం అనేది సత్యతకు గుర్తా? సత్యతలో ఆవేశం వస్తుందా? అసత్యాన్ని చూసి నాకు కోపం వస్తుంది అంటే అది సరైనదా? అగ్నిని వెలిగిస్తే సెగ రాదా? సెగ తగలకుండా ఉంటుందా? అదేవిధంగా ఇది అసత్యత యొక్క అగ్ని అని తెలిసి ఉండి, ఆ అగ్ని యొక్క సెగ తగలకుండా మొదట స్వయం జాగ్రత్తగా ఉంటారు కదా! లేక కొంచెం సెగ తగిలి కాలినా కానీ పర్వాలేదా? అందువలన సత్యతకు గుర్తు సభ్యత అని సదా గుర్తు ఉంచుకోండి. మీరు సత్యం మరియు మీలో సత్యతాశక్తి ఉంటే సభ్యతను ఎప్పుడూ వదలరు. సత్యతను రుజువు చేయండి కానీ సభ్యతాపూర్వకంగా. సభ్యతను వదిలేసి అసభ్యతలోకి వచ్చి సత్యాన్ని రుజువు చేయాలనుకుంటే ఆ సత్యం రుజువు అవ్వదు. మీరు సత్యాన్ని రుజువు చేయాలనుకుంటున్నారు కానీ సభ్యతను వదిలేసి సత్యాన్ని రుజువు చేస్తే అది రుజువు కాదు, మొండితనం అవుతుంది. అసభ్యతకు గుర్తు మొండితనం, సభ్యతకు గుర్తు నిర్మానం. సత్యతను రుజువు చేసేవారు సదా స్వయం నిర్మానంగా,

Created by Universal Document Converter

సభ్యతాపూర్వకంగా వ్యవహరిస్తారు. రెండవ తెలివి ఏమిటో అర్థమైందా! ఈవిధమైన తెలివి గల వారిగా కాకూడదు. తెలివిని వదిలి నిర్మానంగా అవ్వండి. పూర్తి నిర్మానంగా. నేను సత్యం, వీరు అసత్యం ఇది నిర్మానత కాదు. ఒకవేళ ఎవరైనా సత్యాన్ని రుజువు చేస్తుంటే దీని వెనుక ఏదో ఉండి ఉంటుంది అని ప్రపంచంలో వారు కూడా అంటూంటారు. కొంతమంది పిల్లల భాష ఏవిధంగా ఉంటుంది అంటే నేను పూర్తిగా సత్యమే మాట్లాడతాను, 100 శాతం సత్యమే చెప్తాను. కానీ సత్యాన్ని రుజువు చేసుకోవలసిన పని లేదు. సత్యం సూర్యుని వంటిది, ఎవరూ దాచలేరు. ఎన్ని గోడలు ఎదురుగా వచ్చినా కానీ సత్యత యొక్క ప్రకాశం ఎప్పుడూ దాగదు. నేను సత్యం అని సత్యమైన వ్యక్తులు ఎప్పుడూ చెప్పరు. మీరు సత్యం అని ఇతరులు అనాలి. నవ్వు వచ్చే మరో విషయం చెప్పనా! వినాలనే ఆసక్తి చాలా ఉంది. కేవలం వినటమే కాదు, చేయాలి కూడా.

బాప్‌దాదాకి ఒక విషయం గురించి చాలా నవ్వు వస్తుంది. వర్తమాన సమయంలో కొంతమంది పిల్లల సమాచారం ఏవిధంగా వస్తుందంటే బాబాతో కూడా శపథం చేస్తున్నారు - టీచర్స్‌ని మారుస్తాను అన్నారు కదా, బాబా ఇప్పుడేమి చేస్తారో చూస్తాం. చెప్పింది చేస్తారా, లేదో చూద్దాం. బాబా చేస్తారో, లేదో. చెప్పారంటే చేయాల్సిందే అని శపథం చేస్తారా? బాబా ఏది చేయాలనుకుంటారో అది ఎవరో చెప్పటం ద్వారా చేయరు మరియు ఎవరో వద్దు అంటే కూడా మానరు. కానీ బాబాకి కూడా శపథాలతో కూడిన చాలా ఉత్తరాలు వస్తున్నాయి. టీచర్స్ అంటే కోపం ఉన్నవారికి ఇది పెద్ద అవకాశం. కళ్యాణకారి బాబా ఏదైతే చేస్తారో ఆ ప్రతి కార్యంలో కళ్యాణం ఇమిడి ఉంటుంది అనేది మర్చిపోతున్నారు మరియు సలహాలతో కూడిన ఉత్తరాలు వ్రాస్తున్నారు. బాబా నీవు తప్పక చేయాలి అని బాబాకి కూడా శిక్షకులు అయిపోతున్నారు. బాబా తన యొక్క ఇటువంటి పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ స్వయాన్ని సదా నియమంలో నడిపించుకుంటూ ముందుకి వెళ్ళండి. సభ్యతాపూర్వక మాట మరియు సభ్యతాపూర్వక నడవడికలోనే సఫలత ఉంటుంది. సత్యత ఉండి సభ్యత లేకపోతే సఫలత లభించదు. సఫలత లభించకపోతే మరింత ఆవేశంలోకి వచ్చేస్తారు. ఆవేశంలో ఎవరికీ తెలివి ఉండదు. ఏమి చేస్తున్నారో, ఏమంటున్నారో వారికే తెలియకుండా ఉంటుంది. అప్పుడు మూర్ఛితులుగా చేయడానికి మాయకు అవకాశం దొరుకుతుంది. కనుక ఒకవేళ ఏదైనా అసత్య విషయాన్ని వినినా లేదా చూసినా కానీ అసత్య వాయుమండలాన్ని వ్యాపింప చేయకండి. ఇది పాపకర్మ, ఈ పాపకర్మను మేము చూడలేకపోతున్నాం అంటున్నారు, కానీ ఆ అసత్య విషయాలను మీరు వాయుమండలంలోకి వ్యాపింపచేయటం ఎటువంటి కర్మ? దీనిని ఏమంటారు? అది పుణ్యకర్మయా? పుణ్యమా? అసత్యాన్ని చూశారు లేదా విన్నారు అయినా కానీ అందరూ మీ పరివారమే కదా! లౌకిక పరివారంలోనైనా ఒకవేళ ఇటువంటి విషయాలను వినినా లేదా చూసినా ఏమి చేస్తారు? వ్యాపింపచేస్తారా? వార్తాపత్రికలలో వేయిస్తారా? చెవులతో వింటారు, మనస్సులో పెట్టుకుంటారు. కనుక వ్యర్థ విషయాలను వ్యాపింప చేయటం కూడా పాపం యొక్క అంశం. ఇటువంటి చిన్న చిన్న పాపాలు ఎగిరేకళ యొక్క అనుభవాన్ని సమాప్తి చేసేస్తాయి. ఎందుకంటే అన్నింటికంటే బరువైనది పాపం. కనుక పాపం యొక్క అంశం ఉన్నా కానీ ఎలా ఎగరగలరు? బరువుగా ఉన్నవారు ఎగురుతారా? ఈరోజుల్లో చాలా సూక్ష్మ భాషతో ఇటువంటి విషయాలను వ్యాపింపచేస్తున్నారు - క్రొత్త సమాచారాన్ని తీసుకువచ్చాను, మీరు చాలా అమాయకులు, మీకు ఏ విషయాలూ తెలియవు అంటారు, మమ్మల్ని

Created by Universal Document Converter

చూడండి, మాకు ఎన్ని విషయాలు తెలుసో అంటారు. ఇటువంటి సమాచారం వినేవారిది కూడా పాపం మరియు చెప్పేవారిది మరింత పాపం. అందువలన ఈ తపస్యా సంవత్సరంలో ఇటువంటి సూక్ష్మ పాపాల భారాన్ని సమాప్తి చేయండి అప్పుడే సమానంగా కాగలరు. మేము ఏ పొరపాటు చేయలేదు కదా అని అనుకుంటారు కానీ ఇటువంటి సూక్ష్మ పొరపాట్లు చాలా చేస్తున్నారు. నేను విన్నది విన్నట్లుగా చెప్పాను, నాకు ఎలాంటి భావం లేదు అని సూక్ష్మంగా అంటారు కానీ ఫలితం ఏమిటి? వ్యాపింపచేయటం అంటే భారానికి అధికారులు అవ్వటం. ఈరోజుల్లో ఇది ఒక పద్ధతి అయిపోయింది. పరస్పరం కలుసుకున్నప్పుడు మొదటగా ఇటువంటి క్రొత్త క్రొత్త సమాచారాలు చెప్పుకుంటారు. మీకే చెప్తున్నాను, ఎవరికీ చెప్పకండి అని అంటారు. కానీ బాబా అయితే విన్నారు కదా! మీ రిజిష్టర్‌లో మచ్చ పడిందా? లేదా? అందువలన ఈ విషయంపై ధ్యాస పెట్టుకోండి. బాప్‌దాదాకి తెలియదు అనుకోకండి, దాదీలు అయితే ఎక్కడో మూల ఉన్నారు, వారికేమి తెలుసు అనుకోకండి. దాదీలకు అయితే తెలియకపోవచ్చు కానీ మీ రిజిష్టర్‌లో స్వతహాగానే వ్రాయబడి పోతుంది. ఈరోజుల్లో కంప్యూటర్‌లో రికార్డ్ అంతా ఉండగలుగుతున్నప్పుడు మీ రిజిష్టర్‌లో ఈ రికార్డ్ స్వతహాగా నిండలేదా? దాదీలు చూడరు, ఇతరులు చూడరు కానీ రిజిష్టర్ చూస్తుంది, కనుక పరివర్తన అవ్వండి. ఎందుకంటే బాప్‌దాదా ఫలితంలో ఏమి చూశారంటే తపస్సు శక్తివంతంగా లేకపోవడానికి కారణం ఏమిటి? అని. సదా విజయీగా అవ్వటంలో విఘ్నరూపం ఏమిటి? ఈ విఘ్నాలను స్వయం సమాప్తి చేయండి. ఇతరులు మారితే నేను మారతాను, వీరిని మారిస్తే మేము మారతాం అనే భాష యదార్థమైనదా? పెద్దవారి ముందు విషయాన్ని ఉంచడానికి అందరికీ హక్కు ఉంది కానీ సత్యత మరియు సభ్యతాపూర్వకంగా.

ఇప్పుడు ఎంత హోమ్‌వర్క్ లభించింది? ఈ సంవత్సరంలో రిజిష్టర్‌లో ఇటువంటి సూక్ష్మ మచ్చలు కూడా రాకూడదు. అప్పుడు బాబా అంటారు వీరికి బాబాపై ప్రేమ ఉంది అని. లేకపోతే బాబాని మరియు స్వయాన్ని సంతోషపరుస్తున్నారు అంతే. వ్యర్థసమాచారం పూర్తిగా సమాప్తి అయిపోవాలి. ఈ అలవాటు బాగా పెరిగిపోతుంది. తపస్సుకి విఘ్నం ఇదే. నాలో ఈ అలవాటుని సమాప్తి చేసుకోవడానికి నేనే బాధ్యుడిని అని ప్రతి ఒక్కరు భావించాలి. అర్థమైందా! ఇతరులు చేశారు కనుక నేను కూడా చేశాను, వారు నాలుగు మాటలు మాట్లాడితే నేను కూడా ఒక మాట మాట్లాడాను అంటున్నారు, ఈ భాష సరైనదా? ఈ అభిరుచిని సమాప్తి చేసుకునే ధైర్యం ఉందా? బ్రాహ్మణ కులంలో ఇప్పుడు ఇది క్రొత్త ఫ్యాషన్. కానీ ఇది నష్టదాయకమైన ఫ్యాషన్. దీని యొక్క సమాప్తి సమారోహం చేసే ధైర్యం ఉందా? ప్రయత్నిస్తాము, ప్రయత్నం చేస్తాము అనేవారు చేతులెత్తండి! బాప్‌దాదా సెంటర్ పేరు ప్రకటిస్తారు – ఈ సెంటర్‌లో ఈ స్థానంలో ఇటువంటి వాతావరణం ఉంది అని చెప్తారు, ఇష్టమేనా లేక భయపడతారా? ఇటువంటి వాటిలో మాపేరు రాకూడదు అనే భయం మంచిదే. చేతులెత్తుతున్నారు చూస్కోండి. ధర్మరాజుపురిలో కూడా చేయి ఎత్తుతారు. అందరూ చేతులెత్తటం బాబాతో పాటు ధర్మరాజు కూడా చూశారు. కానీ ఎవరికి లాభం? ఎంత నియమంలో ఉంటారో అంత మీకు లాభం. ఎవరైతే నియమపూర్వకంగా నడుస్తారో వారికి లోలోపల చాలా లాభం ఉంటుంది. బాహ్యంగా వచ్చే లాభం ఉన్నా లేకపోయినా కానీ లోలోపల తేలికతనం మరియు సంతోషం అనే లాభం చాలా ఎక్కువ ఉంటుంది. ఎవరైనా మంచివారు అనినా, అనకపోయినా కానీ స్వయంలో మంచిగా అయ్యే శక్తి వస్తుంది.

Created by Universal Document Converter

అర్థమైందా! ఈ సంవత్సరం యొక్క ఫలితం విన్నారు, ఇప్పుడేమి చేస్తారు? స్వపరివర్తన చేసుకోవాలి. ఇతరుల పరివర్తన గురించి చింతించకండి. దీనిని శుభ చింతకులు అని అనరు. మేము చింతించటం లేదు కానీ వారి గురించి శుభ చింతన చేస్తున్నాం అంటారు. కానీ స్వయాన్ని మర్చిపోయి ఇతరుల శుభం గురించి ఆలోచించడాన్ని శుభచింతకులు అని అనరు. సర్వులతో పాటు మొదట స్వయం ఉండాలి. స్వయం లేకుండా అందరి యొక్క శుభ చింతకులుగా అయితే బాణం తగలదు, సఫలత లభించదు. మొదట స్వయం మరియు స్వయంతో పాటు సర్వులు. పిల్లలపై బాప్‌దాదాకి ఉన్న మనస్ఫూర్వక ప్రేమ ఇదే. ప్రేమకు గుర్తు ఏమిటంటే ప్రేమించే వారిలో ఏ లోపాన్ని చూడలేరు, వినలేరు, వారిని కూడా సంపన్నం చేయాలనుకుంటారు ఇదే మనస్ఫూర్వక సత్యమైన ప్రేమ. బాప్‌దాదా మనోభిరాముడు అందువలన మనస్ఫూర్వక ప్రేమ ఉంది కనుక ప్రతి ఒక్క బిడ్డను సమానంగా మరియు శ్రేష్టంగా చూడాలనుకుంటున్నారు. ప్రతి బిడ్డను సఫలతామూర్తిగా చూడాలనుకుంటున్నారు. శ్రమమూర్తులుగా కాదు, సఫలతామూర్తులుగా చూడాలనుకుంటున్నారు. ఈరోజు పెద్ద మోతాదు లభించింది. జీర్ణించుకునే శక్తి ఉంది కదా! ఈరోజు బాప్‌దాదా ఇలా చెప్పారేంటి అని భయపడటం లేదు కదా! మంచిది.

**నలువైపుల ఉన్న నిశ్చయబుద్ధి శ్రేష్టాత్మలకు, సదా నిశ్చయం మరియు విజయాన్ని సమానతలోకి తీసుకువచ్చే తీవ్ర పురుషార్థి ఆత్మలకు, సదా స్వమానంలో ఉంటూ స్వ పరివర్తన మరియు సర్వుల పరివర్తన యొక్క యదార్థ కళ్యాణభావాన్ని ఉంచుకునే ఆత్మలకు, సదా బాబా సమానంగా అయ్యే ప్రేమ యొక్క రుజువు చూపించే ఆత్మలకు, సదా యదార్థ ఆత్మిక సంభాషణ చేసి వ్యర్థ విషయాలను సమాప్తి చేసుకునేవారికి మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యం మరియు అసత్యం యొక్క విశేషమైన తేడా .... 24-1-92

స్నేహంలో లీనమై ఉన్న సర్వ శ్రేష్ఠ ఆత్మలకు యదార్థసత్యం యొక్క
గ్రహింపునిస్తూ అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు మనోభిరాముడైన బాబా తన పిల్లలందరి మనస్సు యొక్క ఆశ పూర్తి చేయాలని కలుసుకోవడానికి వచ్చారు. అవ్యక్తరూపంలో అయితే సదా పిల్లలందరు మిలనం చేసుకుంటూనే ఉంటారు. అయినప్పటికీ వ్యక్త శరీరం ద్వారా అవ్యక్తమిలనం చేసుకోవాలనే శుభ ఆశ పెట్టుకుంటారు. అందువలన బాబా కూడా అవ్యక్తం నుండి వ్యక్తంలోకి రావలసి వస్తుంది. ఈ సమయంలో దేశ విదేశాలలో నలువైపుల ఉన్న పిల్లలందరూ మనస్సుతో మధువనంలో ఉన్నట్లు బాప్‌దాదా చూశారు. మీరు సాకారరూపంలో ఉన్నారు కానీ అనేకమంది పిల్లలు అవ్యక్తరూపంలో కలుసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరికీ స్నేహం యొక్క బదులు ఇస్తున్నారు. ఎక్కడ ఉన్నా కానీ స్మృతి ద్వారా బాబాకి సమీపంగా, బాబా మనస్సులో ఉన్నారు. అయితే స్నేహం యొక్క

Created by Universal Document Converter

పాట బాప్‌దాదా వింటున్నారు. బాబాకి తెలుసు - పిల్లలకు స్మృతి చేయడానికి బాబా తప్ప మరెవ్వరు లేరు అని మరియు బాబాకి కూడా పిల్లలు తప్ప మరెవ్వరూ లేరు. నేను బాబా వాడిని, బాబా నావాడు అని సదా ఇదే స్మృతిలో ఉంటారు. ఈ స్మృతియే సహజంగా మరియు సమర్ధంగా కూడా తయారుచేస్తుంది. ఇటువంటి స్మృతిస్వరూప బిడ్డ సాకారంలో ఏమిటి, స్వప్నంలో కూడా అసమర్ధం అవ్వరు. అసమర్ధం అవ్వటం అంటే 'నా బాబా' అనేదానికి బదులు వేరే నాది అనేది వస్తుంది. నాకు ఒకే బాబా అనుకోవటమే బాబాని కలుసుకోవటం. ఒకవేళ 'ఒకరికి' బదులు 'ఇద్దరు' నా వారు అయితే ఏమౌతుంది? అది మిలనం మరియు ఇది జంజాటం అవుతుంది.

కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు - బాబా అయితే నావాడే కానీ వేరే ఒకరిని లేదా ఇద్దరిని కూడా నావారిగా చేసుకోవలసి వస్తుంది అని. వేరే ఎవ్వరు లేరు అని అంటున్నారు కానీ కేవలం ఒక ఆధారం కావాలి అంటున్నారు. కానీ ప్రతిజ్ఞ ఏమిటి? ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనా లేదా ఒక బాబా మరియు ఇంకొకరు అని అన్నారా? ఆ ఒక్కరిలో అనేకం ఉంటారు అప్పుడు గొడవ అయిపోతుంది. ఈ పాత ప్రపంచంలో కూడా కొన్ని ఆటబొమ్మలు ఉంటాయి అవి ఎలా ఉంటాయంటే బయటికి ఒకటిగానే కనిపిస్తుంది కానీ లోపల ఇంకొకటి ఉంటుంది, దానిలో మరొకటి ఉంటుంది, ఒక దానిని తెరిస్తే రెండవది వస్తుంది, ఆ రెండవ దానిని తెరిస్తే మూడవది వస్తుంది. ఇది కూడా అటువంటి ఆటబొమ్మే. ఒకటిగానే కనిపిస్తుంది కానీ లోపల చాలా ఉంటాయి ఈ జంజాటంలోకి వెళ్ళిపోతే ఇక మిలనం ఎలా జరుపుకోగలరు? జంజాటంలోనే ఉండిపోతారా లేదా మిలనం చేసుకుంటారా? కేవలం రెండే అనుకోకండి. సంకల్పంలోనైనా ఒక బాబా తప్ప మరే ఆత్మను అయినా లేదా ప్రకృతి సాధనాన్ని అయినా నా తోడు అని స్వీకరిస్తే స్వత:సిద్ధమైన ఈశ్వరీయయంత్రం చాలా వేగంగా పనిచేస్తుంది. ఏ సెకనులో ఇతరులను తోడుగా చేసుకున్నారో, ఆ సెకనులోనే మనస్సు, బుద్ధి బాబా నుండి వేరు అయిపోతాయి. సత్యబాబా నుండి వేరు అయిపోయిన కారణంగా బుద్ధి అసత్యాన్ని సత్యంగా, తప్పుని ఒప్పుగా అంగీకరించడం మొదలుపెడుతుంది, వ్యతిరేక నిర్ణయం ఇవ్వటం ప్రారంభిస్తుంది. ఎవరు ఎంతగా ఇది సత్యం కాదు అని చెప్పినా కానీ వారు యదార్థాన్ని, సత్యాన్ని కూడా అసత్యం యొక్క శక్తి ద్వారా చెప్పేవారిని కూడా తప్పుగా రుజువు చేస్తారు. డ్రామానుసారం ఇప్పుడు అసత్య రాజ్యం నడుస్తుంది మరియు అసత్య రాజ్యానికి అధికారి, ప్రెసిడెంట్ - రావణుడు అనేది గుర్తు పెట్టుకోండి. అతనికి ఎన్నో తలలు అంటే అసత్యం యొక్క శక్తి అంత గొప్పది అని అర్థం! రావణుని యొక్క మంత్రి, మహామంత్రి కూడా చాలా గొప్పవారు. ఆయన న్యాయమూర్తి మరియు న్యాయవాదులు కూడా చాలా తెలివైనవారు. అందువలన వ్యతిరేక నిర్ణయం యొక్క పాయింట్స్ చాలా వెరైటీగా మరియు బయటికి చాలా మధురమైన రూపంలో ఉంటాయి. అందువలన సత్యాన్ని అసత్యంగా రుజువు చేయటంలో చాలా తెలివైనవారిగా ఉంటారు.

కానీ అసత్యం మరియు సత్యానికి ఉన్న విశేష తేడా ఏమిటి? అసత్యం యొక్క విజయం అల్పకాలికంగా ఉంటుంది ఎందుకంటే అసత్య రాజ్యమే అల్పకాలికమైనది. కానీ సత్యత యొక్క ఓటమి అల్పకాలికం మరియు గెలుపు సదాకాలికం. అసత్యం యొక్క అల్పకాలిక విజయీలు ఆ సమయంలో సంతోషంగా ఉంటారు. ఎంత కొద్ది సమయం సంతోషంగా ఉంటారో లేదా తమని తాము సత్యంగా రుజువు చేసుకుంటారో, మరలా సమయము వచ్చినప్పుడు, అసత్యం యొక్క

Created by Universal Document Converter

అల్పకాలిక సమయం సమాప్తి అయ్యేసరికి అసత్యానికి వశం అయ్యి ఎంత మజాను అనుభవించారో దానికి 100 రెట్లు సత్యతకు విజయం ప్రత్యక్షం అయినప్పుడు పశ్చాత్తాప పడవలసిందే. ఎందుకంటే బాబా నుండి వేరు అయిపోయారు, స్థూలంగా వేరు అవ్వలేదు, స్థూలంగా అయితే స్వయాన్ని జ్ఞానిగా భావిస్తారు కానీ మనస్సు, బుద్ధి నుండి వేరు అయిపోయారు. బాబా నుండి వేరు అయిపోవటం అంటే సదాకాలిక సర్వప్రాప్తుల యొక్క అధికారంతో సంపన్నంగా అవ్వడానికి బదులు సగం అధికారమే పొందటం. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు – "అసత్య బలం ద్వారా అసత్య రాజ్యంలో విజయం యొక్క సంతోషం లేదా మజా ఈ సమయంలోనే పొందాలి, భవిష్యత్తు ఎవరు చూసారు, మనమూ మర్చిపోతాము, అందరు మర్చిపోతారు" అని. కానీ ఇది అసత్య నిర్ణయం. భవిష్యత్తు వర్తమానానికి నీడవంటిది. వర్తమానం లేకుండా భవిష్యత్తు తయారవ్వదు. అసత్యానికి వశీభూతం అయిన ఆత్మ వర్తమాన సమయంలో అల్పకాలిక సుఖం యొక్క పేరు, గౌరవం, మర్యాదలు, సుఖాలు అనే ఊయలలో ఊగవచ్చు మరియు ఊగుతారు కూడా కానీ అతీంద్రియ అవినాశిసుఖం యొక్క ఊయలలో మాత్రం ఊగలేరు. అల్పకాలిక పేరు, గౌరవాల మజా జరుపుకోగలరు కానీ సర్వాత్మల మనస్పూర్వక స్నేహాన్ని, మనస్పూర్వక ఆశీర్వాదాలను పొందలేరు. చూపించే గౌరవాన్ని పొందగలరు కానీ మనస్పూర్వక గౌరవాన్ని పొందలేరు. అల్పకాలిక మర్యాద లభిస్తుంది కానీ సదా బాబా హృదయసింహాసనం యొక్క మర్యాద అనుభవం చేసుకోలేరు. అసత్య సహయోగుల ద్వారా పేరు పొందగలరు కానీ బాప్‌దాదా హృదయంలో పేరు పొందలేరు, ఎందుకంటే బాప్‌దాదా నుండి వేరు అయిపోయారు. భవిష్య విషయం వదిలేయండి అది అయితే అర్థమైపోయింది కానీ వర్తమానంలో సత్యత మరియు అసత్యత యొక్క ప్రాప్తిలో ఎంత తేడా ఉంది? మరొకరిని మీ వారిగా చేసుకున్నారు అంటే అసత్య తోడుని తీసుకున్నట్లే. ఎంత జంజాటం అవుతుంది! మరేమీ లేదు, కేవలం అప్పుడప్పుడు కొద్దికొద్దిగా తోడు కావాలనిపిస్తుంది అంటారు కానీ ప్రతిజ్ఞ త్రెంచడం అంటే జంజాటంలో పడటం. నాకు ఒకే బాబా కానీ అప్పుడప్పుడు మరొకరు అనే ప్రతిజ్ఞ చేశారా? ఇతరులను కూడా అనుమతించవచ్చా? ఇలా వ్రాసారా ఏమిటి? అల్పకాలిక పేరు, గౌరవం, మర్యాదల తోడు తీసుకున్నా, వ్యక్తిని తోడు తీసుకున్నా, వైభవం యొక్క తోడు తీసుకున్నా కానీ మరెవ్వరూ లేరు అని చెప్తున్నప్పుడు మరలా రెండవవారు ఎక్కడి నుండి వచ్చారు? అసత్య రాజ్యం యొక్క జంజాటంలో చిక్కుకునేలా చేసే చతురతలు. బాబా అంటారు కదా– నేను ఎవరో, ఎలా ఉన్నానో అలా నెంబర్‌వారీగా తెలుసుకుంటారు అని అదేవిధంగా అసత్య రాజ్యాధికారి 'రావణుడిని' కూడా ఎవరు, ఎలాంటి వాడు అలా సదా తెలుసుకోవటం లేదు. అప్పుడప్పుడు మర్చిపోతున్నారు, అప్పుడప్పుడు తెలుసు కుంటున్నారు. రాజ్యాధికారి అయితే శక్తి తక్కువగా ఉంటుందా ఏమిటి! అసత్యమైనది అయినా, సత్యమైనది అయినా కానీ రాజ్యం అయితే ఉంది కదా! అందువలన స్వయాన్ని పరిశీలించుకోండి, ఇతరులను కాదు.

ఈరోజుల్లో ఇతరులను పరిశీలించడంలో అందరు తెలివైనవారు అయిపోయారు. బాప్‌దాదా చెప్తారు – మీకు మీరు పరిశీలకులుగా అవ్వండి, ఇతరులను తయారుచేసేవారిగా అవ్వండి అని. కానీ ఏం చేస్తున్నారు? ఇతరులను పరిశీలించేవారిగా అయిపోతున్నారు మరియు విషయాలను తయారుచేయటంలో మేకర్‌గా అయిపోతున్నారు. రోజూ ప్రతి ఒక్కరి యొక్క ఏ కథను బాప్‌దాదా

Created by Universal Document Converter

వింటారు? కథల పుస్తకం చాలా పెద్దది ఉంది. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఇతరులను పరిశీలించడం ప్రారంభిస్తే చాలా పెద్ద కథలు తయారవుతాయి. మరియు మిమ్మల్ని మీరు పరిశీలించుకుంటే కథలన్నీ సమాప్తమై సత్యజీవితం యొక్క ఒకే కథ ప్రత్యక్షంలో నడుస్తుంది. బాబా నీపై చాలా ప్రేమ ఉంది అని అందరూ అంటారు. కేవలం చెప్తున్నారా లేదా చేస్తున్నారు కూడానా? ఏమంటారు? అప్పుడప్పుడు చెప్తున్నారు, అప్పుడప్పుడు చేస్తున్నారు. కానీ ఇప్పుడు పిల్లలు ప్రేమకు రుజువు ఇవ్వాలి. ఏ రుజువు ఇవ్వాలి? మీరు ఎలా ఉన్నా, ఏవిధంగా ఉన్నా నావారు అంటున్నారు బాబా కానీ మీరేమంటారు? అన్నీ నీవే అంటారా? కొద్దికొద్దిగా మరొకరు కూడా ఉన్నారు అని అనరు కదా? బాబాతో ప్రేమ ఉంది కానీ అప్పుడప్పుడు అసత్యరాజ్యం యొక్క ప్రభావంలోకి వచ్చేస్తున్నారు. మంచిది.

**నలువైపుల ఉన్న యదార్థసత్యాన్ని పరిశీలించేవారికి, సత్యమైన తండ్రి యొక్క సత్యమైన పిల్లలకు, స్నేహంలో లీనమైన శ్రేష్టాత్మలందరకీ, ప్రతిజ్ఞలన్నింటినీ నిలుపుకునే సమర్థ ఆత్మలకు, యదార్థాన్ని పరిశీలించే శక్తిశాలి ఆత్మలందరికీ, స్మృతి మరియు సేవలో నిర్విఘ్నంగా ఉండే వారందరికీ, సదా తోడుగా మరియు సమీపంగా ఉండే పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బ్రాహ్మణులు అంటే సదా శ్రేష్టభాగ్యానికి అధికారులు........3-10-92

### పరమాత్మ పాలనలో పాలింపబడే ఆత్మలతో భాగ్యవిధాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు భాగ్యవిధాత బాప్‌దాదా తన యొక్క పిల్లలందరి శ్రేష్టభాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఎంత శ్రేష్టభాగ్యం మరియు ఎంత సహజ ప్రాప్తి అంటే ఇటువంటి భాగ్యం కల్పమంతటిలో బ్రాహ్మణాత్మలైన మీకు తప్ప మరెవ్వరికీ లభించదు. కేవలం బ్రాహ్మణాత్మలైన మీరే ఈ భాగ్యానికి అధికారులు. ఈ బ్రాహ్మణజన్మ కూడా కల్పపూర్వపు భాగ్యానుసారమే లభించింది. జన్మయే శ్రేష్టభాగ్యం ఆధారంగా లభించింది. ఎందుకంటే బ్రాహ్మణజన్మ స్వయం భగవంతుని ద్వారా లభిస్తుంది. అనాది బాబా మరియు ఆది బ్రహ్మ ద్వారా ఈ అలౌకిక జన్మ లభించింది. జన్మయే భాగ్యవిధాత ద్వారా లభించినప్పుడు వారి జన్మ ఇంకెంత భాగ్యంగా ఉంటుంది! మీ యొక్క ఈ శ్రేష్టభాగ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకుని హర్షితంగా ఉంటున్నారా? స్మృతి సదా ప్రత్యక్ష స్వరూపంలో ఉండాలి, మనస్సులో సదా ప్రత్యక్షం చేసుకోండి. కేవలం బుద్ధిలో నిండి ఉండటం వరకు కాదు. కానీ ప్రతి నడవడిక మరియు ముఖంలో స్మృతిస్వరూపం ప్రత్యక్షస్వరూపంలో స్వయానికి కూడా అనుభవం అవ్వాలి మరియు ఇతరులకు కూడా కనిపించాలి – వీరి నడవడికలో, ముఖంలో శ్రేష్టభాగ్యరేఖ స్పష్టంగా కనిపిస్తుంది అని. ఎన్ని రకాలైన భాగ్యాలు లభించాయో వాటి జాబితా సదా మస్తకంలో స్పష్టంగా ఉండాలి. జాబితాను కేవలం డైరీలో వ్రాసుకోవటం కాదు,

Created by Universal Document Converter

మస్తకం మధ్యలో భాగ్యరేఖ మెరుస్తూ కనిపించాలి. మొదటి భాగ్యం – జన్మయే భాగ్యవిధాత ద్వారా లభించింది. రెండవ విషయం – స్వయం భగవంతుడు తండ్రి, శిక్షకుడు మరియు సద్గురువు కూడా! ఇటువంటి భాగ్యం ఏ ఆత్మకి కానీ, ధర్మాత్మకి కానీ, మహానాత్మకు కానీ లేదు. కల్పమంతటిలో ఇటువంటి వారు ఎవరైనా ఉన్నారా? ఒకని ద్వారానే తండ్రి సంబంధంతో వారసత్వం లభిస్తుంది, శిక్షకుని రూపంలో శ్రేష్టచదువు మరియు పదవి లభిస్తున్నాయి. సద్గురువు రూపంలో మహామంత్రం మరియు వరదానం యొక్క ప్రాప్తి లభిస్తుంది. వారసత్వంలో సర్వఖజానాల యొక్క అధికారాన్ని పొందారు. సర్వఖజానాలు ఉన్నాయి కదా! ఏ ఖజానా అయినా లోటుగా ఉందా? టీచర్స్‌కి ఏదైనా లోటుగా ఉందా? ఇల్లు పెద్దదిగా ఉండాలి, మంచి మంచి జిజ్ఞాసువులు కావాలి – ఈ లోటు ఉందా? లేదు. సేవ ఎంతగా నిర్విఘ్నంగా పెరుగుతూ ఉంటుందో అంతగా సేవతో పాటు సేవాసాధనాలు సహజంగా మరియు స్వతహాగానే పెరుగుతాయి.

బాబా ద్వారా వారసత్వం మరియు శ్రేష్టపాలన లభిస్తున్నాయి. పరమాత్మ పాలన లభించటం అనేది ఎంత ఉన్నతమైన విషయం! భక్తిలో పాడతారు – పరమాత్మ మా పాలనాకర్త అని కానీ భాగ్యశాలి ఆత్మలైన మీరు ప్రతి అడుగు పరమాత్మ పాలన ద్వారా అనుభవం చేసుకుంటున్నారు. పరమాత్మ శ్రీమతమే – పాలన. శ్రీమతం లేకుండా అంటే పరమాత్మ పాలన లేకుండా ఒక అడుగు కూడా వేయలేరు. ఇటువంటి పాలన కేవలం ఇప్పుడే లభిస్తుంది, సత్యయుగంలో కూడా లభించదు. అక్కడ దేవాత్మల పాలన ఉంటుంది కానీ ఇప్పుడు పరమాత్మ పాలనలో నడుస్తున్నారు. ఇప్పుడు ప్రత్యక్ష అనుభవంతో చెప్పగలరు – మా పాలనాకర్త స్వయం భగవంతుడు అని. దేశంలో ఉన్నా, విదేశంలో ఉన్నా ప్రతి బ్రాహ్మణాత్మ మా పాలనాకర్త పరమాత్మ అని నిశ్చయంతో చెప్తారు. ఇంత నషా ఉందా! లేదా అప్పుడప్పుడు గుప్తం అయిపోయి, అప్పుడప్పుడు ప్రత్యక్షం అవుతుందా? జన్మతోనే బేహద్ ఖజానాలతో నిండుగా ఉన్నారు, అవినాశి వారసత్వం యొక్క అధికారాన్ని తీసుకున్నారు.

వెనువెంట జన్మతోనే త్రికాలదర్శి సత్యశిక్షకుడు మూడు కాలాల యొక్క చదువు ఎంత సహజ విధితో చదివించారు! ఎంత శ్రేష్టచదువు మరియు చదివించేవారు కూడా ఎంత శ్రేష్టమైనవారు! కానీ చదివించేది ఎవరిని? ఎవరిపై అయితే ప్రపంచంలో వారికి ఆశ లేదో అటువంటి వారిని ఆశావాదులుగా చేసారు. కేవలం చదివించడమే కాదు కానీ చదువు యొక్క లక్ష్యం – ఉన్నతోన్నతమైన పదవిని పొందటం. పరమాత్మ చదువు ద్వారా ఏదైతే శ్రేష్టపదవి పొందుతున్నారో అటువంటి పదవి ప్రపంచంలోనే ఉన్నతోన్నత పదవి కంటే ఎంత శ్రేష్టమైనది! అనాది సృష్టిచక్రంలో ద్వాపరయుగం నుండి ఇప్పటివరకు ఏవైతే వినాశి పదవులు లభించాయో వాటిలో సర్వ శ్రేష్ట పదవి అని మొదట రాజ్యపదవికే మహిమ ఉంది. కానీ మీ రాజ్యపదవి ముందు ఆ రాజ్యపదవి ఎలాంటిది? శ్రేష్టమైనదా? ఈరోజుల్లో శ్రేష్టాతి శ్రేష్టపదవి – ప్రెసిడెంట్ లేదా ప్రధానమంత్రి. పెద్దపెద్ద చదువుల ద్వారా ఫిలాసఫర్ అవుతారు, చైర్మన్ అవుతారు, డైరెక్టర్ అవుతారు, పెద్దపెద్ద ఆఫీసర్స్ అవుతారు. కానీ ఈ అన్ని పదవులు మీ పదవి ముందు ఎలాంటివి? మీకు ఒక జన్మలోనే జన్మజన్మలకు శ్రేష్టపదవి పొందటం పరమాత్మ యొక్క గ్యారంటీ ఉంది. కానీ వారి చదువు అయితే ఒక్క జన్మలో చదువుకుంటే ఆ జన్మలో కూడా పదవి పొందుతాము అనే గ్యారంటీ లేదు. మీరెంత భాగ్యవంతులు – పదవి కూడా సర్వశ్రేష్టమైనది మరియు ఒక జన్మ చదువు మరియు

Created by Universal Document Converter

అనేక జన్మలు పదవి యొక్క ప్రాప్తి. కనుక భాగ్యం కదా! ఈ భాగ్యం ముఖం ద్వారా కనిపిస్తుందా? నడవడిక ద్వారా కనిపిస్తుందా? ఎందుకంటే నడవడిక ద్వారా మనిషి యొక్క స్థితి తెలుస్తుంది. మీ శ్రేష్టభాగ్యం యొక్క స్థితి కనిపించే నడవడిక మీకు ఉందా? లేదా ఇప్పుడు సాధారణంగా కనిపిస్తున్నారా? ఏమిటి? సాధారణతలో మహానత కనిపించాలి. మీ జడచిత్రాలు ఇప్పటి వరకు మహానతను అనుభవం చేయిస్తున్నాయి. ఈరోజుల్లో కూడా ఎవరినైనా లక్ష్మి, నారాయణులుగా లేదా సీతారాములుగా లేదా దేవతలుగా వేషం వేసి తయారుచేస్తే ఆ సాధారణవ్యక్తిలో కూడా మహానతను అనుభవం చేసుకుని తలవంచుతారు కదా! వాస్తవానికి వీరు నారాయణుడు కాదు, రాముడు కాదు, వేషం వేసి తయారుచేసారు అని తెలుసు; అయినప్పటికీ ఆ సమయంలో మహానతకు తల వంచుతారు, నమస్కరించి పూజ చేస్తారు. కానీ మీరు స్వయం చైతన్య దేవీదేవతా ఆత్మలు. మరయితే చైతన్య ఆత్మలైన మీ ద్వారా ఎంత మహానత అనుభవం అవ్వాలి! అవుతుందా? మీ శ్రేష్టభాగ్యానికి మనస్సుతో నమస్కారం చేయాలి, చేతులతో లేదా తలతో కాదు. మీ భాగ్యాన్ని మనస్సుతో అనుభవం చేసుకుని వారు కూడా సంతోషంలో నాట్యం చేయాలి.ఇంత శ్రేష్టచదువు యొక్క ప్రాప్తియే శ్రేష్టభాగ్యం. ప్రజలు చదువు ఎందుకు చదువుకుంటారంటే ఈ జీవితం యొక్క శరీరనిర్వహణార్థం అంటే సంపాదన కోసం. చదువుని సంపాదనకు ఆధారం అంటారు. మీ చదువు ద్వారా ఎంత సంపాదన అవుతుంది? సంపన్నులు అవుతున్నారు కదా! మీ సంపాదనను ఎలా లెక్కిస్తారు? వారి లెక్క అయితే లక్షలు, కోట్లలో ఉంటుంది. కానీ మీ లెక్క ఏమిటి? మీ సంపాదన ఎంత? అడుగులో కోటానుకోట్లు. రోజంతటిలో ఎన్ని అడుగులు వేస్తున్నారు మరియు ఎన్ని కోట్లు సంపాదించుకుంటున్నారు! ఇంత సంపాదన మరెవరికైనా ఉంటుందా? మీది ఎంత ఉన్నతమైన భాగ్యం! ఈవిధంగా మీ చదువు యొక్క భాగ్యాన్ని ప్రత్యక్షరూపంలో అనుభవం చేసుకోండి. ఎవరినైనా అడిగితే బ్రహ్మాకుమారీ, బ్రహ్మాకుమారులం అయితే అయిపోయాము అని అంటారు కానీ బ్రహ్మాకుమారి మరియు బ్రహ్మాకుమారుడు అంటే శ్రేష్టభాగ్యం యొక్క రేఖ మస్తకంలో కనిపించాలి. బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీ అయితే అయిపోయాము కనుక తప్పక లభిస్తుంది, ఏదొకటి అయ్యి తీరుతాం, నడుస్తూనే ఉన్నాం కదా, తయారైపోయాం కూడా...అని అంటున్నారు. తయారైపోయారా లేదా భాగ్యాన్ని చూసి ఎగురుతున్నారా? తయారైపోయాం, తయారవుతూనే ఉన్నాం, నడుస్తూనే ఉన్నాం...ఈ మాటలు ఎవరివి? శ్రేష్టభాగ్యవంతుల మాటలేనా? బ్రహ్మాకుమార్ మరియు బ్రహ్మాకుమారీ అంటే మజాతో ప్రేమపూర్వక జీవితాన్ని గడిపేవారు. అప్పుడప్పుడు శ్రమతో లేక అప్పుడప్పుడు ప్రేమతో నడిచేవారు కాదు. ఎప్పుడైనా ఏదైనా సమస్య వస్తే ఏమంటున్నారు? అనుకోలేదు కానీ బలహీనం అయిపోయాం అని. భాగ్యవంతులు అంటే శ్రమ సమాప్తి అయిపోయి ప్రేమతో నడిచేవారు. అనుకుంటున్నాము కానీ... ఇటువంటి భాష భాగ్యవాన్ బ్రాహ్మణాత్మలది కాదు. భాగ్యవాన్ ఆత్మలు ప్రేమ యొక్క ఊయలలో మజాలో ఎగురుతూ ఉంటారు. ఎగిరేకళ యొక్క మజాలో ఉంటారు. శ్రమ అనేది వారి ముందుకి రాలేదు. అర్థమైందా? మీ శ్రేష్టభాగ్యాన్ని గుప్తం ఉంచకండి, ప్రత్యక్షం చేయండి.

మూడవ విషయం – సద్గురువు ద్వారా ఏమి భాగ్యం లభించింది? మొదట మహామంత్రం లభించింది. సద్గురువు నుండి ఏ మహామంత్రం లభించింది? పవిత్ర భవ! యోగి భవ! ఈ మహామంత్రం జన్మతోనే సద్గురువు ద్వారా లభించింది మరియు సర్వఖజానాలకు తాళంచెవి

Created by Universal Document Converter

అయిన ఈ మహామంత్రం పిల్లలకు లభించింది. యోగిజీవితం - పవిత్రజీవితం ఇవే సర్వ ప్రాప్తులకు ఆధారం. అందువలన ఇది తాళంచెవి. ఒకవేళ పవిత్రత, యోగీజీవితం లేకపోతే అధికారిగా ఉన్నప్పటికీ అధికారాన్ని అనుభవం చేసుకోలేరు. అందువలన ఈ మహామంత్రమే సర్వఖజానాల అనుభూతికి తాళంచెవి. మహామంత్రం అనే తాళంచెవి సద్గురువు ద్వారా అందరికీ శ్రేష్టభాగ్యరూపంలో లభించింది మరియు వెనువెంట సద్గురువు ద్వారా వరదానాలు లభించాయి. వరదానాల జాబితా చాలా పెద్దది కదా! ఎన్ని వరదానాలు లభించాయి? ఎన్ని వరదానాల యొక్క భాగ్యం లభించిందంటే - ఆ వరదానాల ద్వారానే బ్రాహ్మణజీవితం అంతా గడుపుతున్నారు మరియు గడపగలరు. ఎన్ని వరదానాలు లభించాయో వాటి జాబితా తెలుసా? వారసత్వం కూడా, చదువు కూడా, మహామంత్రం యొక్క తాళంచెవి మరియు వరదానాల ఖజానా కూడా లభించింది. కనుక ఎంత భాగ్యవంతులు! అంతిమంలో తెరుద్దాం అని వాటిని దాచుకుని ఉంచుకున్నారా? చాలా సమయం నుండి భాగ్యాన్ని అనుభూతి చేసుకునేవారే అంతిమంలో కూడా కోటానుకోట్ల భాగ్యవంతులుగా ప్రత్యక్షం అవుతారు. ఇప్పుడు లేకున్నా అంతిమంలో కూడా లేదు. ఇప్పుడు ఉంటేనే అంతిమంలో కూడా ఉంటుంది. సంపూర్ణంగా అయితే అంతిమంలో అవ్వాలి అని ఎప్పుడు అనుకోకండి. సంపూర్ణజీవితం యొక్క అనుభవం ఇప్పటినుండే ప్రారంభం అవుతుంది, అంతిమంలో ప్రత్యక్షరూపంలోకి వస్తుంది. ఇప్పుడు స్వయానికి అనుభవం అవ్వాలి, ఇతరులకు అనుభవం అవ్వాలి, ఎవరైతే మీ సమీప సంపర్కాల్లోకి వస్తారో వారికి అనుభవం అవ్వాలి ఆ తర్వాత అంతిమంగా విశ్వంలో ప్రత్యక్షం అవుతారు. అర్థమైందా?

బాప్‌దాదా ఈరోజు పిల్లలందరి శ్రేష్ట భాగ్యరేఖను చూస్తున్నారు. బాబా పిల్లల యొక్క భాగ్యాన్ని ఎంత గొప్పగా చూశారో అంతకంటే తక్కువగా పిల్లలు అనుభవం చేసుకుంటున్నారు. భాగ్య ఖజానా అందరికీ లభించింది కానీ కొంతమందికి కార్యంలో ఉపయోగించడం వస్తుంది, కొంతమందికి ఉపయోగించడం రావటంలేదు. ఎంత ఉపయోగించుకోవచ్చో అంత ఉపయోగించడం లేదు. అందరికీ ఒకేవిధంగా లభించింది కానీ ఖజానాను కార్యంలో ఉపయోగించి బాబా ఖజానాను తమ ఖజానాగా అనుభవం చేసుకోవటం లో నెంబర్‌వారీగా ఉన్నారు. బాబా అయితే నెంబర్‌వారీగా ఇవ్వలేదు, అందరికీ నెంబర్‌వన్‌గా ఇచ్చారు కానీ కార్యంలో ఉపయోగించటం లో మీకు మీరు నెంబర్ తయారుచేసుకున్నారు. నెంబర్ ఎందుకు తయారైందో అర్థమైందా? ఎంతగా ఉపయోగిస్తూ ఉంటారో, కార్యంలో ఉపయోగిస్తారో అంతగా పెరుగుతూ ఉంటాయి. గుప్తంగా ఉంచితే పెరగవు మరియు స్వయం అనుభవం చేసుకోకపోతే ఇతరులకు కూడా అనుభవం చేయించలేరు. అందువలన నడవడిక మరియు ముఖంలోకి తీసుకురండి. ఏమి చేయాలో అర్థమైందా? ఏ నెంబర్ వచ్చినా మంచిదే - 108లో కాకపోతే 16000లోకి అయినా వస్తాము ఏదోకటి అవుతాము అనుకోకండి కానీ 16000 మాలను సదా జపించరు. అక్కడక్కడ మరియు అప్పుడప్పుడు జపిస్తారు. 108 మాలను అయితే సదా జపిస్తారు. ఇప్పుడు “నేను ఎవరు?” అనేది స్వయం తెలుసుకోండి. ఒకవేళ బాబా కానీ లేదా ఎవరైనా కానీ మీరు 16000లోకి వస్తారు అంటే ఏమంటారు? అంగీకరిస్తారా? ప్రశ్నార్థకం ప్రారంభం అవుతుంది కనుక మీకు మీరు నేనెవరు? అనేది తెలుసుకోండి. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న సర్వశ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, జన్మతోనే లభించే పరమాత్మ జన్మ యొక్క అధికారి ఆత్మలందరికీ, తండ్రి ద్వారా శ్రేష్ఠవారసత్వం మరియు పరమాత్మ పాలన తీసుకునేవారందరికీ, సత్యశిక్షకుని ద్వారా శ్రేష్ఠచదువు యొక్క శ్రేష్ఠపదవి మరియు శ్రేష్ఠ సంపాదన చేసుకునేవారికి, సద్గురువు ద్వారా మహామంత్రం మరియు సర్వవరదానాలను పొందేవారికి, ఈవిధంగా ప్రతి అడుగులో కోట్లు జమ చేసుకునే అతిశ్రేష్ఠ, పదమాపద శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నెంబర్‌వన్ అయ్యేటందుకు జ్ఞాన - యోగాలను స్వరూపంలోకి తీసుకురండి .... 13-10-92

స్వయం ప్రకాశస్వరూపమై అనేకుల అంధకారాన్ని తొలగించే చైతన్య దీపాలతో సత్యశిక్షకుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు సత్యశిక్షకుడైన బాప్‌దాదా తన యొక్క శ్రేష్ఠశిక్షణలను ధారణ చేసే ఈశ్వరీయ విద్యార్థులను చూస్తున్నారు - ప్రతి ఒక్క ఈశ్వరీయ విద్యార్థి ఈ ఈశ్వరీయ శిక్షణలను ఎంత వరకు ధారణ చేసారు?అని. చదివించేవారు ఒకరే, చదువు కూడా ఒకటే కానీ చదువుకునేవారు మాత్రం చదువులో నెంబర్‌వారీగా ఉన్నారు. ప్రతి రోజు పాఠాన్ని మురళి ద్వారా ప్రతి స్థానంలో ఒకటే వింటున్నారు అంటే ఒకే పాఠం చదువుకుంటున్నారు. మురళి అంటే పాఠం, ప్రతి స్థానంలో ఒకటే ఉంటుంది. తేది తేడా ఉండవచ్చు కానీ మురళి అదే ఉంటుంది కదా! అయినప్పటికీ నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారు? నెంబరు ఎందుకు తయారవుతుంది? ఎందుకంటే ఈ ఈశ్వరీయ చదువు చదువుకునే విధి - కేవలం వినటం కాదు, ప్రతి మహావాక్యాన్ని స్వరూపంలోకి తీసుకురావాలి. కనుక వినటం అయితే అందరు ఒకేవిధంగా వింటున్నారు కానీ స్వరూపంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. లక్ష్యం అందరికీ ఒకటే - నేను నెంబర్‌వన్ అవ్వాలి అని. ఇదే లక్ష్యం కదా! లక్ష్యం నెంబర్‌వన్ అవ్వాలి అని కానీ ఫలితంలో నెంబర్‌వారీ అయిపోతున్నారు. ఎందుకంటే లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావటంలో లక్ష్యం మరియు లక్షణాలలో తేడా వచ్చేస్తుంది.

ఈ చదువులో సబ్జక్టులు కూడా ఎక్కువ లేవు. నాలుగు సబ్జక్టులను ధారణ చేయటంలో కష్టం ఏమిటి? నాలుగు సబ్జక్టులకు ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. జ్ఞానం అనే ఒక సబ్జక్టుని సంపూర్ణ విధిపూర్వకంగా ధారణ చేస్తే అంటే జ్ఞానం యొక్క ఒక్కొక్క మాటని స్వరూపంలోకి తీసుకురండి, జ్ఞానం ముఖ్యంగా రెండు మాటలలో ఉంటుంది. దీనినే రచయిత మరియు రచన లేదా తండ్రి మరియు వారసత్వం అని అంటారు. రచయిత బాబా గురించి తెలిసింది అంటే పరమాత్మ పరిచయం, పరమాత్మునితో సంబంధం స్పష్టం అయ్యాయి. అలాగే రచన అంటే 1. నేను శ్రేష్ఠాత్మను మరియు 2. ఆత్మనైన నాకు ఈ [illegible] అంటే బేహద్ డ్రామాలో

Created by Universal Document Converter

కల్పమంతటిలో ఏయే పాత్రలు ఉన్నాయి అనే జ్ఞానం అంతా అందరికీ ఉంది కదా! కానీ శ్రేష్ఠాత్మ స్వరూపంగా అయ్యి ప్రతి సమయం శ్రేష్ఠపాత్రను అభినయించాలి - దీనిలో అప్పుడప్పుడు స్మృతి ఉంటుంది, అప్పుడప్పుడు మర్చిపోతున్నారు. ఈ రెండు మాటలు జ్ఞానానికి ఆధారం అదేవిధంగా యోగం కూడా ఈ రెండు మాటల ఆధారంగానే ఉంది కదా! జ్ఞానంతో యోగానికి స్వతహాగా సంబంధం ఉంది. జ్ఞాని ఆత్మ అయిన వారు యోగి ఆత్మలుగా కూడా తప్పక ఉంటారు. అంటే జ్ఞానం మరియు యోగానికి సంబంధం ఉంది కదా! మరియు ఎవరైతే జ్ఞాని - యోగిగా ఉంటారో వారి ధారణ శ్రేష్ఠంగా ఉంటుందా లేదా బలహీనంగా ఉంటుందా? స్వతహాగా మరియు సహజంగా శ్రేష్ఠత ఉంటుంది కదా! లేక ధారణలో కష్టం ఉంటుందా? ఎవరైతే జ్ఞాని ఆత్మగా, యోగి ఆత్మగా ఉంటారో వారు ధారణలో బలహీనం అవ్వగలరా? అవ్వరు. ఒకవేళ అవుతున్నారు అంటే జ్ఞాన, యోగాలు లేవా? వారు జ్ఞానియే కానీ జ్ఞాని ఆత్మ యొక్క స్థితి లేదు. యోగం జోడించేవారే కానీ యోగిజీవితం కలిగినవారు కాదు. జీవితం సదా మరియు స్వతహాగా ఉంటుంది. యోగి జీవితం అంటే స్వతహాగా యోగి సంస్కారం ఉంటుంది.

63 జన్మల విస్మృతి సంస్కారం, బలహీన సంస్కారం బ్రాహ్మణ జీవితంలో అక్కడక్కడ ముఖ్య సంస్కారమై పురుషార్థంలో విఘ్నం వేస్తుంది. ఇది పరివర్తన చేసుకోండి అని ఇతరులు ఎంత ధ్యాస ఇప్పిస్తున్నా లేదా దీనిని పరివర్తన చేసుకోవాలి అని స్వయం అనుకున్నా కానీ, తెలిసినప్పటికీ, కావాలనుకున్నప్పటికీ కూడా మరలా ఏమంటున్నారు? కావాలనుకోవటంలేదు కానీ నా సంస్కారమే ఇది, నా స్వభావమే ఇది అంటున్నారు. అంటే సంస్కారం స్వతహాగా అయిపోయింది కదా! ఎవరి మాటలో అయినా లేదా వ్యవహారంలో అయినా జ్ఞానసంపన్న వ్యవహారం లేదా యోగీ జీవితానుసారంగా వ్యవహారం లేదా మాట లేకపోతే వారు ఏమంటారు? స్వతహాగా నా మాటే అంత, మాట్లాడే మాట అలా ఉంటుంది అంటారు. లేదా నా నడవడిక, వ్యవహారం అఫీషియల్‌గా లేదా గంభీరంగా ఉంటుంది అంటారు. చాలా బాగా చెప్తారు - అవేశం కాదు ఇది, అఫీషియల్‌గా మాట్లాడాను అని. కనుక అనుకునప్పటికీ, అర్థం చేసుకున్నప్పటికీ సంస్కారం అనేది స్వతహాగా పని చేసేస్తూ ఉంటుంది, దీని కొరకు శ్రమించనవసరం లేదు. ఇలా ఎవరైతే జ్ఞాని జీవితం లేదా యోగి జీవితంలో ఉంటారో వారి ప్రతి కర్మ స్వతహాగానే జ్ఞానయోగ సంపన్నంగా ఉంటుంది అంటే జ్ఞానం మరియు యోగమే వారి సంస్కారంగా అయిపోతాయి మరియు సంస్కారం అయిపోయిన కారణంగా శ్రేష్ఠకర్మ, యుక్తియుక్తకర్మ స్వతహాగా జరుగుతూ ఉంటాయి. కనుక అర్థమైందా, సంస్కారం అనేది స్వతహాగా తయారు చేస్తూ ఉంటుంది. కనుక జ్ఞానం మరియు యోగం ముఖ్య సంస్కారంగా అయిపోవాలి - వీరినే జ్ఞాని జీవితం, యోగి జీవితం కలిగినవారు అంటారు.

అందరూ జ్ఞానులే, యోగులే కానీ తేడా ఏమిటి? ఒకరు - జ్ఞానం వినేవారు మరియు వినిపించేవారు, శక్తిననుసరించి జీవింలోకి తీసుకువచ్చేవారు. రెండవవారు - జ్ఞానం మరియు యోగాన్ని ప్రతి సమయం తమ జీవిత సంస్కారంగా చేసుకునేవారు. అందరూ విద్యార్థులే కానీ ఈ తేడా కారణంగానే నెంబర్‌వారీ అయిపోతున్నారు. ఎవరి సంస్కారమైతే జ్ఞాని, యోగిగా అయిపోతుందో వారి ధారణ కూడా స్వతహాగా ఉంటుంది, స్వతహాగా స్వబావ, సంస్కారమే ధారణాస్వరూపంగా ఉంటుంది. ఈ గుణాన్ని ధారణ చేయాలి, ఆ గుణాన్ని ధారణ చేయాలి అని

Created by Universal Document Converter

మాటిమాటికి పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. కానీ మొట్టమొదటి పునాది సమయంలోనే జ్ఞానం, యోగం మరియు ధారణాస్వరూపంగా తమ జీవితాన్ని తయారు చేసుకున్నారు. అందువలన అటువంటి ఆత్మకు ఈ మూడు సబ్జక్టులు స్వతహాగా మరియు స్వభావిక అనుభూతులు అయిపోతాయి. అందువలన అటువంటి ఆత్మలను సహజయోగి, సహజజ్ఞాని, సహజధారణామూర్తి అని అంటారు. మూడు సబ్జక్టులకి సంబంధం ఉంది. ఎవరి దగ్గరైతే ఇన్ని అనుభూతుల ఖజానా సంపన్నంగా ఉంటుందో, అటువంటి సంపన్న మూర్తులు స్వతహాగానే మాస్టర్‌దాతగా అవుతారు. దాత అంటే సేవాధారి. దాతలు ఇవ్వకుండా ఉండలేరు. దాతస్థితి యొక్క సంస్కారం ద్వారా స్వతహాగానే సేవాసబ్జక్టు ప్రత్యక్షంలోకి స్వతహాగా వస్తుంది. కనుక నాల్గింటికి సంబంధం ఉంది కదా! కొంతమంది అంటారు - నాలో జ్ఞానం బాగా ఉంది కానీ ధారణలో లోపం ఉంది అని. అటువంటి వారిని జ్ఞాని అని అంటారా? జ్ఞానమైతే ఇతరులకు కూడా ఇస్తున్నారు కదా! ఉంది కనుకే ఇస్తున్నారు.

1. అర్ధంచేసుకోవటం, 2. స్వరూపంలోకి తీసుకురావటం. అర్థం చేసుకోవటంలో అందరూ తెలివైనవారే మరియు అర్థం చేయించటంలో కూడా అందరూ తెలివైనవారే కానీ నెంబర్‌వన్ అవ్వాలంటే జ్ఞాన, యోగాలను స్వరూపంలోకి తీసుకురండి. అప్పుడు నెంబర్‌వారీగా అవ్వరు, నెంబర్‌వన్‌గా అవుతారు. చెప్పాను కదా- ఈరోజు సత్యశిక్షకుడు నలువైపుల ఉన్న తన ఈశ్వరీయవిద్యార్థులను చూస్తున్నారు. ఏమి చూసారు? అందరు నెంబర్‌వన్‌గా కనిపించారా లేదా నెంబర్‌వారీగా కనిపించారా? ఫలితం ఎలా ఉండి ఉంటుంది? లేదా నెంబర్‌వన్ అయితే ఒక్కరే అవుతారు కదా కనుక మేము నెంబర్‌వారీలోకే వస్తాము అనుకుంటున్నారా? మొదటి తరగతిలోకి అయితే రావచ్చుకదా! దానిలో ఒకరే ఉండరు. కనుక పరిశీలన చేసుకోండి - ఒకవేళ ఏ విషయంలోనైనా స్థితి అలజడి అవుతుంది అంటే మాటిమాటికి పురుషార్థంలో శ్రమ చేయవలసి వస్తుందంటే దీని ద్వారా ఏమి రుజువు అవుతుందంటే - జ్ఞానం అనే ముఖ్యసబ్జక్టు యొక్క రెండు మాటలైన రచయిత మరియు రచన యొక్క చదువుని స్వరూపంలోకి తీసుకురాలేదు. అని. ముఖ్య పంస్కారం లేదా ముఖ్య స్వభావంగా, సహజ స్వభావ రూపంలో జీవితంలోకి తీసుకురాలేదు.

బ్రాహ్మణజీవితం యొక్క స్వతహా స్వభావ, సంస్కారమే - యోగిజీవితం, జ్ఞానిజీవితం. జీవితం అంటే నిరంతరం మరియు సదా ఉంటుంది. జీవితం అంటే 8 లేదా 4 గంటలు ఉండదు. ఈరోజు 10 గంటలు యోగం చేసాము, 12 గంటలు యోగం చేసాము, 2గంటలు యోగం చేసాము అంటే యోగం జోడించే యోగులే కానీ యోగిజీవితం కలిగిన యోగులు కాదు. విశేషంగా సంఘటిత రూపంలో యోగంలో ఎందుకు కూర్చుంటారంటే - సర్వుల యోగశక్తి ద్వారా, వాయుమండలం ద్వారా బలహీనపురుషార్థులను మరియు విశ్వంలోని సర్వాత్మలను యోగశక్తి ద్వారా పరివర్తన చేయాలి అని. అందువలన ఇది కూడా అవసరం. అంతే కానీ తెగిపోయిన మీ యోగాన్ని జోడించుకోవడానికి కాదు. యోగభట్టీలో సంఘటిత శక్తి కూడా సేవ కోసమే కానీ మన సంబంధాన్ని తిరిగి జోడించుకోవడానికి కాదు. ఒకవేళ మీరు బలహీనంగా ఉంటే దీని కోసమే కూర్చుంటారు, కానీ యోగి ఆత్మ అయితే మాస్టర్ సర్వశక్తివాన్, మాస్టర్ విశ్వకల్యాణకారియై సర్వులకు సహయోగాన్నిచ్చే సేవ చేస్తారు. కనుక చదువు అంటే స్వరూపంగా అవ్వటం. మొదటి

Created by Universal Document Converter

ఈరోజు దీపావళి జరుపుకోవడానికి వచ్చారు. జరుపుకోవటం అంటే అర్ధం ఏమిటి? దీపావళికి ఏం చేస్తారు? దీపాలు వెలిగిస్తారు. ఈరోజుల్లో అయితే లైట్స్ వెలిగిస్తున్నారు. లైట్ దగ్గరికి ఏమి వస్తాయి? పురుగులు వస్తాయి. దీపపు పురుగుల విశేషత ఏమిటి? బలి అవ్వటం. కనుక దీపావళి జరుపుకోవటం అంటే అర్ధం ఏమయ్యింది? బలి అయిపోయారా లేదా ఈరోజు అవ్వాలా? అయిపోయారా లేదా అవ్వాలా? (అయిపోయాము) అయితే దీపావళి జరుపేసుకున్నారు మరలా ఎందుకు జరుపుకుంటున్నారు? బలి అయిపోయినప్పుడు దీపావళి జరుపుకున్నట్లే. లేదా మధ్యమధ్యలో చక్రం తిరుగుతున్నారా? బలి అయిపోయారు కానీ ఇప్పుడు కొద్దిగా రెక్కలు ఉన్నాయి, వాటితో చుట్టూ తిరుగుతూ ఉన్నారు. కనుక చుట్టూ తిరగటం అంటే మాయ యొక్క ఏదొక రూపంతో ఎదురుదెబ్బ తినటం. మాయతో ఎదురుదెబ్బ తింటున్నారా లేదా మాయను ఓడిస్తున్నారా? లేదా అప్పుడప్పుడు విజయం పొందుతూ, అప్పుడప్పుడు ఎదురుదెబ్బ తింటున్నారా?

దీపావళి అంటే మీ స్మృతిచిహ్నాన్నే జరుపుకుంటున్నారు. మీ స్మృతిచిహ్నామే కదా! లేదా ముఖ్య ఆత్మల స్మృతిచిహ్నాం మరియు మీరు కేవలం చూసేవారా? మీ అందరి స్మృతిచిహ్నాం. అందువలనే ఈరోజుల్లో చాలా మంది అజ్ఞానంతో దీపాలకు బదులు చిన్నచిన్న బల్బులు వెలిగిస్తున్నారు. దీపాలు అయితే తక్కువ సంఖ్యలో వెలిగిస్తారు, కానీ మీ సంఖ్య చాలా ఎక్కువ కదా! కనుక అందరి స్మృతిచిహ్నాంగా చిన్న చిన్న బల్బులు చాలా వెలిగిస్తున్నారు. అంటే మీ స్మృతిచిహ్నాన్ని జరుపుకుంటున్నారు. దీపాలను చూసినప్పుడు ఇది మా స్మృతిచిహ్నామే అని అనుకుంటున్నారా? స్మృతి వస్తుందా? సంగమయుగం యొక్క విశేషత ఇదే - చైతన్య దీపాలు తమ స్మృతిచిహ్నాలైన జడ దీపాలను చూస్తున్నారు. చైతన్యంగా మీరు ఉన్నారు మరియు జడమైన స్మృతిచిహ్నాన్ని చూస్తున్నారు. ఇలా ఏ రోజైతే దీపావళి జరుపుకుంటారో అదే వాస్తవిక తిధి. ఈ తిధి అయితే ప్రపంచంవారు నిర్ణయించారు కానీ మీ తిధి మీదే. అందువలన ఏ రోజైతే బ్రాహ్మణులైన మీరు ఇటువంటి దీపావళిని జరుపుకుంటారో అదే సత్యమైనతిధి. కనుక దేని కొరకు అయినా తిధిని నిర్ణయించేటప్పుడు ఎవరిని అడుగుతారు? బ్రాహ్మణులనే అడుగుతారు. ఈరోజు బాప్‌దాదా దేశ, విదేశాలలో సదా వెలిగుతూ ఉండే దీపాలకు దీపావళి శుభాకాంక్షలు ఇస్తున్నారు, అభినందనలు చెప్తున్నారు. దీపావళి శుభాకాంక్షలు అంటే నిండుగా, సంపన్నంగా, అయ్యే శుభాకాంక్షలు.

**ఇటువంటి సదా జాగృతిజ్యోతులుగా ఉండేవారికి, సదా స్వయం ప్రకాశ స్వరూపమై అనేకుల అంధకారాన్ని తొలగించే సత్యమైన దీపాలకు, సదా నాలుగు సబ్జక్టులను వెనువెంట జీవితంలోకి తీసుకువచ్చేవారికి, అన్ని సబ్జక్టులలో నెంబర్‌వన్ లక్ష్యాన్ని లక్షణాలోకి తీసుకువచ్చేవారికి, ఈవిధమైన జ్ఞాని ఆత్మలకు, యోగి ఆత్మలకు, దివ్య గుణస్వరూప ఆత్మలకు, నిరంతర సేవాధారులకు, శ్రేష్ఠ విశ్వకళ్యాణకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# ఆత్మిక హోదాతో సంపన్న ఆత్మల గుర్తులు .... 3-11-92

## సదా బ్రహ్మాబాబాను అనుసరించే ఉన్నత ఆత్మలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన ఆత్మిక ఉన్నత కుటుంబాన్ని చూస్తున్నారు. కల్పమంతటిలో మీరే అందరికంటే ఉన్నత ఆత్మలు. మామూలుగా కూడా హద్దులో రాజ్యాధికారి యొక్క ఉన్నత కుటుంబానికి చాలా మహిమ ఉంటుంది కానీ ఆత్మిక ఉన్నత కుటుంబీకులుగా కేవలం మీకే మహిమ ఉంది. ఉన్నత కుటుంబంలోని ఆత్మలైన మీరు ఆదికాలంలో మరియు అనాదికాలంలో మరియు వర్తమాన సంగమయుగంలో కూడా ఆత్మిక హోదా కలిగినవారు. అనాది కాలం అనగా మధుర ఇంటిలో కూడా విశేషాత్మలైన మీ ఆత్మీయత యొక్క మెరుపు, ప్రకాశం ఇతరాత్మలకంటే శ్రేష్ఠంగా ఉంటుంది. ఆత్మలన్నీ మెరిసే జ్యోతిస్వరూపాలే అయినప్పటికీ మీ ఆత్మిక హోదా యొక్క మెరుపు అలౌకికమైనది. ఎలా అయితే సాకార ప్రపంచంలో ఆకాశంలో నక్షత్రాలన్నీ మెరుస్తూ కనిపిస్తాయి కానీ కొన్ని విశేషంగా మెరిస్తూ అందరినీ స్వతహాగానే ఆకర్షిస్తాయి. లైట్ ఉన్నా కానీ వాటి ప్రకాశం విశేషంగా మెరుస్తూ కనిపిస్తుంది. అదేవిధంగా అనాదికాలం పరంధామంలో కూడా ఆత్మికసితారలైన మీ మెరుపు అంటే ఆత్మికహోదా యొక్క కాంతి విశేషంగా అనుభవం అవుతుంది. ఇదేవిధంగా ఆదికాలం సత్యయుగం అంటే స్వర్గంలో మీరు విశ్వమహారాజు యొక్క ఉన్నత కుటుంబానికి అధికారిగా అవుతారు. ప్రతి రాజుకి ఉన్నతకుటుంబం ఉంటుంది.

మీ ఉన్నతకుటుంబం యొక్క హోదా మరియు దేవాత్మల హోదా మొత్తం కల్పంలో ఇక ఏ ఉన్నత కుటుంబానికి ఉండదు. ఇంత శ్రేష్ఠ హోదాను చైతన్యరూపంలో పొందారు కనుక మీ జడచిత్రాలకు కూడా ఎంత హోదాతో పూజ జరుగుతుంది! మొత్తం కల్పంలో ఇటువంటి హోదా ఏ ధర్మపితకి, ధరాత్మకి లేదా మహాన్‌ఆత్మకి ఇటువంటి పూజ జరుగదు. అయితే ఆలోచించండి - జడచిత్రాలకే అంత ఉన్నతమైన పూజ జరుగుతుంటే చైతన్యంలో ఎంత ఉన్నత కుటుంబీకులు అవుతారు! ఇంత ఉన్నతులేనా? లేదా అవుతున్నారా? ఇప్పుడు సంగమయుగంలో కూడా ఆత్మికహోదా అంటే ఫరిస్తా స్వరూపంగా అవుతున్నారు, ఆత్మిక తండ్రి యొక్క ఆత్మిక ఉన్నత కుటుంబీకులు అవుతున్నారు. ఇలా అనాదికాలం, ఆదికాలం మరియు సంగమయుగీ కాలం - మూడు కాలాలలో నెంబర్‌వన్ ఉన్నతులు అవుతున్నారు. మేము మూడుకాలాలలో కూడా ఆత్మికహోదా కలిగిన ఆత్మలం అనే నషా ఉంటుందా?

ఈ ఆత్మిక హోదాకి పునాది ఏమిటి? సంపూర్ణ పవిత్రత. సంపూర్ణ పవిత్రతయే హోదా. కనుక మిమ్మల్ని మీరు అడగండి - ఆత్మికహోదా యొక్క మెరుపు నా రూపం ద్వారా అందరికీ అనుభవం అవుతుందా? ఆత్మిక హోదా యొక్క నిశ్చయం ప్రతి చరిత్ర ద్వారా అనుభవం అవుతుందా? లౌకిక ప్రపంచంలో కూడా వారు ఎవరో తెలియనప్పటికీ అల్పకాలిక హోదా అనేది ముఖం ద్వారా, నడవడిక ద్వారా అనుభవం అవుతంది. అదేవిధంగా ఆత్మిక హోదా కూడా గుప్తంగా ఉండదు, కనిపిస్తుంది. కనుక ప్రతి ఒక్కరు జ్ఞానమనే దర్పణంలో మిమ్మల్ని మీరు చూసుకోండి - నా ముఖంలో, నడవడికలో హోదా కనిపిస్తుందా లేదా సాధారణ ముఖం, సాధారణ నడవడిక కనిపిస్తుందా? ఎలా అయితే సత్యమైన వజ్రం తన మెరుపుతో ఎక్కడా దాగదు, అలాగే

Created by Universal Document Converter

ఆత్మిక మెరుపు కలిగినవారు, ఆత్మిక హోదా కలిగినవారు దాగలేరు. కొంతమంది పిల్లలు తమని తాము సంతోషపరుచుకునేటందుకు అనుకుంటున్నారు మరియు అంటున్నారు కూడా – మేము గుప్త ఆత్మలం అందువలన మమ్మల్ని ఎవరూ గ్రహించడంలేదు, సమయం వస్తే తెలుస్తుంది" అని. గుప్తపురుషార్ధం అనేది చాలా మంచి విషయం. కానీ గుప్తపురుషార్ధుల మెరుపు మరియు నిశ్చయం లేదా ఆత్మికహోదా యొక్క కాంతి ఇతరులకు తప్పక అనుభవం చేయిస్తుంది. స్వయానికి స్వయం ఎంత గుప్తంగా ఉంచుకున్నా కానీ వారి మాట, సంబంధ సంపర్కాలు, ఆత్మిక వ్యవహారం యొక్క ప్రభావం వారిని ప్రత్యక్షం చేస్తుంది. దీనినే ప్రపంచం వారు సాధారణ మాటలలో మాట మరియు నడవడిక అంటారు. స్వయానికి స్వయం ప్రత్యక్షం చేసుకోరు, గుప్తంగా ఉంచుకుంటారు – ఇది నిర్మానత యొక్క విశేషత. కానీ ఇతరులు వారి మాట–నడవడిక ద్వారా తప్పక అనుభవం చేసుకుంటారు. వీరు గుప్తపురుషార్ధి అని ఇతరులు అంటారు. నేను గుప్తపురుషార్ధిని అని మీకు మీరు చెప్పుకుంటే అది గుప్తంగా ఉంచినట్లా లేదా ప్రత్యక్షం చేసినట్లా? గుప్తం అని అంటున్నారు కానీ నేను గుప్త పురుషార్ధిని అని చెప్తున్నారు. అంటే అది గుప్తంగా ఉంచినట్లు అయ్యిందా? గుప్తపురుషార్ధులైన మమ్మల్ని నిమిత్త దాదీలు తెలుసుకోవటం లేదు అని చాలామంది ఉత్తరాలలో కూడా వ్రాస్తుంటారు. ముందు ముందు మేము ఏం చేస్తామో, ఏమి జరుగుతుందో చూడండి అని కూడా వ్రాస్తారు. ఇది గుప్తంగా ఉంచినట్లా లేదా ప్రత్యక్షం చేసినట్లా? గుప్తపురుషార్ధులు తమని తాము గుప్తంగా ఉంచుకుంటారు, ఇది చాలా మంచిది. కానీ మీరు వర్ణన చేయకండి, ఇతరులు మిమ్మల్ని అనాలి. మీకు మీరే చెప్పుకుంటే దీనిని ఏమంటారు? (గొప్పలు చెప్పుకోవటం) గొప్పలు చెప్పుకునేవారిగా అవ్వటం చాలా సహజం కదా! ఏమి విన్నారు? ఆత్మిక హోదాతో ఉండాలి.

ఉన్నత ఆత్మలు 1. సదా నిండుగా, సంపన్నంగా ఉంటారు. సంపన్నతకు గుర్తు – సదా తృప్తి ఆత్మగా ఉంటారు. తృప్తి ఆత్మ ప్రతి పరిస్థితిలో, ప్రతి ఆత్మ యొక్క సంబంధ, సంపర్కంలోకి వస్తూ, అన్నీ తెలిసి ఉండి కూడా సంతుష్టంగా ఉంటుంది. ఎవరు ఎంత అసంతుష్టం చేసే పరిస్థితులను వారి ఎదురుగా తీసుకువచ్చినా కానీ సంపన్న, తృప్తి ఆత్మ అసంతుష్టం చేసేవారిని కూడా సంతుష్టతా గుణాన్ని సహయోగ రూపంలో ఇస్తుంది. అటువంటి ఆత్మ పట్ల కూడా దయాహృదయులై శుభభావన, శుభకామనల ద్వారా వారిని కూడా పరివర్తన చేసే ప్రయత్నం చేస్తుంది. ఆత్మిక హోదా కలిగిన ఆత్మల శ్రేష్టకర్మ ఇదే. స్థూలంగా ఉన్నతమైన ఆత్మలు ఎప్పుడూ కూడా చిన్న చిన్న విషయాలలో, చిన్నచిన్న వస్తువుల గురించి తమ బుద్ధిని లేదా సమయాన్ని ఉపయోగించరు, చూస్తూ కూడా చూడరు, వింటూ కూడా వినరు. అదేవిధంగా ఆత్మిక హోదా కలిగిన ఆత్మ ఉన్నతం కాని చిన్న చిన్న విషయాలలో తన బుద్ధిని, సమయాన్ని ఉపయోగించదు. హోదా అంటే తుచ్ఛమైన విషయాలలోకి దృష్టి వెళ్ళకపోవటం అని ప్రపంచం వారు కూడా అంటారు. అదేవిధంగా ఆత్మిక హోదాలో ఉండే ఆత్మల నోటి నుండి ఎప్పుడూ వ్యర్ధ లేదా సాధారణ మాటలు రావు, ప్రతి మాట యుక్తీ యుక్తంగా ఉంటుంది. యుక్తీయుక్తం అంటే – వ్యర్ధభావానికి అతీతంగా అవ్యక్తభావం మరియు అవ్యక్తభావన. దీనినే హోదా అంటారు. ఈ సమయం యొక్క ఈ హోదాయే భవిష్యత్తులో ఉన్నత కుటుంబంలోకి వెళ్ళే అధికారిగా చేస్తుంది. కనుక వృత్తి ఉన్నతంగా ఉందా? అని పరిశీలించుకోండి. వృత్తి ఉన్నతంగా ఉండటం అంటే "సదా శుభభావన, శుభకామన" యొక్క వృత్తితో ప్రతి ఆత్మతో వ్యవహరించాలి. ఉన్నతదృష్టి అంటే సదా ఫరిస్తా

Created by Universal Document Converter

రూపంలో ఇతరులను కూడా ఫరిస్తారూపంలో చూడాలి. కృతి అంటే కర్మలో సదా సుఖం ఇవ్వాలి, సుఖం తీసుకోవాలి. ఈ శ్రేష్టకర్మ అనుసారంగా సంపర్కంలోకి రావాలి. ఇలా ఉన్నతంగా అయ్యారా? లేక అవ్వాలా? బ్రహ్మాబాబా యొక్క మాట, ముఖం మరియు నడవడికలో హోదాను చూసారు కదా! ఆవిధంగా బ్రహ్మాబాబాని అనుసరించండి. సాకారాన్ని అనుసరించడం సహజం కదా! బ్రహ్మాబాబాను అనుసరిస్తే శివబాబాను అనుసరించినట్లే. ఒకరిని అయితే అనుసరించగలరు కదా! బాబా సమానంగా అయ్యే పాయింట్స్ రోజూ వింటున్నారు. వినటం అంటే అనుసరించడం. కాపీ చేయటం సహజంగా ఉంటుంది కదా? లేదా కాపీ చేయటం కూడా రాదా?

బాప్‌దాదా ఈరోజు నవ్వుకుంటున్నారు - మదువనం వస్తే విశేషంగా గురువారం రోజు ఏం చేస్తారు? 1. భోగ్ చేస్తారు, ఇంకేమి చేస్తారు? అది కేవలం మధువనంలోనే చేస్తారు. జీవించి ఉండి కూడా చనిపోయినట్లుగా భోగ్ చేయించుకుంటారు. మీరందరు జీవిస్తూ చనిపోయిన భోగ్ చేయించుకున్నారా? బాప్‌దాదా నవ్వుకుంటున్నారు - 'జీవిస్తూ చనిపోయాము' అని జరుపుకోవటం సహజం అంటే స్టేజ్‌పై కూర్చున్నారు, తిలకం పెట్టించుకున్నారు, చనిపోయారు. కానీ జీవిస్తూ చనిపోవటం అంటే పాత సంస్కారాలతో చనిపోవటం. పాతసంస్కారం, పాత ప్రపంచం యొక్క ఆకర్షణతో చనిపోవాలి; జీవిస్తూ చనిపోవటం అంటే ఇదే. భోగ్ చేయించుకున్నారు, బండారీలో జమ చేసేసారు మరియు జీవిస్తూ చనిపోవటం అయిపోయింది, ఇది అయితే చాలా సహజం. కానీ చనిపోయారా? పాతప్రపంచం మరియు పాతసంస్కారాలతో సదాకాలికంగా సంకల్పం మరియు స్వప్నంలో కూడా చనిపోయినట్లు జరుపుకోవాలి ఇలా జీవిస్తూ చనిపోవటం అనేది ఎవరు మరియు ఎప్పుడు జరుపుకుంటారు? ఒకవేళ స్టేజ్‌పై కూర్చోపెడితే అందరూ కూర్చుంటారు. స్టేజ్‌పై కూర్చోవటం అనేది సామాన్య విషయం. కానీ బుద్ధిని కూర్చోపెట్టాలి. దీనినే యదార్ధంగా జీవిస్తూ చనిపోవటం అంటారు. చనిపోయారు; చనిపోవటం అంటే పరివర్తన అవ్వటం. ఇలా జీవిస్తూ చనిపోవడానికి ఎంతమంది తయారవుతారు? మరలా సెంటర్‌కి వెళ్ళి ఏం చేయము అనుకోలేదు కానీ అయిపోయింది అంటారా? ఇక్కడ జీవిస్తూ చనిపోయినట్లు జరుపుకుని వెళ్తారు మరలా ఏదైనా విషయం వచ్చేసరికి జీవించేస్తున్నారు. ఇలా చేయకూడదు.

స్మృతిచిహ్నంలో కూడా చూపిస్తారు-రావణుని ఒక తల నరుకుతుంటే రెండవది వస్తున్నట్లు. అలాగే ఇక్కడ కూడా ఒక విషయం సమాప్తి అవుతుంటే రెండవ విషయం పుట్టుకొస్తుంది, మేము అయితే రావణుని చంపేసాము, మరలా ఎక్కడి నుండి వచ్చాడో అని అనుకుంటున్నారు. కానీ ముఖ్య పునాదిని సమాప్తి చేయని కారణంగా ఒక రూపాన్ని మార్చి మరో రూపంలో వచ్చేస్తాడు. కనుక పునాదిని సమాప్తి చేసేస్తే రూపం మార్చుకుని మాయ యుద్ధం చేయదు, సదాకాలికంగా వీడ్కోలు తీసుకుంటుంది. ఎలా తయారవ్వాలో అర్ధమైందా? ఆత్మిక హోదా కలిగినవారిగా అవ్వాలి. ప్రతి కర్మ ఆత్మిక ఉన్నత కుంటుంబం అనుసారంగా ఉందా? అని పరిశీలించుకోండి. ఎప్పుడైతే 99% మాట, కర్మ మరియు సంకల్పం ఉన్నతంగా అవుతాయో అప్పుడే భవిష్యత్తులో ఉన్నత కుటుంబంలోకి వస్తాము అని భావించండి. మేము వచ్చేస్తాము అని అనుకోకండి. సంపన్నంగా అవ్వకపోతే 1% అవకాశం ఇస్తున్నాను. కానీ 99% ఉన్నత సంస్కారం, మాట మరియు సంకల్పం స్వతహాగా ఉండాలి. మాటిమాటికి యుద్ధం చేయకూడదు, స్వతహా సంస్కారం అయిపోవాలి. మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న ఆత్మికహోదా కలిగిన ఉన్నత ఆత్మలకు, సదా పవిత్రత ద్వారా హోదా అనుభవం చేసుకునేవారికి, సదా ఫరిస్తాస్వరూపం యొక్క సంస్కారాన్ని ప్రత్యక్ష స్వరూపంలోకి తీసుకువచ్చే ఆత్మలకు, సదా బ్రహ్మాబాబాను అనుసరించే ఆత్మలకు, సదా బ్రాహ్మణ ప్రపంచంలో బ్రాహ్మణ సంస్కారాన్ని అనుభవం చేసుకునే ఆత్మిక ఉన్నత పరివారానికి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## భవిష్య విశ్వరాజ్యానికి ఆధారం – సంగమయుగం యొక్క స్వరాజ్యం .... 12-11-92

విశ్వరచయిత బాప్‌దాదా తన యొక్క స్వరాజ్యాధికారి పిల్లలతో మాట్లాడుతున్నారు-

ఈరోజు విశ్వరచయిత బాప్‌దాదా తన స్వరాజ్యాధికారి పిల్లలను చూస్తున్నారు. వర్తమాన సంగమయుగంలో స్వరాజ్యధికారి మరియు భవిష్యత్తులో విశ్వరాజ్యధికారిగా అవుతున్నారు. ఎందుకంటే స్వరాజ్యం ద్వారానే విశ్వరాజ్యం యొక్క అధికారాన్ని పొందుతున్నారు. ఈ సమయంలో స్వరాజ్య ప్రాప్తి యొక్క అనుభవం భవిష్య విశ్వరాజ్యం కంటే చాలా శ్రేష్టమైనది! డ్రామా అంతటిలో రాజ్యాధికారి అయ్యి రాజ్యం చేస్తూ వస్తారు. అన్నింటికంటే శ్రేష్టమైనది, మొదటిది స్వరాజ్యం. దీని ఆధారంగానే స్వరాజ్యాధికారి ఆత్మలైన మీరు సత్య,త్రేతాయుగాలలో అనేక జన్మల వరకు విశ్వరాజ్యాధికారి అవుతున్నారు. మొదటిది స్వరాజ్యం, ఆ తర్వాత అర్ధకల్పం విశ్వరాజ్యాధికారి మరియు ద్వాపరయుగం నుండి రాజ్యం అయితే ఉంటుంది కానీ విశ్వరాజ్యం ఉండదు, దేశానికి రాజులుగా అవుతారు. విశ్వమంతా ఒకే రాజ్యం అనేది కేవలం సత్యయుగంలోనే ఉంటుంది. మూడు రకాలైన రాజ్యాల గురించి చెప్పాను. రాజ్యం అంటే సర్వఅధికారాల ప్రాప్తి. సత్యయుగం, త్రేతాయుగం యొక్క రాజ్యనీతి, ద్వాపరయుగం యొక్క రాజ్యనీతి మరియు సంగమయుగం యొక్క స్వరాజ్య నీతి; మూడింటి గురించి బాగా తెలుసు కదా!

సంగమయుగం యొక్క రాజ్యనీతి అంటే ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ స్వరాజ్యాధికారి అవుతుంది. ప్రతి ఒక్కరు రాజయోగి. అందరూ రాజయోగులా లేదా ప్రజాయోగులా? రాజయోగులు కదా! రాజయోగి అంటే రాజుగా అయ్యే యోగి. స్వరాజ్యాధికారి ఆత్మల యొక్క విశేషనీతి – ఎలా అయితే రాజు తన యొక్క సేవా సహయోగులకు, ప్రజలకు ఏవిధంగా, ఏ ఆజ్ఞ ఇస్తే ఆ ఆజ్ఞ ప్రమాణంగా, ఆ నీతి ప్రమాణంగా ఆ సహయోగులు లేదా ప్రజలు కార్యం చేస్తారు. అదేవిధంగా స్వరాజ్యధికారి ఆత్మలైన మీరు మీ యోగశక్తి ద్వారా ప్రతి కర్మేంద్రియాన్ని ఎలా ఆజ్ఞాపిస్తే అలా ప్రతి కర్మేంద్రియం మీ ఆజ్ఞానుసారం నడుస్తుంది. కేవలం ఈ స్థూలశరీరం యొక్క కర్మేంద్రియాలే కాదు కానీ మనస్సు, బుద్ధి, సంస్కారాలు కూడా రాజ్యాధికారులైన మీ ఆజ్ఞానుసారం నడుస్తాయి.

Created by Universal Document Converter

ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా మనస్సు అంటే సంకల్పశక్తిని అక్కడ స్థితులు చేయగలుగుతున్నారా? అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలకు కూడా రాజ్యాధికారి. సంస్కారాలకు వశం కాకూడదు కానీ సంస్కారాలను మీ వశం చేసుకుని శ్రేష్ట నీతి ప్రకారం కార్యంలో ఉపయోగిస్తున్నారు, శ్రేష్ట సంస్కారాల ప్రమాణంగా సంబంధ, సంపర్కంలోకి వస్తున్నారు. స్వరాజ్యం యొక్క నీతి ఏమిటంటే మనస్సు, బుద్ధి, సంస్కారం మరియు కర్మేంద్రియాలపై స్వ అంటే ఆత్మ యొక్క అధికారం ఉండాలి. ఒకవేళ ఏదైనా కర్మేంద్రియం అంటే అప్పుడప్పుడు కళ్ళు మోసం చేస్తున్నాయి, అప్పుడప్పుడు మాట మోసం చేస్తుంది, వాణీ అంటే నోరు మోసం చేస్తుంది, సంస్కారాలు మీ అదుపులో ఉండటంలేదు అంటే అటువంటి వారిని స్వరాజ్యాధికారి అని అనరు, స్వరాజ్యాధికారిగా అయ్యే పురుషార్ధం చేసే పురుషార్ధులు అని అంటారు. అధికారి కాదు కానీ పురుషార్ధి. వాస్తవానికి రాజ్యాధికారి ఆత్మకు స్వప్నంలో కూడా ఏ కర్మేంద్రియం లేదా మనస్సు, బుద్ధి, సంస్కారాలు మోసం చేయలేవు. ఎందుకంటే వారు అధికారి, అధికారి ఎప్పుడూ ఆధీనం అవ్వరు. ఆధీనం అయితే అధికారిగా అయ్యే పురుషార్ధి అని అర్ధం. నేను పురుషార్ధినా లేదా అధికారినా అని మిమ్మల్ని మీరు అడగండి. అధికారి అయిపోయారా లేదా అవుతూ ఉన్నారా? స్వరాజ్యం యొక్క ఆత్మికనషా ఏమి అనుభవం చేయిస్తుంది? ఏవిధంగా అవుతున్నారు? నిశ్చింతా చక్రవర్తులు. అందరికంటే ఉన్నతమైన చక్రవర్తి - నిశ్చింతా చక్రవర్తి మరియు అన్నింటికంటే ఉన్నతమైన రాజ్యం నిశ్చింతా రాజ్యం. నిశ్చింతా రాజ్యాధికారి ముందు ఈ విశ్వరాజ్యం ఏమీ గొప్పకాదు. నిశ్చింతా రాజ్యం యొక్క అధికారం అతి శ్రేష్టమైనది మరియు సుఖమయమైనది. రాజ్యమే నిశ్చింత కనుక నిశ్చింతగా అనుభవం అవుతుంది కదా! లేదా అప్పుడప్పుడు క్రిందికి వచ్చేస్తున్నారా? సదా ఆత్మిక నషాలో నిశ్చింతాచక్రవర్తులం అని అధికారంలో ఉండండి, క్రిందికి రాకండి. చూడండి! ఈనాటి రాజ్యంలో కూడా కుర్చీపై కూర్చుంటేనే వారికి అధికారం ఉంటుంది, రేపు కుర్చీ దిగిపోతే వారికి అధికారం ఉంటుందా? సాధారణంగా అయిపోతారు. మీరు కూడా స్వరాజ్యం యొక్క నషాలో ఉంటున్నారు, అకాల సింహాసనాధికారిగా ఉంటున్నారు. అందరి దగ్గర సింహాసనం ఉంది కదా! మరి సింహాసనాన్ని ఎందుకు వదిలేస్తున్నారు? సదా సింహాసనాధికారిగా ఉండండి, ఆత్మిక నషాలో ఉండండి. అకాల సింహాసనం - అమృతసర్‌లో ఉండే అకాల సింహాసనం కాదు, ఇది మన అకాల సింహాసనం. ఈ అకాల సింహాసనం అందరి దగ్గర ఉంది. ఈ అకాల సింహాసనాధికారి, స్వరాజ్యాధికారిగా ఎవరు తయారుచేసారు? బాబా ప్రతి ఒక్క బ్రాహ్మణ బిడ్డను సింహాసనాధికారి రాజుగా చేసేసారు.

సృష్టిచక్రం అంతటిలో ఇటువంటి తండ్రి ఎవరైనా ఉంటారా - తన పిల్లలందరు రాజులే. లక్ష్మీ,నారాయణులు కూడా అలా తయారు కాలేరు. పరమాత్మ తండ్రియే అంటారు - నా పిల్లలందరు 'రాజా పిల్లలు' అని. ప్రపంచంలోవారు కూడా వీరు రాజా పిల్లలు అంటారు కానీ వారు సేవాధారి అయినా లేదా ఏవిధంగా అయినా కానీ బాబూ! రాజా! అంటారు. కానీ ఈ సమయంలో మీరు ప్రత్యక్షంలో రాజయోగి అంటే రాజా పిల్లలుగా అవుతున్నారు. కనుక బాబాకి కూడా నషాగా ఉంది మరియు పిల్లలకు కూడా నషాగా ఉంది. కనుక స్వరాజ్యనీతి ఏమి అయ్యింది? స్వయంపై రాజ్యం అంటే ప్రతి కర్మేంద్రియంపై అధికారిగా ఉండాలి. చూడాలనుకోలేదు కానీ చూసేసాము, కళ్ళు తెరిచి ఉన్నాయి కదా కనుక చూసేశాం, చెవులకు తలుపులు లేవు కనుక చెవిలోకి ఆ

Created by Universal Document Converter

విషయం పడింది అంటున్నారు, కానీ ఉన్నవి రెండు చెవులు కదా! ఒకవేళ ఒక చెవితో అటువంటి విషయం విన్నా కానీ మరో చెవితో ఆ విషయాన్ని వదిలేసే మార్గం ఉంది కదా! అందువలన భారతదేశంలోనే విశేషంగా బాపూజీ స్మృతిలో ఒక చిత్రం తయారై ఉంది - చెడు చూడకండి, చెడు వినకండి, చెడు మాట్లాడకండి. మూడింటిని చూపిస్తారు, కానీ మీరు నాలుగు చూపిస్తారు. చెడు ఆలోచచకండి అని. ఎందుకంటే మొదట ఆలోచిస్తారు, తర్వాత మాట్లాడతారు ఆ తర్వాత చూస్తారు. అందువలన నియంత్రణాశక్తి మరియు పరిపాలనాశక్తి ఉంచుకోండి. రాజా అంటే పరిపాలనాశక్తి ఉండాలి. రాజుగా ఉండి పరిపాలనాశక్తి లేకపోతే అటువంటి వారిని రాజుగా ఎవరు అంగీకరిస్తారు? కనుక స్వరాజ్యం అంటే పరిపాలనాశక్తి మరియు నియంత్రణాశక్తి ఉండాలి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - కొంతమంది పిల్లలు పరిశీలించడంలో చాలా తెలివైనవారిగా ఉంటున్నారు. ఏదైనా పొరపాటు జరిగితే, నీతిప్రమాణంగా లేనిది, ఇది చేయకూడదు, ఇది సత్యం కాదు, యదార్ధం కాదు, అయదార్ధం, వ్యర్ధం అని అర్ధం చేసుకుంటున్నారు అయినప్పటికీ చేస్తూ ఉన్నారు మరియు చేస్తున్నారు కూడా. దీనిని ఏమంటారు? ఏ శక్తి యొక్క లోపం?నియంత్రణా శక్తి లేదు. కారుని నడిపించేటప్పుడు కూడా ప్రమాదం జరగబోతుంది అని చూస్తూ ఉంటారు, బ్రేక్ వేయాలనుకుంటారు కానీ బ్రేక్ పడకపోతే తప్పక దుర్ఘటన జరుగుతుంది కదా! బ్రేక్ ఉంది కానీ శక్తివంతంగా లేదు, బ్రేక్ ఇక్కడ పడడానికి బదులు అక్కడ పడితే ఏమౌతుంది? అంత సమయం అదుపు తప్పుతుంది కదా! అంటే అప్పుడు అనుకున్నా కానీ చేయలేకపోయినట్లు. బ్రేక్ వేయలేకపోవచ్చు లేదా బ్రేక్ శక్తివంతంగాలేక వేసినా కానీ సరిగ్గా పడకపోవచ్చు. కనుక పరిశీలించుకోండి. ఎత్తయిన పర్వతాలు ఎక్కుతున్నప్పుడు ఏమి వ్రాసి ఉంటుంది? బ్రేక్‌ని పరిశీలించుకోండి అని. ఎందుకంటే బ్రేక్ అనేది రక్షణకు సాధనం. నియంత్రణాశక్తి లేదా బ్రేక్ వేయటం అంటే ఇక్కడ బ్రేక్ వేస్తే అక్కడ పడటం అని కాదు అర్ధం. కొంతమంది వ్యర్ధాన్ని అదుపు చేసుకోవాలను కుంటున్నారు, ఇది తప్పు అని అనుకుంటున్నారు. ఆ సమయంలోనే తప్పుని ఒప్పుగా పరివర్తన చేసుకోవాలి దీనినే నియంత్రణాశక్తి అని అంటారు. ఆలోచిస్తూ కూడా అరగంట వ్యర్ధం అయిపోయిన తర్వాత అదుపులోకి వచ్చేవిధంగా ఉండకూడదు. చాలా ప్రయత్నం చేసిన తర్వాత, అరగంట తర్వాత పరివర్తన అయితే దానిని నియంత్రణాశక్తి లేదా పరిపాలనాశక్తి అని అనరు. కొద్దికొద్దిగా ఆధీనం మరియు కొద్దికొద్దిగా అధికారం ఉన్నట్లు. కనుక అటువంటి వారిని రాజ్యాధికారి అంటారా లేదా పురుషార్ధి అంటారా? ఇప్పుడు పురుషార్ధిగా కాదు, రాజ్యాధికారిగా అవ్వండి. ఇదే స్వరాజ్యధికారి యొక్క శ్రేష్టమజా.

స్వరాజ్యధికారి అంటే సదా మజాయే మజాలో ఉండటం. మజాలో ఉండేవారు ఎప్పుడూ ఏ విషయంలో అయోమయం అవ్వరు. ఒకవేళ అయోమయం అయితే మజా ఉండదు. సంగమయుగంలో మజాయే మజా. లేదా అప్పుడప్పుడు మజాయా? శక్తులకు, పాండవులకు మజా ఉంది కదా! స్వరాజ్యం యొక్క నీతి ఏమిటో, విశ్వరాజ్యం యొక్క నీతి ఏమిటో అర్ధమైందా? ప్రజలైనా, ఉన్నత కుటుంబీకులైనా కానీ ప్రజలు కూడా ప్రజలు కాదు, ఒక కుటుంబంగా ఉంటారు. కుటుంబంగా ఉండే నీతి - ఇది సత్య-త్రేతాయుగాల నీతి. రాజుగా పిలవబడతారు, కానీ రాజుగా ఉంటూ కూడా పరమప్రియ తండ్రి స్వరూపంలో ఉంటారు. కుటుంబ విధానంతో రాజ్యం నడుస్తుంది. రాజ్య వ్యవహారాలు రకరకాల వారి చేతులలో ఉంటాయి కానీ కుటుంబం అనే

Created by Universal Document Converter

స్నేహవిధితోనే వ్యవహరిస్తారు. రాజు దగ్గర చాలా ధనం, ఆస్తి ఉండి ప్రజలకు తినడానికి, త్రాగడానికి లేకపోవటం అనేది ఉండదు. ద్వాపర-కలియుగాల రాజ్యవిధానంలో నియమం మరియు ఆజ్ఞ ఉంటాయి. కానీ విశ్వరాజ్యం, దేవతారాజ్యం ఉండే సమయంలో రాజ్యవిధానంలో నియమం ఉండదు కానీ స్నేహం మరియు సంబంధం ఉంటాయి. ఏ ఆత్మకి దు:ఖం అనే మాట తెలియదు. రాజులైనా కానీ, ప్రజలైనా కానీ దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. దు:ఖం అంటే ఏమిటో తెలియకుండా ఉంటారు, దు:ఖం యొక్క జ్ఞానం వారికి ఉండదు. ఇప్పటి స్వరాజ్య సమయంలో కూడా బాప్‌దాదా మిమ్మల్ని ఏ విధానంతో నడిపిస్తున్నారు? స్నేహం మరియు శ్రీమతంతో నడిపిస్తున్నారు. శ్రీమతంపై నడుస్తూ ఉంటే ఏవిధమైన కఠినమైన ఆజ్ఞ చేయవలసిన అవసరం ఉండదు. ఒకవేళ ఈ నీతిని మర్చిపోతే స్వయానికి స్వయమే కలియుగీ నీతి ప్రమాణం నడుస్తారు. విశ్వరాజ్యం యొక్క విధానం చాలా ప్రియమైనది. ఎందుకంటే అనేకత ఉండదు, ఒకే రాజ్యం మరియు తరగని ఖజానా ఉంటుంది. ప్రజలు కూడా ఎంత సంపన్నంగా ఉంటారంటే ఈరోజుల్లో పెద్ద,పెద్ద కోటీశ్వరులకంటే ఎక్కువ సంపన్నంగా ఉంటారు. అప్రాప్తి యొక్క గుర్తులు నామమాత్రంగా కూడా ఉండవు. కానీ దీనికి ఆధారం ఏమిటి? స్వరాజ్యం.

ఈ సమయంలో మీరు సంపన్నంగా అవుతున్నారు, అందువలన ఈ పరమాత్మ సంపత్తి యొక్క సంపన్నతయే సత్య-త్రేతా యుగాలలో అనేక జన్మలు లభిస్తుంది. కనుక మొదటి రాజ్యం - స్వరాజ్యం అని చెప్పాను. ఆ తర్వాత విశ్వరాజ్యం మరియు మూడవది ద్వాపర, కలియుగాలలో వేర్వేరు దేశాల రాజ్యం. ఈ రాజ్యం గురించి అయితే బాగా తెలుసు, వర్ణన చేయవలసిన అవసరం లేదు. కనుక సదా ఏ నషాలో ఉండాలి? స్వరాజ్యం మా యొక్క జన్మసిద్ధ అధికారం! ఏ జన్మది? బ్రాహ్మణ జన్మ యొక్క అధికారం. జన్మతోనే బ్రహ్మాబాబా ప్రతి ఆత్మకు స్వరాజ్య తిలకం పెట్టారు. తిలకధారులు కదా! స్మృతి తిలకం. తిలకం కూడా, కిరీటం కూడా మరియు సింహాసనం కూడా ఉంది. కిరీటధారులు కదా! ఏ కిరీటం? విశ్వకళ్యాణం యొక్క కిరీటం. విశ్వకళ్యాణకారులు కదా! పవిత్రతా కిరీటం మరియు విశ్వకళ్యాణ కిరీటం - రెండు కిరీటాలు. పవిత్రతా కిరీటం అంటే ప్రకాశ కిరీటం మరియు విశ్వకళ్యాణం యొక్క కిరీటం అంటే సేవా కిరీటం.

విశ్వసేవాధారులు కదా! మేము గుజరాత్ సేవాధారులం, మేము రాజస్థాన్ సేవాధారులం, మేము ఢిల్లీ సేవాధారులం ఇలా దేశ సేవాధారులుగా అనుకోకండి. విశ్వ సేవాధారులు. ఎక్కడ ఉంటున్నా కానీ వృత్తి, దృష్టి బేహద్‌గా ఉండాలి. ఒకవేళ విశ్వసేవాధారిగా కాకపోతే స్వరాజ్యం ఉండదు, విశ్వరాజ్యం ఉండదు, ఆ తర్వాత ద్వాపర, కలియుగాలలో దేశానికి రాజులుగా అవ్వవలసి ఉంటుంది. కానీ విశ్వరాజ్యాధికారి అయ్యేటందుకు సదా మీ కిరీటం, తిలకం మరియు సింహాసనంపై సదా స్థితులై ఉండండి. శరీరంతో సింహాసనంపై కూర్చోవటం కాదు కానీ బుద్ధి ద్వారా స్మృతి యొక్క స్థితిలో స్థితులవ్వాలి. స్థితిలో స్థితులవ్వటమే - సింహాసనంపై కూర్చోవటం. ఇలా అయితే సదా కూర్చోగలరు. శరీరంతో అయితే ఎన్ని గంటలు కూర్చుంటారు? అలసిపోతారు కదా! కానీ బుద్ధి ద్వారా స్థితిలో స్థితులవ్వటమే సింహాసనంపై కూర్చోవటం. ఇదైతే సహజమే కదా! కనుక నిరంతరం స్వరాజ్యం యొక్క నషాలో స్థితులవ్వండి. ఏమి చేయాలో అర్థమైందా? పురుషార్థిగా కాదు, అధికారిగా అవ్వాలి. అందరు మిలనం చేసుకున్నారు కదా! పరమాత్మ మిలన మేళా కొరకు అందరు పరుగుపరుగున వస్తున్నారు. మిలన మేళాకి వచ్చారు కదా! ఇది మేళాగా

Created by Universal Document Converter

అనిపిస్తుందా లేదా గుంపుగా అనిపిస్తుందా? విశ్రాంతిగా ఉంది కదా! విశ్రాంతిగా ఉంటున్నారు, తింటున్నారు, నడుస్తున్నారు. అన్నీ విశ్రాంతిగా ఉన్నాయి కదా! అయినప్పటికీ చాలా అదృష్టవంతులు. ఆ మేళాల వలె మట్టిలో ఉండటంలేదు కదా! పడుకోవడానికి మంచాలు ఉన్నాయి కదా! ఆ మేళాలో అయితే స్నానం చేసినా మట్టే, ఉన్నా కానీ మట్టే మరియు తింటున్నా మట్టే వెంట వస్తుంది. ఇక్కడ పిల్లలు తమ ఇంటికి వస్తున్నారు, నషాగా వస్తున్నారు. బాబా కూడా సంతోషం మరియు పిల్లలు కూడా సంతోషం. హాల్‌లో వెనుక కూర్చున్నవారు అందరికంటే ముందు ఉంటారు. ఎందుకంటే బాప్‌దాదా యొక్క మొదటి దృష్టి చివరికే వెళ్తుంది. మంచిది.

స్వరాజ్యాధికారి నిశ్చింతా చక్రవర్తులైన పిల్లలందరికీ, విశ్వరాజ్యాధికారియై అనేక జన్మలు సంపూర్ణంగా, సంపన్నంగా ఉండే ఆత్మలకు, సదా తిలకము, కిరీటము మరియు సింహాసనాధికారి పిల్లలకు, సదా బేహద్‌సేవ యొక్క ఉత్సాహఉల్లాసాలలో ఉండే విశేష పిల్లలకు, దేశ, విదేశాలలో సన్ముఖంగా అనుభవం చేసుకునే పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు. మరియు వెనువెంట అందరి స్నేహం యొక్క ఉత్తరాలకు కూడా జవాబు ఇస్తున్నారు. విదేశీయులు మరియు దేశీయులు - ఇద్దరూ తమతమ విధిప్రమాణంగా స్వపురుషార్థంలో సిద్ధిని పొందుతున్నారు మరియు సేవలో కూడా సదా ముందుకు వెళ్ళే ఉత్సాహంలో మునిగి ఉన్నారు. ఏ మూలలో ఉన్నా కానీ ప్రతి ఒక్కరి యొక్క స్మృతి, సేవాసమాచారం, ప్రేమ యొక్క ఉత్తరాలు, స్థితి యొక్క ఉత్సాహ, ఉల్లాసాల సమాచారం అన్నీ వచ్చాయి మరియు బాప్‌దాదా పిల్లలందరికీ చాలా, చాలా, చాలా ప్రతి ఒక్కరి పేరుపేరున, ప్రతి ఒక్కరి విశేషత ప్రమాణంగా ప్రియస్మృతులు. మరియు సదా ఇవే ప్రియస్మృతుల యొక్క పాలనలో పాలింపబడుతున్నారు, ఎగురుతున్నారు మరియు ఎగురుతూ, ఎగురుతూ గమ్యానికి చేరుకోవలసిందే లేదా చేరిపోయాము అని చెప్తారా! కనుక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## కర్మలగుహ్యగతి జ్ఞాతగా అవ్వండి.....21-11-92

నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేసే బాప్‌దాదా తన ప్రసన్నచిత్ ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు సర్వఖజానాలను ఇచ్చే బాబా పిల్లలందరి జమాఖాతాను చూస్తున్నారు. ఖజానాలైతే పిల్లలందరికీ తరగని విధంగా లభించాయి మరియు ఒకని ద్వారా, ఒకేవిధంగా లభించాయి. ఒక ఖజానా కాదు, అనేక ఖజానాలు లభించాయి. అయినప్పటికీ ప్రతి ఒక్కరి జమ ఖాతా వేర్వేరు. కొంతమంది సర్వఖజానాలను బాగా జమ చేసుకున్నారు మరికొంతమంది శక్తిననుసరించి జమ చేసుకున్నారు ఎంతగా జమ చేసుకుంటారో అంతగా నడవడిక మరియు ముఖంలో ఆత్మికనషా కనిపిస్తుంది, జమ చేసుకున్న ఆత్మిక గర్వం అనుభవం అవుతుంది. ఆత్మిక గర్వానికి మొదటి గుర్తు ఏమిటంటే ఎంత గర్వం ఉంటుందో అంత నిశ్చింతాచక్రవర్తి యొక్క మెరుపు వారి ప్రతి కర్మలో కనిపిస్తుంది. ఎందుకంటే ఎక్కడ ఆత్మిక గర్వం ఉంటుందో అక్కడ ఏ చింతా ఉ

Created by Universal Document Converter

ండదు. చీకటి మరియు వెలుగు ఎలా అయితే కలిసి ఉండవో అలా గర్వం మరియు చింత రెండూ కలిసి ఒకేచోట ఉండవు.

నిశ్చింతాచక్రవర్తుల యొక్క విశేషత - వారు సదా ప్రశ్నచిత్‌కి బదులు ప్రసన్నచిత్‌గా ఉంటారు. ప్రతి కర్మలో, స్వయం యొక్క సంబంధంలో లేదా సర్వుల సంబంధంలో లేదా ప్రకృతి యొక్క సంబంధంలో కూడా ఏ సమయంలోనైనా, ఏ విషయంలోనైనా ఇది ఇలా ఎందుకు? లేదా ఇలా జరుగుతుంది ఏమిటి? ఇలా కూడా జరుగుతుందా? అని సంకల్పమాత్రంగా కూడా ప్రశ్నార్థకం ఉండదు, ప్రసన్నచిత్ ఆత్మలు ప్రతి కర్మ చేస్తూ, చూస్తూ, వింటూ, ఆలోచిస్తూ కూడా ఏది జరుగుతుందో అది నా కొరకు మంచిదే మరియు సదా మంచే జరుగుతుంది అని అనుకుంటారు. ప్రశ్నచిత్ ఆత్మ ఎందుకు? ఏమిటి?ఇలా, అలా... అనే అలజడి స్వయాన్ని నిశ్చింత నుండి చింతలోకి తెస్తుంది. నిశ్చింత ఆత్మ చెడుని కూడా మంచిలోకి పరివర్తన చేసుకుంటుంది, అందువలన వారు సదా ప్రసన్నంగా ఉంటారు.

ఈనాటి విజ్ఞాన సాధనాల ద్వారా కూడా వ్యర్థం, చెడు వస్తువులను పరివర్తన చేసి మంచిగా తయారుచేస్తున్నారు. ప్రసన్నచిత్ ఆత్మ శాంతిశక్తి ద్వారా చెడు విషయం అయినా, సంబంధం చెడుగా అనుభవం అవుతున్నా కానీ చెడుని కూడా మంచిలోకి పరివర్తన చేసుకుని స్వయం కూడా ధారణ చేస్తారు మరియు ఇతరులకు కూడా తమ శుభభావన యొక్క శ్రేష్ఠ సంకల్పంతో చెడుని మార్చి మంచిని ధారణ చేసే శక్తినిస్తుంది. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు మరియు అంటున్నారు ఆ విషయమే చెడ్డది లేదా పొరపాటు అయినప్పుడు పొరపాటుని పొరపాటుగానే చెప్పాలి కదా అని. పొరపాటుని పొరపాటుగానే అర్థం చేసుకోవాలి కదా! అని కానీ పొరపాటుని పొరపాటుగా అర్థం చేసుకోవటం, తప్పొప్పులను తెలుసుకోవటం వేరేవిషయం కానీ జ్ఞానస్వరూపంతో తెలుసుకునేవారు అర్థం చేసుకున్న తర్వాత స్వయంలో ఏ ఆత్మ యొక్క చెడుని, చెడుగా తమ బుద్ధిలో ధారణ చేయరు. కనుక అర్థంచేసుకోవటం వేరే విషయం, అర్థంచేసుకోవటం వరకు ఒప్పే కానీ స్వయంలో లేదా మీ మనస్సులో,బుద్ధిలో, వృత్తిలో, మాటలో ఇతరుల చెడుని, చెడుగా ధారణ చేయకూడదు మరియు నింపుకోకూడదు. కనుక అర్థంచేసుకోవటం మరియు ధారణ చేయటం రెండింటిలో తేడా ఉంది. తమని తాము రక్షించుకోవడానికి అంటారు - ఇది తప్పు కనుక తప్పుని తప్పు అనే చెప్పాలి కదా! అని. కానీ తెలివైనవారు ఏం చేస్తారు? ఇది చెడ్డ వస్తువు అని తెలిసినప్పుడు తెలివైనవారు ఆ చెడ్డ వస్తువుని తమ దగ్గర ఉంచుకుంటారా? జాగ్రత్తగా తమ వద్ద పెట్టుకుంటారా? వదిలేస్తారు కదా! లేక జమ చేసుకోవటమే తెలివా? ఇది తెలివా? ఆలోచించండి! ఒకవేళ చెడువిషయాన్ని లేదా చెడు నడవడికను స్వయంలో ధారణ చేసారంటే మీ బుద్ధి, వృత్తి, వాణీ సంపూర్ణస్వచ్ఛం అని అంగీకరిస్తారా? ఒకవేళ కొద్దిగా అయినా ఏదైనా లోపం లేదా మచ్చ ఉండిపోతే, మురికి ఉండిపోతే లోపం ఉన్నవారిని ఎప్పుడూ పరిపక్వం అని అనబడరు. ఎవరి యొక్క చెడు అయినా మనస్సులో ఉంటే వారి మనస్సు సదా ప్రసన్నంగా ఉండదు. మనస్సులో ధారణ అయిన విషయం మాటలోకి తప్పక వస్తుంది. ఒకరి ముందు వర్ణన చేసినా, అనేకమంది ముందు వర్ణన చేసినా కానీ కర్మలగుహ్యగతిని సదా ఎదురుగా ఉంచుకోండి. ఒకవేళ ఎవరి యొక్క చెడు లేదా పొరపాటు విషయం మనస్సులో ఉంచుకోవటంతో పాటు వర్ణన చేస్తే ఆ వ్యర్థ వర్ణన అనేది ఎలాంటిదంటే నూతిలో అరిస్తే [illegible]

Created by Universal Document Converter

పెద్దగా తిరిగి మన దగ్గరికే వస్తుంది. ఎప్పుడైనా నూతిలో అరిచి చూసారా? ఒకవేళ ఎవరి చెడుని అయినా, పొరపాటుని పొరపాటుగా వ్యాపింపచేసే సంస్కారం ఉండే దానిని మీరు అలవాటు అంటారు, కానీ మీరు ఈరోజు ఎవరినైతే నిందిస్తున్నారో మరియు మిమ్మల్ని మీరు చాలా తెలివైనవారిగా, పొరపాట్లకు దూరంగా ఉన్నవారిగా భావించి వర్ణన చేస్తున్నారు కానీ పక్కా నియమం లేదా కర్మల గుహ్యగతి ఏమిటంటే – ఈరోజు మీరు ఎవరినైతే నిందించారో వారు రేపు మిమ్మల్ని రెండురెట్లు నిందిస్తారు. ఎందుకంటే ఇటువంటి పొరపాటు విషయాలు ఎంత వేగంగా వ్యాపిస్తాయంటే ఎలా అయితే ఏదైనా అంటువ్యాధి యొక్క జీవాణువులు ఎంత తొందరగా వ్యాపిస్తాయో అలాగే ఇవి కూడా అంత తొందరగా వ్యాపించి ఎవరిని మీరు నిందించారో వారి వరకు తప్పక చేరిపోతాయి. మీరు వారిపై ఒక నిందే వేసారు, వారు తమని తాము రుజువు చేసుకోవడానికి మీపై పది నిందలు వేస్తారు. అప్పుడు ఫలితం ఏమి వచ్చింది? కర్మలగతి ఏమయ్యింది? తిరిగి ఎక్కడికి వచ్చింది? ఒకవేళ మీకు ఆ ఆత్మను మంచిగా చేయాలనే శుభభావన ఉంటే పొరపాటు విషయాన్ని శుభభావనా స్వరూపంతో విశేషమైన నిమిత్తస్థానంలో చెప్పవచ్చు అంతేకానీ వ్యాపింపచేయటం తప్పు. కొంతమంది అంటారు – మేము ఎవరికీ చెప్పలేదు కానీ వారు చెప్తుంటే నేను కూడా అవును, అవును అన్నానంతే, మాట్లాడలేదు అంటారు. మీ భక్తిమార్గ శాస్త్రాలలో కూడా వర్ణిస్తారు – చెడు పని చేయలేదు కానీ చూసినా, సహయోగం ఇచ్చినా కూడా పాపమే అని. అలాగే అవును, అవును అని అనటం కూడా కర్మలగుహ్యగతి ప్రకారం పాపంలో భాగం పంచుకోవటం.

వర్తమాన సమయంలో కర్మలగతి యొక్క జ్ఞానంలో చాలా తేలిక అయిపోయారు. కానీ ఈ చిన్న చిన్న సూక్ష్మపాపాలు శ్రేష్ఠ సంపూర్ణస్థితిలో విఘ్నరూపంగా అవుతాయి. కర్మలగతిని తేలికగా తీసుకునే వారి గుర్తులు ఎలా ఉంటాయి? వారు అనుకుంటారు – ఇలా ఇతరులు కూడా చేస్తున్నారు, ఈరోజుల్లో ఇవి జరుగుతూనే ఉంటాయి అని. లేదా తమని తాము తేలిక చేసుకోవడానికి అంటారు – నేను సరదాగా అన్నాను, నా భావం అది కాదు, అలా మాట్లాడేసాను అంటారు. ఈ విధి సంపూర్ణసిద్ధిని పొందటంలో సూక్ష్మ విఘ్నంగా అవుతుంది. అందువలన జ్ఞానం అయితే చాలా లభించింది, రచయిత మరియు రచన యొక్క జ్ఞానాన్ని వినిపించడంలో, వర్ణన చేయటంలో చాలా స్పష్టంగా చేస్తున్నారు కానీ కర్మలగుహ్యగతి యొక్క జ్ఞానం బుద్ధిలో సదా స్పష్టంగా ఉండటం లేదు అందువలన సహజం అయిపోతున్నారు. కొంతమంది పిల్లలు తమ గురించి కూడా ఫిర్యాదులు చేస్తున్నారు – బాబా ఎలా చెప్తున్నారో, పిల్లలపై ఏ ఆశలు పెట్టుకుంటున్నారో, ఏది కోరుకుంటున్నారో, ఎంతగా కోరుకుంటున్నారో అంతగా ఉండటంలేదు అని. దీనికి కారణం ఏమిటి? ఈ అతి సూక్ష్మ వ్యర్థకర్మ బుద్ధిని, మనస్సుని ఉన్నతంగా అనుభవం చేసుకోనివ్వటంలేదు. యోగం చేసుకుందామని కూర్చుంటున్నారు కానీ ఎక్కువ సమయం యుద్ధంలో గడిచిపోతుంది, వ్యర్థాన్ని తొలగించుకుని సమర్థంగా అవ్వటంలోనే సమయం గడిచిపోతుంది. అందువలన ఏమి చేయాలి? ఎంత ఉన్నతంగా అవుతుంటారో అంత ధ్యాస కూడా ఉన్నతంగా పెట్టుకోవలసి ఉంటుంది.

బ్రాహ్మణజీవితం యొక్క మజాలో ఉండాలి. మజాలో ఉండటం అంటే ఏది పడితే అది చేసేసి ఆనందంగా ఉండటం కాదు. ఈ అల్పకాలిక సుఖం యొక్క మజా, అల్పకాలిక సంబంధం,

Created by Universal Document Converter

సంపర్కాల మజా సదాకాలిక ప్రసన్నచిత్ స్థితికి భిన్నమైనది. దీనిని మజాగా అనుకోకూడదు. ఏది వస్తే అది మాట్లాడేయటం, ఏది పడితే అది చేసేసి మేము మజాలో ఉంటున్నాము అంటున్నారు అల్పకాలికంగా మనస్సుకి ఇష్టమైనట్లు ఉండే మజాలో ఉండేవారిగా కాకండి. సదాకాలిక ఆత్మికమజాలో ఉండండి. ఇదే యదార్ధ బ్రాహ్మణజీవితం. మజాలో కూడా ఉండండి మరియు కర్మల గతిని కూడా తెలుసుకోండి. అప్పుడే ఏది కావాలనుకుంటున్నారో, ఎలా కావాలను కుంటున్నారో అలా అనుభవం చేసుకుంటూ ఉంటారు. అర్ధమైందా! కర్మలగతి యొక్క జ్ఞాతగా అవ్వండి. మరలా మరోసారి ఖజానాల జమాఖాతా గురించి చెప్తాను. మంచిది!

**చింతల నుండి విడిపించుకుని నిశ్చింతగా ఉండే నలువైపుల ఉన్న నిశ్చింతాచక్రవర్తి ఆత్మలకు, సదా ప్రసన్నచిత్‌లుగా ఉండే విశేషాత్మలకు, సదా స్వయం పట్ల మరియు సర్వాత్మల పట్ల శ్రేష్టపరివర్తనాశక్తిని కార్యంలోకి తీసుకువచ్చే కర్మయోగి ఆత్మలకు, సదా రచయిత-రచన యొక్క జ్ఞాతలకు మరియు కర్మలగుహ్యగతి జ్ఞాతలకు, ఈవిధమైన జ్ఞానస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి.... 30-11-92

ఆశీర్వాదాల ఖజానాలతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క జ్ఞానీఆత్మలైన పిలలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు సర్వఖజానాల యజమాని బాప్‌దాదా తన సంపన్న పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డకి అనేకరకాలైన అవినాశి తరగని ఖజానాలు లభించాయి మరియు అవి ఎలాంటి ఖజానాలంటే ఆ సర్వ ఖజానాలు ఇప్పుడు కూడా మరియు ఇక ముందు కూడా అనేకజన్మలు వెంట ఉంటాయి. ఏ ఏ ఖజానాలు మరియు ఎన్ని ఖజానాలు లభించాయో తెలుసా? ఖజానాల ద్వారా సదా ప్రాప్తి లభిస్తుంది. ఖజానాలతో సంపన్నంగా ఉండే ఆత్మ సదా నిండుతనం యొక్క నషాలో ఉంటుంది. సంపన్నత యొక్క మెరుపు వారి ముఖంలో మెరుస్తుంది మరియు ప్రతి కర్మలో సంపన్నత యొక్క మెరుపు స్వతహాగానే కనిపిస్తుంది. ఈ సమయంలో మనుష్యాత్మలకు వినాశి ఖజానాలు లభించాయి.అందువలన కొద్ది సమయం నషా ఉంటుంది. కానీ అవి సదా వెంట ఉండవు అందువలన ప్రపంచంవారు ఖాళీ చేతులతో వెళ్ళాలి అని అంటారు కానీ మీరు నిండుగా అయ్యి వెళ్ళాలి అంటారు. మీ అందరికీ బాప్‌దాదా అనేక ఖజానాలను ఇచ్చారు.

**అన్నింటికంటే శ్రేష్టఖజానా మొదటి ఖజానా - జ్ఞానరత్నాల ఖజానా.** ఈ ఖజానా అందరికీ లభించింది కదా! ఎవరు వంచితంగా ఉండిపోలేదు కదా! ఈ జ్ఞానరత్నాల ఖజానాతో విశేషంగా ఏమి పొందుతున్నారు? జ్ఞానఖజానా ద్వారా ఈ సమయంలో కూడా ముక్తి-జీవన్ముక్తులను అనుభవం చేసుకుంటున్నారు. ముక్తిధామానికి వెళ్ళటం లేదా జీవన్ముక్తి దైవీపదవిని పొందటం అనేది భవిష్య విషయం. కానీ ఇప్పుడు కూడా ముక్తి జీవితం యొక్క అనుభవం చేసుకుంటున్నారు.

Created by Universal Document Converter

ఎన్ని విషయాల నుండి ముక్తులు అయ్యారో తెలుసా? దు:ఖం, అశాంతికి కారణాలు ఏవైతే ఉన్నాయో వాటి అన్నింటినుండి ముక్తి అయ్యారా లేదా ఇప్పుడు అవ్వాలా? ఇప్పుడు ఏ వికారం రావటంలేదా? ముక్తులు అయిపోయారు. ఒకవేళ వచ్చినా కానీ విజయీగా అవుతున్నారు కదా! మరైతే ఎన్ని విషయాల నుండి ముక్తులు అయ్యారు! లౌకికజీవితం మరియు అలౌకికజీవితం – రెడింటిని వెంట ఉంచుకోండి మరియు ఎంత తేడా కనిపిస్తుందో చూసుకోండి! ఇప్పుడు ముక్తిని కూడా పొందారు మరియు జీవన్ముక్తిని కూడా అనుభవం చేసుకుంటున్నారు. అనేక వ్యర్థ మరియు వికల్పాలు, వికర్మల నుండి ముక్తి అవ్వటమే జీవన్ముక్తిస్థితి. ఎన్ని బంధనాల నుండి మక్తులు అయ్యారు? ఎన్ని బంధనాల యొక్క త్రాళ్ళు మనుష్యాత్మలను బంధించాయో చిత్రం చూపిస్తారు కదా! ఇది ఎవరి చిత్రం? మీది కాదు కదా! మీరైతే ముక్తులు కదా! జీవితంలో ఉంటూ జీవన్ముక్తులు అయిపోయారు. జ్ఞానఖజానాతో విశేషంగా ముక్తి, జీవన్ముక్తి యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకుంటున్నారు.

**రెండవది** – స్మృతి అంటే యోగం ద్వారా సర్వశక్తులయొక్క ఖజానాను అనుభవం చేసుకుంటున్నారు. ఎన్ని శక్తులు ఉన్నాయి? చాలా ఉన్నాయి కదా! అష్టశక్తులైతే ఒక ఉదాహరణ రూపంలో చూపించారు కానీ సర్వశక్తుల ఖజానాకి యజమానులుగా అయిపోయారు.

**మూడవది**– ధారణా సబ్జక్టు ద్వారా ఏమి ఖజానా లభించింది? సర్వదివ్యగుణాల ఖజానా. ఎన్ని గుణాలు? చాలా ఉన్నాయి కదా! కనుక సర్వగుణాల ఖజానా. ప్రతి గుణం మరియు ప్రతి శక్తి యొక్క విశేషత ఎంత గొప్పది! ప్రతి జ్ఞానరత్నం యొక్క మహిమ ఎంత గొప్పది!

**నాల్గవవిషయం** – సేవ ద్వారా సేవ సంతోషం యొక్క ఖజానాను అనుభవం చేసుకుంటున్నారు. సేవ చేస్తున్నారు దాని ద్వారా విశేషంగా ఏమి అనుభవం అవుతుంది? సంతోషంగా ఉంటుంది కదా! అన్నింటికంటే పెద్ద ఖజానా– అవినాశి సంతోషం. కనుక సంతోషం యొక్క ఖజానా సహజంగా మరియు స్వతహాగా ప్రాప్తిస్తుంది.

**ఐదవది** – సంబంధ, సంపర్కాల ద్వారా బ్రాహ్మణపరివారంతో కూడా సంపర్కంలోకి వస్తారు, సేవలో కూడా సంబంధంలోకి వస్తారు అయితే సంబంధ, సంపర్కాల ద్వారా ఏ ఖజానా లభిస్తుంది? సర్వుల ఆశీర్వాదాల ఖజానా లభిస్తుంది. ఈ ఆశీర్వాదాల ఖజానా చాలా గొప్ప ఖజానా. ఎవరైతే సర్వుల ఆశీర్వాదాల ఖజానాతో నిండుగా, సంపన్నంగా ఉంటారో వారికి ఎప్పుడు కూడా పురుషార్థంలో శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. మొదట తల్లి, తండ్రుల ఆశీర్వాదాలు మరియు వెనువెంట సర్వుల సంబంధంలోకి రావటం ద్వారా సర్వుల ద్వారా ఆశీర్వాదాలు. అన్నింటికంటే చాలా ఎక్కువ తీవ్రవేగంతో ఎగిరే వేగవంతమైన యంత్రం – ఆశీర్వాదాలు. అన్నింటికంటే వేగవంతమైన విజ్ఞానసాధనం – రాకెట్ కానీ ఆశీర్వాదాల రాకెట్ దానికంటే కూడా శ్రేష్టమైనది. విఘ్నం కొంచెం కూడా తాకలేదు. విఘ్నప్రూఫ్‌లుగా అయిపోతారు. యుద్ధం చేయవలసిన పని లేదు. సహజంగా ప్రతి కర్మ, సంకల్పం, మాట స్వతహాగానే యోగయుక్తంగా, యుక్తియుక్తంగా అయిపోతాయి. ఆశీర్వాదాల ఖజానా ఇటువంటిది. అన్నింటికంటే పెద్ద ఖజానా సంగమయుగి సమయం యొక్క ఖజానా.

మామూలుగా ఖజానాలు చాలా ఉన్నాయి కానీ ఏ ఖజానాలైతే చెప్పానో కేవలం ఈ ఖజానాలను మీలో ఇముడ్చుకునే శక్తిని ధారణ చేయండి. అప్పుడు సదా సంపన్నంగా ఉంటారు

Created by Universal Document Converter

కనుక కొద్దిగా కూడా అలజడి ఉండదు. అలజడి ఎప్పుడవుతారంటే ఖాళీగా ఉన్నప్పుడే అవుతారు. నిండుగా ఉన్న ఆత్మ ఎప్పుడు కదలదు. సర్వ ఖజానాలు స్వయంలో నిండుగా ఉన్నాయా? ఈ అన్ని ఖజానాలతో నిండుగా ఉన్నానా? అని పరిశీలించుకోండి. కొందరు నిండుగాఉన్నారు, కొందరు కొద్దిగా ఇప్పుడు నిండాలి. ఖజానాలైతే అందరికీ లభించాయి కదా! వేరువేరుగా పంచలేదు కదా! ఒకని ద్వారా ఒకేవిధంగా ఖజానాలు అందరికీ లభించాయి. ఒకరికి లక్ష, మరొకరికి కోట్లు ఇలా ఇవ్వలేదు కదా? కానీ ఒకరు – కేవలం తీసుకునేవారు అంటే ఏదైతే లభిస్తుందో అది తీసుకుంటున్నారు కూడా కానీ లభించగానే తినేసి, త్రాగేసి మజా చేసుకుని సమాప్తి చేసేసేకుంటున్నారు. రెండవవారు – లభించిన ఖజానాలను జమ చేసుకుంటున్నారు. తింటారు, త్రాగుతారు, మజా కూడా చేసుకుంటారు మరియు జమ కూడా చేసుకుంటారు. మూడవవారు – జమ కూడా చేసుకున్నారు, తింటారు, త్రాగుతారు కూడా కానీ లభించిన ఖజానాలను ఇంకా పెంచుకుంటూ ఉంటారు. బాబా ఖజానాలను తమ ఖజానాగా చేసుకుని పెంచుకుంటూ ఉంటారు. నేనెవరు? అనేది చూసుకోండి. మొదటి నెంబరా, రెండవ నెంబరా, మూడవ నెంబరా? ఎంతగా ఖజానాలను స్వయం యొక్క కార్యంలో లేదా ఇతరుల సేవాకార్యంలో ఉపయోగిస్తారో అంతగా ఆ ఖజానాలు పెరుగుతాయి. ఖజానాను పెంచుకునే తాళంచెవి ఏమిటంటే – ఉపయోగించడం. మొదట మీకోసం ఉపయోగించాలి. జ్ఞానం యొక్క ఒక్కొక్క రత్నాన్ని సమయానుసారం ఒకవేళ స్వయం పట్ల ఉపయోగిస్తే ఖజానాను ఉపయోగించడం ద్వారా అనుభవీగా అవుతూ ఉంలారు. ఏవైతే ఖజానాలు లభించాయో అవి జీవితంలో అనుభవం యొక్క అథార్టీ అవుతాయి అంటే అథార్టీ యొక్క ఖజానా జమ అవుతుంది అంటే పెరిగాయి కదా! కేవలం వినటమనేది వేరే విషయం. వినటం అంటే తీసుకోవటం కాదు. నింపుకోవాలి మరియు సమయానికి కార్యంలో ఉపయోగించాలి – ఇదే తీసుకోవటం. వినేవారు ఏంచేస్తారు మరియు నింపుకునే వారు ఏంచేస్తారు – ఇద్దరిలో మహా తేడా ఉటుంది.

వినేవారి దృశ్యం చూస్తే బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. వినేవారు సమయానుసారంగా, పరిస్థితి అనుసారంగా, విఘ్నాల ప్రమాణంగా, సమస్యల అనుసారంగా పాయింట్‌ని స్మృతి చేస్తారు – బాప్‌దాదా ఈ విఘ్నం దాటడానికి ఈ, ఈ పాయింట్స్ చెప్పారు. ఇలా చేయాలి, ఇలా చేయకూడదు – అని రిపీట్ చేస్తూ ఉంటారు. స్మృతి చేస్తూ ఉంటారు. ఒకవైపు పాయింట్‌ని రిపీట్ చేస్తారు, రెండవవైపు వశీభూతం కూడా అయిపోతారు. ఇలా చేయకూడదు, ఇది జ్ఞానం కాదు, ఇది దివ్యగుణం కాదు, ఇముడ్చుకునే శక్తి ధారణ చేయాలి, ఎవరికీ దు:ఖం ఇవ్వకూడదు ఇలా రిపీట్ చేస్తారు కానీ ఫెయిల్ కూడా అయిపోతూ ఉంటారు. ఆ సమయంలో వారిని ఇది ఒప్పా అని అడిగితే – కాదు కానీ అయిపోతుంది అని జవాబు ఇస్తారు. నోటితో పాయింట్స్ చెప్తూ ఉంటారు కూడా, మర్చిపోతూ ఉంటారు కూడా! వారిని ఏమంటారు? వినేవారు అంటారు. వినటం చాలా బాగా అనిపిస్తుంది. పాయింట్ చాలా శక్తిశాలి అంటారు కానీ ఉపయోగించే సమయంలో ఒకవేళ శక్తిశాలి పాయింట్ విజయీగా చేయలేదు లేదా సగమే విజయీగా చేసింది అంటే వారినేమంటారు? వినేవారు అనే అంటారు కదా!

నింపుకునేవారు ఏ పరిస్థితి లేదా సమస్య ఎదురుగా వచ్చినా కానీ త్రికాలదర్శి స్థితిలో స్థితులై స్వస్థితి ద్వారా పరిస్థితిని ఎలా దాటతారంటే – ఏమీ లేదు అనే విధంగా దాటేస్తారు. ఏదైనే

Created by Universal Document Converter

నింపుకోవటం అంటే సమయానికి కార్యంలో ఉపయోగించడం, ప్రతి శక్తిని, ప్రతి పాయింట్‌ని, ప్రతి గుణాన్ని ఆజ్ఞానుసారం నడిపించటం అని అంటారు. స్థూలఖజానా కూడా ఖజానా తనకు తానుగా ఉపయోగించుకోదు, ఉపయోగించుకొనేది మనుష్యాత్మలే. వారే ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోగలరు ఖజానాను ఉపయోగించేవారు మనుష్యాత్మలు. వారు ఎప్పుడు కావాలంటే, ఎంతగా కావాలంటే, ఎలా కావాలంటే అలా ఉపయోగించు కోవచ్చు. అదేవిధంగా సర్వఖజానాలు ఏవైతే చెప్పానో వాటికి యజమాని ఎవరు? మీరా లేక ఇతరులా? యజమానులు కదా! యజమాని పని ఏమిటి? ఖజానా యజమానిని ఉపయోగిస్తుందా లేదా యజమాని ఖజానాను ఉపయోగిస్తారా? ఇలా ప్రతి ఖజానాకు యజమాని అయ్యి సమయానుసారం జ్ఞానస్వరూపంగా అంటే తెలివైనవారిగా, త్రికాలదర్శియై ఖజానాను కార్యంలో ఉపయోగించండి. సమయానికి సహనశక్తిని ఆహ్వానం చేస్తే కార్యం అయిపోయిన తర్వాత సహనశక్తి వచ్చేవిధంగా ఉండకూడదు. ఇముడ్చుకునేశక్తి ఏ సమయంలో, ఏవిధితో కావాలో ఆ సమయంలో ఆ శక్తి ఆవిధమైన కార్యం చేయాలి. సరిగానే ఇముడ్చుకున్నాను కానీ కొద్దికొద్దిగా నోటి నుండి వచ్చేసింది అనకూడదు. అరగంట ఇముడ్చుకున్నారు కానీ ఒక్క సెకనులో ఇముడ్చుకోవడానికి బదులు మాట్లాడేశారంటే అటువంటి వారిని ఏమంటారు? ఖజానాలకు యజమాని అంటారా లేదా బానిసలు అంటారా?

సర్వశక్తులు బాబా యొక్క అధికారిక ఖజానా, వారసత్వం, జన్మసిద్ధఅధికారం. జన్మసిద్ధ అధికారం యొక్క నషా ఎంతగా ఉంటుంది! చిన్న రాజకుమారుడు ఉన్నాడనుకోండి, అతనికి ఖజానా ఏమి ఉందో కూడా తెలియదు అయినా కానీ కొద్దిగా తెలివి వచ్చిన తర్వాత నేను రాజకుమారుడుని అని ఎంత నషాగా ఉంటాడు! అదేవిధంగా ఇది యజమాని నషా కదా! ఖజానాలను కార్యంలోకి తీసుకురండి. కార్యంలో తక్కువగా ఉపయోగిస్తున్నారు. నిండుగా ఉన్నాయి, అన్నీ లభించాయి అని కేవలం సంతోషంగా ఉంటున్నారు కానీ వాటిని కార్యంలో ఉపయోగించి స్వయం ప్రాప్తిని పొందటం లేదా ఇతరలకు ప్రాప్తిని ఇవ్వటంలో నెంబరువారీగా ఉంటున్నారు. లేకపోతే నెంబరు ఎందుకు తయారవుతుంది? ఇచ్చేవారు కూడా ఒకరే, ఇచ్చేది కూడా అందరికీ ఏకీరసంగా ఇస్తున్నారు అయినప్పటికీ నెంబర్ ఎందుకు తయారవుతుంది? బాప్‌దాదా చూసారు – చాలా ఖజానాలు లభించాయి, అందరూ నిండుగా కూడా ఉన్నారు, కానీ ఆ నిండుతనం యొక్క లాభం పొందటంలేదు. లౌకికంలో కూడా కొంతమందికి ధనం ద్వారా ఆనందం లేదా లాభం పొందే పద్ధతి వస్తుంది; మరికొందరి దగ్గర చాలా ధనం ఉంటుంది కానీ ఉపయోగించే పద్ధతి తెలియదు అందువలన ధనం ఉన్నప్పటికీ లేనట్లుగా ఉంటారు. కనుక ఏమి అండర్‌లైన్ చేసుకోవాలి? కేవలం వినేవారిగా అవ్వకండి, ఉపయోగి ంచుకునే విధి ద్వారా ఇప్పుడు కూడా సిద్ధిని పొందండి మరియు అనేక జన్మల సద్గతిని పొందండి.దివ్యగుణాలు కూడా బాబా యొక్క వారసత్వం. లభించిన వారసత్వాన్ని ఉపయోగించడంలో కష్టం ఏమి ఉంది? ఆజ్ఞాపించండి. ఆజ్ఞాపించడం రావటం లేదా? యజమానికే ఆజ్ఞాపించడం వస్తుంది; బలహీనులకి ఆజ్ఞాపించడం రాదు. చెప్పనా, వద్దా, సహాయం లభిస్తుందో, లేదో....అని ఆలోచిస్తూ ఉంటారు. ఖజానా మీది కదా! బాబాది, మాది కాదు అంటారా? బాబా ఎందుకోసం ఇచ్చారు? మీ సొంతం చేసుకోవడానికి ఇచ్చారా లేదా కేవలం చూసి సంతోషపడడానికి ఇచ్చారా? కర్మలో ఉపయోగించుటకు ఖజానాలు

Created by Universal Document Converter

లభించాయి. ఫలితంలో చూస్తే ఖజానాలన్నింటినీ జమ చేసుకునే విధి తక్కువగా వస్తుంది. జ్ఞానం అంటే పాయింట్‌ని రిపీట్ చేయటం లేదా బుద్ధిలో పెట్టుకోవటం కాదు. జ్ఞానం అంటే తెలివి. త్రికాలదర్శిగా అయ్యే తెలివి, సత్యా అసత్యాల తెలివి, సమయానుసారం కర్మ చేసే తెలివి - దీనినే జ్ఞానం అంటారు.

ఎవరు ఎంత తెలివైనవారైనా కానీ సమయానికి తెలివితక్కువ పని చేస్తే వారిని జ్ఞాని అని అంటారా? తెలివైనవారు తెలివి తక్కువవారిగా అయిపోతే వారిని ఏమంటారు? తెలివితక్కువవారిని ఎవరూ ఏమీ అనరు కానీ తెలివైనవారు అయితే ఇది తెలివైన పనేనా! అని అందరూ అడుగుతారు. కనుక జ్ఞానఖజానాను ధారణ చేయటం, జమచేసుకోవటం అంటే ప్రతి సమయం, ప్రతి కార్యంలో, ప్రతి కర్మలో తెలివిగా ఉండాలి. అర్ధమైందా? మీరు మహా తెలివైనవారు కదా! జ్ఞాని ఆత్మలేనా లేదా జ్ఞానం వినే ఆత్మలా? ప్రత్యక్ష కర్మలో లేదా మాటలో... ఇటువంటి జ్ఞానిఆత్మగా ఎంతవరకు అయ్యాను? అని పరిశీలన చేసుకోండి. చేతులు ఎత్తిస్తే అందరు మేము లక్ష్మీ,నారాయణులు అవుతాము అని ఎత్తేస్తారు. మేము సీతారాములుగా అవుతాం అని ఎవరూ అనరు. కానీ ఎవరోఒకరు అవుతారు కదా! అందరు మేము విశ్వమహారాజు అవుతాము అనే అంటారు. లక్ష్యం ఉన్నతంగానే ఉండాలి కానీ కేవలం లక్ష్యం వరకే కాదు, లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉండాలి. లక్ష్యం అయితే విశ్వమహారాజు అవ్వాలని కానీ కర్మలో ఒక గుణం లేదా శక్తి కూడా మీ అజ్ఞను అంగీకరించకపోతే అటువంటి వారు విశ్వమహారాజుగా ఎలా అవుతారు? మీ ఖజానాయే మీ పనిలో ఉపయోగించుకోవటం రాకపోతే విశ్వం యొక్క ఖజానాను ఎలా సంభాళిస్తారు? అందువలన సర్వఖజానాలతో సంపన్నంగా అవ్వండి, సర్వుల నుండి, బాప్‌దాదా నుండి ప్రతి సమయం ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉండండి - వర్తమాన సమయంలో ఇదే సహజ పురుషార్ధం చేయండి.

ఆశీర్వాదాలు ఎవరికి లభిస్తాయి? ఎవరైతే సంతుష్టంగా ఉంటూ సర్వులను సంతుష్టం చేస్తారో వారికే లభిస్తాయి. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ ఆశీర్వాదాలు ఉంటాయి. ఇంకేమీ రాకపోయినా పర్వాలేదు. ఉపన్యాసం చెప్పటం రాదు అయినా ఏమీ పర్వాలేదు. సర్వగుణాలు ధారణ చేయటంలో శ్రమ అనిపిస్తుంది లేదా సర్వ శక్తులు ధారణ చేయటంలో శ్రమ అనిపిస్తుంది అంటే వాటిని కూడా వదిలేయండి, కానీ ఒక విషయం ధారణ చేయండి - అందరికీ ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలు తీసుకోవాలి. దీనిలో ఏమీ శ్రమపడవలసిన అవసరం లేదు, చేసి చూడండి. ఒకరోజు అమృతవేళ నుండి రాత్రి వరకు ఇదే పని చేయండి - ఆశీర్వాదాలు ఇవ్వాలి, ఆశీర్వాదాలు తీసుకోవాలి. తిరిగి రాత్రి చార్ట్ పరిశీలించుకోండి - సహజపురుషార్ధం ఉందా లేదా కష్టంగా అనిపించిందా? మరేమీ చేయకపోయినా కానీ ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. దీనిలో అన్నీ వచ్చేస్తాయి. దివ్యగుణాలు, శక్తులు వాటంతట అవే వచ్చేస్తాయి. ఎవరైనా మీకు దు:ఖం ఇచ్చినా మీరు ఆశీర్వాదాలు ఇవ్వాలి. అప్పుడు సహనశక్తి, ఇముడ్చుకునేశక్తి వస్తాయి కదా! అర్ధమైందా!

ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు ఆశీర్వాదాలు తీసుకోవటం - ఇది బీజం, దీనిలో వృక్షం అంతా స్వతహాగానే ఇమిడి ఉంది. దీనికి విధి - రెండు మాటలు గుర్తు పెట్టుకోండి. 1. శిక్షణ మరియు 2. క్షమ. శిక్షణ ఇవ్వడానికే చాలా ప్రయత్నిస్తున్నారు కానీ క్షమించడం రావటంలేదు,

Created by Universal Document Converter

కానీ క్షమించాలి. క్షమించడమే శిక్షణ ఇవ్వటం అవుతుంది. శిక్షణ ఇస్తున్నారు, క్షమని మర్చిపోతున్నారు. కానీ క్షమిస్తే అది స్వతహాగానే శిక్షణ అవుతుంది. శిక్షకునిగా అవ్వటం చాలా సహజం. ఏడు రోజుల కోర్స్ తర్వాత కూడా శిక్షకులుగా అయిపోతున్నారు. క్షమించాలి, దయాహృదయులు అవ్వాలి. కేవలం శిక్షకులుగా అవ్వకూడదు. క్షమించాలి; ఇప్పటి నుండి ఈ సంస్కారాన్ని ధారణ చేసినప్పుడే ఆశీర్వాదాలు ఇవ్వగలరు. మరియు ఇప్పటినుండి ఆశీర్వాదాలు ఇచ్చే సంస్కారం పక్కా చేసుకుంటేనే మీ జడచిత్రాల నుండి కూడా ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉంటారు. చిత్రాల ముందుకి వెళ్ళి ఏమంటారు? ఆశీర్వదించు, దయ చూపించు...అని అంటారు. మీ జడచిత్రాల ద్వారానే ఆశీర్వాదాలు లభిస్తుంటే చైతన్య ఆత్మలైన మీ ద్వారా ఎంతగా ఆశీర్వాదాలు లభిస్తాయి! తరగని ఆశీర్వాదాల ఖజానా బాప్‌దాదా ద్వారా ప్రతి అడుగులో లభిస్తూ ఉంది కానీ తీసుకునేవారు తీసుకోవాలి. మీరు చూడండి- ఒకవేళ శ్రీమతానుసారం ఏదైనా అడుగు వేస్తే ఏమి అనుభవం అవుతుంది? బాబా యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి కదా! అలాగే ప్రతి అడుగు శ్రీమతం ప్రకారం వేస్తే ప్రతి అడుగులో ఎన్ని ఆశీర్వాదాలు లభిస్తాయి! ఆశీర్వాదాల ఖజానా ఎంతగా నిండిపోతుంది!

భలే ఎవరు ఏమి ఇచ్చినా కానీ మీరు వారికి ఆశీర్వాదాలు ఇవ్వండి. ఎవరైనా కోప్పడుతున్నా దానిలో కూడా ఆశీర్వాదాలు ఉన్నాయి. క్రోదంలో ఆశీర్వాదాలు ఉంటాయా లేక యుద్ధం ఉంటుందా? ఎవరు ఎంత కోప్పడుతున్నా కానీ వారు మీకు స్మృతి ఇప్పిస్తున్నారు - నేను పరవశం కానీ మీరు మాస్టర్ సర్వశక్తివంతులు అని. అంటే ఆశీర్వాదాలు లభించాయి కదా! మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, మీరు శీతల జలం వేసేవారు అని స్మృతి ఇప్పించారు అంటే క్రోధంలో ఉన్నవారు ఆశీర్వాదాలు ఇచ్చినట్లే కదా! వారు ఏమి చేసినా కానీ మీరు వారి నుండి ఆశీర్వాదాలు తీసుకోండి. చెప్పాను కదా - గులాబీపుష్పంలో కూడా ఎతం విశేషత ఉందో చూడండి! ఎంత మురికి ఎరువు నుండి లేదా దుర్గంధం నుండి అయినా ఏమి తీసుకుంటుంది? సువాసన తీసుకుంటుంది కదా! గులాబిపుష్పం దుర్గంధం నుండి సువాసన తీసుకోగలిగినప్పుడు; మీరు క్రోధి ఆత్మ నుండి ఆశీర్వాదాలు తీసుకోలేరా? విశ్వమహారాజులు గులాబిపుష్పంగా అవ్వాలా లేదా మీరు అవ్వాలా? వీరు మంచిగా అయితే నేను మంచిగా అవుతాను, ఈ పద్ధతి మంచిగా ఉంటే నేను మంచిగా అవుతాను అని ఎప్పుడూ ఆలోచించకండి. సముద్రం ముందుకి వెళ్ళి - ఓ అలా! నీవు పెద్దగా రాకు, చిన్నగా రా! వంకరగా రావద్దు, తిన్నగా రా అని అంటారా? అలాగే ఈ ప్రపంచం కూడా ఒక సముద్రం. అలలన్నీ చిన్నగా అవ్వవు, వంకరగా అవ్వవు, తిన్నగా అవ్వవు, పెద్దగా అవ్వవు. కనుక ఈ ఆధారాన్ని పెట్టుకోకండి - ఇది మంచిగా అయితే నేను మంచిగా అయిపోతాను అని. పరిస్థితి పెద్దదా? మీరు పెద్దవారా?

బాప్‌దాదా దగ్గరకి అయితే విషయాలన్నీ చేరుకుంటాయి కదా! దీనిని సరి చేస్తే నేను కూడా సరి అయిపోతాను, కోప్పడే ఫలానా వారిని శీతలం చేస్తే నేను శీతలం అయిపోతాను, ఈ గొడవలు పెట్టేవారిని తొలగిస్తే సెంటర్ మంచిగా అయిపోతుంది...ఇలా ఆత్మిక సంభాషణ చేయకండి. మీ స్లోగన్ ఏమిటంటే - "మార్చటంకాదు, మారి చూపించండి". వీరు ఇలా ఎందుకు చేస్తున్నారు, ఇలా చేయకూడదు, వీరిని మార్చవలసే ఉంటుంది... అంటున్నారు. కానీ మొదట స్వయాన్ని మార్చుకోండి. స్వపరివర్తన ద్వారా ఇతరుల పరివర్తన లేదా విశ్వపరివర్తన. లేదా ఇతరుల పరివర్తన ద్వారా స్వపరివర్తనా? స్లోగన్ తప్పుగా తయారుచేయలేదు కదా? ఏమి చేస్తారు?

Created by Universal Document Converter

స్వయాన్ని మార్చుకుంటారా లేదా ఇతరులను మార్చటంలో సమయం పోగొట్టుకుంటారా? కావాలంటే ఒక సంవత్సరం  అంతా చూడండి - స్వయాన్ని మార్చుకోకుండా ఇతరులను మార్చడానికి ప్రయత్నం చేసి చూడండి, అప్పుడు సమయం మారిపోతుంది, కానీ మీరు మారరు, వారూ మారరు. అర్థమైందా! సర్వఖజానాలకు యజమాని అవ్వటం అంటే సమయానికి ఖజానాలను కార్యంలో  ఉపయోగించడం.

కొంతమంది ఎలా ఉంటారంటే చాలా మంచిమంచి వస్తువులు ఉంటే మా దగ్గర  అన్నీ ఉన్నాయి అని సంతోషపడిపోతారు. కానీ సమయానికి అవి గుర్తు రావు లేదా ఆ వస్తువు దొరకదు. కారణం ఏమిటి? సమయానుసారం వాటిని కార్యంలో ఉపయోగించలేదు. కేవలం చూసి సంతోషపడటం కాదు కానీ ప్రతి ఖజానా యొక్క ఆనందం పొందండి, మజా జరుపుకోండి. జ్ఞానఖజానాతో మజా జరుపుకోండి, తెలివితో పని చేయండి, సిద్ధిని పొందండి, శక్తులను ఆజ్ఞానుసారం నడిపించండి - ఇదే మజా జరుపుకోవటం. గుణాలను స్వయం పట్ల  కార్యంలో ఉపయోగించుకోండి, ఇతరులకు కూడా గుణదానం చేయండి, శక్తుల దానం చేయండి. ఒకవేళ ఎవరైనా నిర్బలంగా ఉంటే శక్తినిచ్చి వారిని కూడా సంపన్నంగా చేయండి. వీరినే నిండుగా ఉండే ఆత్మ అంటారు.  మంచిది.

సర్వఖజానాలతో సంపన్న ఆత్మలకు, సర్వఖజానాలను కార్యంలో ఉపయోగించి వాటిని పెంచుకునే 'జ్ఞాని ఆత్మలకు' సర్వఖజానాలకు యజమానియై సమయానికి విధిపూర్వకంగా కార్యంలో ఉపయోగించే శ్రేష్ఠాత్మలకు, ప్రతి గుణం, ప్రతి శక్తి యొక్క అధికారి అయ్యి స్వయంలో మరియు సర్వులలో నింపే విశేషాత్మలకు, సదా ఆశీర్వాదాల ఖజానా ద్వారా సహజపురుషార్థాన్ని అనుభవం చేసుకునే సహజయోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పూర్వీకులం మరియు పూజ్యులం అనే స్మృతిలో ఉంటూ సర్వులకు అలౌకిక పాలన చేయండి. .....10-12-92

**తన ఆత్మిక సంఘసేవాధారులైన పిల్లలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు -**

ఈరోజు విశ్వ రచయిత బాబా తన శ్రేష్ఠరచనను చూస్తున్నారు. అన్ని రచనలకంటే శ్రేష్ఠరచన బ్రాహ్మణాత్మలైన మీరే. ఎందుకంటే మీరే విశ్వానికి పూర్వీకులు. పూర్వీకులు మరియు పూజ్యాత్మలు కూడా! ఈ కల్పవృక్షానికి పునాది అంటే వేర్లు బ్రాహ్మణాత్మలైన మీరే. ఈ వృక్షానికి మూల ఆధారం, కాండం కూడా మీరే. అందువలన మీరు సర్వాత్మల కంటే పూర్వీకులు. సృష్టిచక్రంలో ఎవరైతే విశేష ధర్మపితలుగా పిలవబడుతున్నారో ఆ ధర్మాత్మలకు కూడా పూర్వీకులైన మీ ద్వారానే బాబా సందేశం లభిస్తుంది. దాని ఆధారంగానే సమయప్రమాణంగా ఆ ధర్మపితలు తమ ధర్మాత్మలకు సందేశం ఇవ్వడానికి నిమిత్తం అవుతారు. ఎలా అయితే బ్రహ్మాబాబా గ్రేట్, గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ (తాతలకు తాత), అదేవిధంగా బ్రహ్మాతో పాటు బ్రాహ్మణాత్మలైన మీరందరు కూడా సహాయకులు.

Created by Universal Document Converter

అందువలన మీరు పూర్వీకులుగా పిలవబడతారు. పూర్వీకులకు ప్రత్యక్షంగా అయినా, పరోక్షంగా అయినా సర్వాత్మలతో సంబంధం ఉంటుంది. ఎలా అయితే వృక్షం యొక్క కొమ్మలు రెమ్మలన్నింటికీ వేర్లతో లేదా కాండంతో తప్పక సంబంధం ఉంటుంది, అలాగే ఏ ధర్మం యొక్క చిన్న లేదా పెద్ద కొమ్మ,రెమ్మ అయినా కానీ సంబంధం స్వతహాగానే ఉంటుంది. అంటే మీరు పూర్వీకులు అయ్యారు కదా! అర్ధకల్పం రాజ్యాధికారి అయిన తర్వాత పూజ్యాత్మలుగా అవుతున్నారు. పూజ్యులుగా అవ్వటంలో కూడా మీ వంటి పూజ ఏ ధర్మాత్మలకు జరుగదు. పూజ్యాత్మలైన మీ వంటి విధి పూర్వకపూజ ఏ ధర్మపితకి జరుగదు. బాబా యొక్క కార్యంలో బ్రాహ్మణులైన మీరు సహయోగి అవుతున్నారు కనుకనే దేవీదేవతల రూపంలో విధిపూర్వక పూజ జరుగుతుంది. మరే ఇతర దర్మపిత యొక్క సహయోగులకు, ధర్మపాలన చేసేవారికి అయినా కానీ విధిపూర్వక పూజ జరుగదు, మహిమ మాత్రమే జరుగుతుంది. విగ్రహం తయారుచేస్తారు కానీ మీవంటి పూజ్యులుగా అవ్వరు. మీకు మహిమ కూడా జరుగుతుంది మరియు పూజ కూడా జరుగుతుంది. బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని మహిమ చేసే విధి కూడా అందరికంటే అతీతంగా ఉంటుంది. దేవాత్మలైన మీ మహిమ చాలా సుందరగా, కీర్తన రూపంలో జరుగుతుంది, హారతి రూపంలో జరుగుతుంది, ఇలాంటి మహిమ ఇతరాత్మలెవరికీ ఉండదు. ఇలా ఎందుకు జరుగుతుంది? ఎందుకంటే పూర్వీకులు మరియు పూజ్యులు అయిన మీరే శ్రేష్ఠ రచన. ఆదిఆత్మలు బ్రాహ్మణాత్మలైన మీరే. ఎందుకంటే ఆదిదేవ్ బ్రహ్మతో పాటు సహయోగియై శ్రేష్ఠకార్యానికి నిమిత్తం అయ్యారు. అనాది రూపంలో కూడా పరమాత్మకు అతి సమీపంగా ఉండేవారు. ఆత్మల చిత్రం చూపించేటప్పుడు అందరికంటే సమీపాత్మలుగా ఎవరిని చూపిస్తారు? దానిలో మీరు ఉన్నారు. అనాదిరూపంలో కూడా అతి సమీపం, దీనినే డబల్‌విదేశీయులు - నియరెస్ట్ (దగ్గరగా ఉండేవారు) మరియు డియరెస్ట్ (ప్రియమైనవారు) అని అంటారు. ఈవిధంగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? పూర్వీకుల పని ఏమిటి? పూర్వీకులు అందరినీ పాలన చేస్తారు. పెద్దవారి పాలనకు గొప్పతనం ఉంటుంది. పూర్వీకులైన మీరు సర్వాత్మల పాలన చేస్తున్నారా? లేదా మీ దగ్గరికి వచ్చే విద్యార్థులను లేదా సంబంధ, సంపర్కంలోకి వచ్చే ఆత్మలను మాత్రమే పాలన చేస్తున్నారా? విశ్వంలో ఉన్న ఆత్మలందరికంటే పూర్వీకులా లేదా కేవలం బ్రాహ్మణాత్మలకే పూర్వీకులా? వేర్లు మరియు కాండం మొత్తం వృక్షానికి సంబంధించి ఉంటాయి. లేదా కేవలం కాండం కాండానికే సంబంధించి ఉంటాయా? కొమ్మలురెమ్మలన్నింటికీ సంబంధం ఉంటుంది కదా! వేర్లు లేదా కాండం ద్వారా వృక్షంలో ఉన్న ఆకులన్నింటికీ నీరు అందుతుందా లేక కేవలం కొన్ని కొమ్మలకు, రెమ్మలకే అందుతుందా? అన్నింటికీ లభిస్తుంది కదా! చివరి ఆకుకి కూడా లభిస్తుంది. ఇంత బేహద్‌నషా ఉందా? లేదా బేహద్ నుండి హద్దులోకి వచ్చేస్తున్నారా? ఎంత సేవ చేయాలి! ప్రతి ఆకుకి నీరు ఇవ్వాలి అంటే సర్వాత్మల పాలన చేయాలి.

ఏ ధర్మాత్మలను కలుసుకుంటున్నా, చూస్తున్నా - మా పూర్వీకులు వీరు అని అనుభవం అవుతుందా? ఈ ఆత్మలందరు గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ యొక్క వంశావళి అని అనుభవం అవుతుందా? బ్రాహ్మణాత్మలైన మనం కూడా మాస్టర్ గ్రేట్, గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ అంటే పూర్వీకులం, వీళ్ళందరు మనవాళ్ళే ఈవిధంగా అనుభవం అవుతుందా? లేదా కేవలం బ్రాహ్మణాత్మలే మనవారా? ఎప్పుడైతే సోదరులు అంటున్నారు అంటే పూర్వీకులైన మీరు పెద్ద అన్నయ్యలు అంటే తండ్రి

Created by Universal Document Converter

సమానం. ఈ స్మృతిని ప్రత్యక్షజీవితంలో అనుభవం చేసుకోవాలి మరియు చేయించాలి. పూర్వీకులైన మీ పాలనా స్వరూపం ఏమిటి? లౌకికంలో కూడా పాలనకు ఆధారం ఏమి ఉంటుంది? పాలనచేయటం అంటే ఎవరినైనా శక్తిశాలిగా చేయటం. ఏదొక విధితో, సాధనంతో పాలన చేసి శక్తిశాలిగా చేస్తారు - భోజనం ద్వారా లేదా చదువు ద్వారా తయారు చేస్తారు. కానీ పాలనకు ప్రత్యక్షస్వరూపంగా ఆత్మ మరియు శరీరంలో శక్తి వస్తుంది. కనుక పాలన యొక్క ప్రత్యక్షస్వరూపం - శక్తిశాలిగా తయారుచేయటం.

పూర్వీకులైన మీ పాలనా విధి ఏమిటి? అలౌకిక పాలనా స్వరూపం - స్వయానికి బాబా ద్వారా లభించిన సర్వశక్తులను ఇతరాత్మలలో నింపాలి. ఏ ఆత్మకి ఏ శక్తి అవసరమో వారిని ఆ సమయంలో ఆ శక్తి ద్వారా పాలన చేయాలి; ఇలా పాలన చేయటం వస్తుందా? పూర్వీకులు కదా! అందరూ పూర్వీకులేనా లేదా చిన్నవారా? అందరూ పూర్వీకులేనా లేదా కొంతమంది విశేషాత్మలే పూర్వీకులా? పూర్వీకులకు పాలన చేయటం వస్తుంది కదా! కేవలం సెంటర్‌నే పాలన చేస్తున్నారా లేదా మొత్తం విశ్వంలోని ఆత్మలను పాలన చేస్తున్నారా? కేవలం కుటుంబాన్నే పాలన చేస్తున్నారా లేదా విశ్వాన్ని పాలన చేస్తున్నారా? వర్తమాన సమయంలో పూర్వీకులైన మీ పాలనయే అందరికీ అవసరం. ఏమేమి జరుగుతుందో ఆ వార్తలు అయితే అందరు చాలా ఆసక్తిగా వింటున్నారు. (అయోధ్య సంఘటన తర్వాత కొన్ని స్థానాల నుండి హింసా సమాచారం వచ్చింది) కానీ పూర్వీకులు ఆత్మల సమాచారం విన్న తర్వాత వారందరి యొక్క పాలన చేసారా? అశాంతి సమయంలో పూర్వీకులైన మీ విశేష కార్యం స్వతహాగానే జరిగిపోతుంది. కనుక ఓ పూర్వీకులూ! ఇప్పుడు మీ పాలన యొక్క సేవలో నిమగ్నమైపోండి. ఎలా అయితే అశాంతి సమయంలో విశేషంగా పోలీసులు లేదా సైనికులు అశాంతిని శాంతి చేయటం మా కార్యం అని భావించి ఆజ్ఞాపించగానే చేరిపోతారు మరియు అటువంటి సమయంలో విశేషధ్యాసతో తమ సేవకి సంసిద్ధులు అయిపోతారు. మీరందరు అలజడి యొక్క వార్తలు విన్నారు కానీ సేవలో అలర్ట్ అయ్యారా లేదా వినే ఆనందాన్నే తీసుకున్నారా? మీ పూర్వస్థితి జ్ఞాపకం వచ్చిందా? ఆత్మలందరినీ శాంతిశక్తితో పాలన చేసారా? లేదా అక్కడ అది జరిగింది లేదా ఇక్కడ ఇది జరిగింది అని ఆలోచిస్తూ ఉన్నారా! ఆ సమయంలో విశేషాత్మల సేవ చాలా అవసరం. మీ వృత్తి ద్వారా, మనసాశక్తి ద్వారా విశేషసేవ చేసారా? లేదా విధిపూర్వకంగా స్మృతిలో ఉండటం, సేవ చేయటం ఇదే చేసారా? మీరు ఆత్మిక సంఘ సేవకులు కూడా! ఆత్మిక సంఘ సేవకులు అయిన మీరు విశేష ఎగ్స్ట్రా సంఘ సేవ చేసారా? ఇంతగా మీ బాధ్యతగా భావించారా? లేదా ప్రోగ్రామ్ లభిస్తే చేస్తాం అంటారా? అటువంటి సమయంలో ఒక సెకనులో మీ సేవలో అలర్ట్ అవ్వాలి. ఇదే పూర్వీకులైన మీ బాధ్యత.

ఇప్పుడు కూడా విశ్వంలో అలజడి ఉంది మరియు ఈ అలజడి సమయానుసారం పెరగవలసిందే. ఆత్మలైన మీ కర్తవ్యం - అటువంటి ఆత్మలలో విశేషంగా శాంతి యొక్క, సహనశక్తి యొక్క ధైర్యాన్ని నింపాలి, లైట్‌హౌస్ అయ్యి అందరికీ శాంతి యొక్క లైట్ ఇవ్వాలి. ఏమి చేయాలో అర్ధమైందా! ఇప్పుడు మీ బాధ్యత లేదా కర్తవ్యం ఇంకా తీవ్రవేగంతో పాలన చేయండి దీని ద్వారా ఆత్మలకు ఆత్మికశక్తి యొక్క మార్గం లభించాలి, దు:ఖం యొక్క అగ్నిలో కాలిపోతున్న వారికి శీతల జలంతో నింపిన అనుభవం అవ్వాలి. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చగలరా? దూరం నుండి కూడా చేయగలుగుతున్నారా లేదా ఎదురుగా వచ్చినప్పుడే చేస్తారా? చేస్తున్నారు కానీ ఇప్పుడు ఎలా

Created by Universal Document Converter

అయితే అలజడి వేగం పెరుగుతుందో అదేవిధంగా మీ సేవ కూడా ఇంకా పెరగాలి. పూర్వీకుల పాలన ఏమిటో అర్థమైందా? పూర్వీకులే కానీ పాలన చేయటంలేదు అని అనకూడదు. పూర్వీకుల పనే - పాలన ద్వారా శక్తి ఇవ్వటం. శ్రేష్టశక్తిశాలి స్థితి ద్వారా పరిస్థితిని దాటే శక్తిని అనుభవం చేయించండి. మంచిది.

**నలువైపుల ఉన్న ఆదిదేవ్ బ్రహ్మకి సహాయకారులైన ఆది ఆత్మలకు, సర్వాత్మలకు పునాది అయిన పూర్వీకులకు, సదా సర్వాత్మల పట్ల బేహద్‌సేవ యొక్క శ్రేష్టవృత్తి ఉంచుకునే ఆత్మలకు, ఆత్మికసోషల్ సేవాధారీ ఆత్మలందరికీ బాప్‌దాదా యొక్కప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆజ్ఞాకారియే సర్వశక్తులకు అధికారి .... 20-12-92

**సర్వశక్తివంతుడైన బాప్‌దాదా తన మాస్టర్ సర్వశక్తివంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు సర్వశక్తుల దాత బాప్‌దాదా తన శక్తిసేనను చూస్తున్నారు. సర్వశక్తివంతుడైన బాబా బ్రాహ్మణాత్మలందరికీ సర్వశక్తుల వారసత్వాన్ని సమానంగా ఇచ్చారు. కొందరికి తక్కువ శక్తులు లేదా కొందరికి ఎక్కువ శక్తులు ఇలా తేడా చేయలేదు. అందరికీ ఒకని ద్వారా, ఒకేసారి, సమానంగా శక్తులను ఇచ్చారు. ఒకేలా లభిస్తున్నప్పటికీ తేడా ఎందుకు? అని ఫలితం చూస్తున్నారు. కొందరు సర్వశక్తిసంపన్నంగా అయ్యారు, మరి కొందరు కేవలం శక్తిసంపన్నంగా అయ్యారు. కొందరు సదా శక్తిస్వరూపులుగా అయ్యారు, కొందరు అప్పుడప్పుడు శక్తిస్వరూపంగా అయ్యారు. కొంతమంది బ్రాహ్మణాత్మలు తమ సర్వశక్తుల యొక్క అధికారంతో ఏ సమయంలో ఏ శక్తిని ఆజ్ఞాపిస్తే ఆ శక్తి రచన రూపంలో మాస్టర్ రచయిత ఎదురుగా వస్తుంది. ఆజ్ఞాపించగానే హాజరైపోతున్నాయి. కొందరు ఆజ్ఞాపిస్తున్నారు కానీ సమయానికి శక్తులు హాజరవ్వటంలేదు, ప్రత్యక్షం అవ్వటంలేదు. దీనికి కారణం ఏమిటి? సర్వశక్తివంతుడైన బాబాని ప్రభువు అని కూడా అంటారు. ఎవరైతే ప్రతి అడుగులో ప్రతి సమయంలో బాబా యొక్క శ్రీమతాన్ని చిత్తం ప్రభూ! అని అంటారో, ప్రతి ఆజ్ఞను చిత్తం! చిత్తం! అంటూ ఆ ఆజ్ఞను ప్రత్యక్షంగా చేస్తారో అలా చిత్తం! చిత్తం! అనే వారి ముందు ప్రతి శక్తి కూడా చిత్తం! చిత్తం మాస్టర్ ప్రభూ! అని అంటాయి.

కొంతమంది ఆత్మలు సహజంగా పాలన చేసే శ్రీమతాన్ని లేదా ఆజ్ఞను పాటిస్తున్నారు కానీ కష్టమనిపించేవి చేయటం లేదు - కొన్ని చేశారు, కొన్ని చేయలేదు, అప్పుడప్పుడు చిత్తం ప్రభు! అంటున్నారు, అప్పుడప్పుడు చిత్తం! అంటున్నారు. అందువలన దీనికి ప్రత్యక్ష రుజువుగా అటువంటి ఆత్మల ముందు సర్వశక్తులు కూడా సమయానికి హాజరు అవ్వవు. ఏదైనా పరిస్థితి అనుసారంగా ఇముడ్చుకునే శక్తి కావాలంటే సంకల్పం చేస్తారు, మేము ఇముడ్చుకునే శక్తి ద్వారా తప్పక ఈ పరిస్థితిని దాటుతాం, విజయీ అవుతాం అని అనుకుంటారు కానీ ఏమి జరుగుతుంది? రెండవనెంబర్ వారు అంటే అప్పుడప్పుడు చేసేవారు ఇముడ్చుకునే శక్తిని ప్రయోగిస్తారు,

Created by Universal Document Converter

10సార్లు ఇముడ్చుకుంటారు, అలా ఇముడ్చుకుంటూ కూడా ఒకటి, రెండుసార్లు ఇముడ్చుకోవాలనుకున్నా కానీ ఇముడ్చుకోలేరు. అప్పుడు ఏమి అనుకుంటున్నారు? నేను ఎవరికీ చెప్పలేదు, నేను అయితే ఇముడ్చుకున్నాను కానీ నా వెంట ఉన్న సహయోగులకు, సమీపమైనవారికి కేవలం సైగ చేసాను అంతే అంటున్నారు. చెప్పలేదు కానీ సైగ చేసారు, అంటే ఏమీ చెప్పకూడదు అనుకున్నాను కానీ సగం మాట వచ్చేసింది అంటారు. దీనిని ఏమంటారు? ఇముడ్చుకోవటం అంటారా? 10 మంది ముందు ఇముడ్చుకున్నారు, ఒకరిద్దరి ముందు ఇముడ్చుకోలేకపోతే ఏమంటారు? ఇముడ్చుకునేశక్తి మీ ఆజ్ఞను అంగీకరించినట్లా? అది మీ శక్తి, బాబా వారసత్వంగా ఇచ్చారు, అయితే తండ్రి వారసత్వం పిల్లలదే అవుతుంది కదా! మరి మీ శక్తి మీకే ఉపయోగపడకపోతే దానిని ఏమంటారు? ఆజ్ఞ అంగీకరించినట్లా లేదా ఆజ్ఞను ఉల్లంఘించినట్లా? ఈరోజు బాప్‌దాదా బ్రాహ్మణాత్మలందరినీ చూస్తున్నారు - ఎంతవరకు సర్వశక్తులను అధికారిగా అయ్యారు? అని. ఒకవేళ అధికారిగా కాకపోతే ఆ సమయంలో పరిస్థితికి ఆధీనం అవ్వవలసి ఉంటుంది. ఎప్పుడైనా పిల్లలు సమయానికి ఏ శక్తిని అయినా ఉపయోగించలుకపోతే అటువంటి సమయంలో బాప్‌దాదాకి చాలా దయ వస్తుంది. అప్పుడు ఏం చేస్తారు? ఏదైనా విషయం ఎదురైతే బాబా ఎదురుగా ఏ రూపంలో వస్తున్నారు? జ్ఞానీభక్తుల రూపంలో వస్తున్నారు. భక్తులు ఏం చేస్తారు? ఇది ఇవ్వు అని భక్తులు కేవలం పిలుస్తూ ఉంటారు. బాబా దగ్గరికి పరుగుపెడుతున్నారు, అధికారం బాబాపై పెడుతున్నారు కానీ రాయల్ భక్తుల రూపంలో ఉంటున్నారు. ఎప్పటి వరకు అధికారిగా రావడానికి బదులు జ్ఞానీభక్తులుగా లేదా రాయల్‌భక్తుల రూపంలో వస్తారో, ఇలా ఎప్పటివరకు భక్తి యొక్క అంశం ఉంటుందో ఆ భక్తికి ఫలంగా సద్గతి అంటే సఫలత, సద్గతి అంటే విజయాన్ని పొందలేరు. ఎందుకంటే ఎక్కడ భక్తి యొక్క అంశం ఉండిపోతుందో అక్కడ భక్తికి ఫలంగా జ్ఞానం అంటే సర్వప్రాప్తులు లభించవు, సఫలత లభించదు. భక్తి అంటేనే శ్రమ మరియు జ్ఞానం అంటేనే ప్రేమ. ఒకవేళ భక్తి యొక్క అంశం ఉండిపోతే తప్పక శ్రమ చేయవలసి ఉంటుంది మరియు భక్తి యొక్క ఆచారమేమిటంటే కష్టం వచ్చినప్పుడు భగవంతుడు జ్ఞాపకం వస్తాడు లేకపోతే నిర్లక్ష్యంగా ఉంటారు. అదేవిధంగా జ్ఞానీభక్తులు కూడా ఏం చేస్తున్నారు? ఎప్పుడైనా ఏదైనా విఘ్నం వస్తే అప్పుడు విశేషంగా స్మృతి చేస్తారు.

1.సేవ కొరకు యోగం చేయటం 2. స్వయం యొక్క బలహీనతలను తొలగించుకోవడానికి యోగం చేయటం. రెండింటికీ తేడా ఉంది. ఇప్పుడు కూడా విశ్వంలో అశాంతి వాయుమండలం ఉన్నప్పుడు సేవ కోసం సంఘటిత రూపంలో విశేషంగా స్మృతి యొక్క కార్యక్రమాన్ని తయారుచేసుకుంటారు, ఇది వేరే విషయం. దాత అయ్యి ఇచ్చేటందుకు యోగం చేస్తున్నారు, అడిగేటందుకు చేయటంలేదు, ఇతరులకు ఇచ్చేటందుకు చేస్తున్నారు. అంటే ఆ యోగం సేవ కోసం. కానీ మీ బలహీనత తొలగించుకోవడానికి సమయానుసారం విశేష స్మృతి చేస్తారు, మామూలుగా అయితే సోమరిగా స్మృతి చేస్తారు. స్మృతి అయితే ఉంటుంది, మర్చిపోరు కానీ సోమరితనంతో స్మృతి చేస్తారు అంటే మేము బాబా వాళ్ళమే, మేము కాకపోతే మరెవ్వరు అని. కానీ యదార్థ శక్తిశాలి స్మృతికి ప్రత్యక్ష రుజువు - సమయానుసారంగా ఏ శక్తి కావాలంటే ఆ శక్తి హాజరైపోతుంది. నేను స్మృతిలోనే ఉంటున్నాను అని ఎవరు ఎంతగా చెప్పినా కానీ స్మృతికి స్వరూపం –సఫలత. ఏ సమయంలో యోగంలో కూర్చుంటున్నారో ఆ సమయంలో సంతోషం

Created by Universal Document Converter

కూడా అనుభవం అవుతుంది, శక్తి కూడా అనుభవం అవుతుంది మరియు ఎప్పుడైతే కర్మలోకి లేదా సంబంధ, సంపర్కంలోకి వస్తున్నారో ఆ సమయంలో సదా సఫలత ఉండకుండా ఉండకూడదు. అటువంటి వారిని కర్మయోగి అని అనరు. శక్తులు అంటే శస్త్రాలు మరియు శస్త్రాలు ఎందుకు ఉంటాయి? శస్త్రాలను సదా అవసరం వచ్చినప్పుడు ఉపయోగిస్తారు. యదార్ధ స్మృతి అంటే సర్వశక్తి సంపన్నంగా అవ్వటం. సదా శక్తిశాలి శస్త్రాలు కలిగి ఉండాలి. పరిస్థితి అనే శత్రువు రాగానే శస్త్రాలు ఉపయోగపడకపోతే అటువంటి వారిని ఏమంటారు? శక్తిశాలి శస్త్రధారి అంటారా? ప్రతి కర్మలో స్మృతి అంటే సఫలత ఉండాలి. అటువంటి వారినే కర్మయోగి అంటారు. కేవలం కూర్చునే సమయంలోనే యోగిగా కాదు. మీ యోగం పేరు కూర్చునేయోగి అనా లేదా కర్మయోగి అనా? కర్మయోగులు కదా! నిరంతరం కర్మ మరియు నిరంతరం కర్మయోగులు. ఎలా అయితే కర్మ లేకుండా ఒక సెకను కూడా ఉండలేరో, నిద్రపోతున్నా కూడా, నిద్రపోయే పని చేస్తున్నట్లే కదా! ఎలా అయితే కర్మ లేకుండా ఉండలేరో అలాగే ప్రతి కర్మ, యోగం లేకుండా చేయలేరు అటువంటి వారినే కర్మయోగి అని అంటారు. విషయమే అలాంటిది, పరిస్థితులు అలాంటివి, సమస్య అటువంటిది, వాయుమండలం అలాంటిది అని అనకండి. ఇవే శత్రువులు. శత్రువులు వచ్చినప్పుడు శత్రువులు వచ్చేసారు అందువలన కత్తిని ఉపయోగించలేకపోయాను, కత్తి గుర్తే రాలేదు, కత్తి సరిగ్గా పనిచేయలేదు అని అంటే అటువంటి వారిని ఏమంటారు? శస్త్రదారులేనా? శక్తిసేనయేనా? సేనకి ఏ శక్తి ఉంటుంది? శస్త్రాలు ఉంటాయి. శస్త్రాలు అంటే సర్వశక్తులు. ఫలితం ఏమి చూసారు? ఎక్కువమందిలో సదా సమయానికి సర్వశక్తులను ఆజ్ఞానుసారం నడిపించడంలో లోపం ఉంది. అర్ధం చేసుకుంటున్నారు కూడా కానీ సఫలతా స్వరూపంగా అవ్వటంలో సమయప్రమాణంగా శక్తిహీనంగా అయిపోతున్నారు లేదా కొద్దిగా అసఫలతను అనుభవం చేసుకుని సంపూర్ణ సఫలత వైపుకి వెళ్ళిపోతున్నారు. ఈ విషయంలో మూడు రకాలైన వారిని చూశారు –

**మొదటివారు** – ఆ సమయంలోనే బుద్ధి ద్వారా ఇది మంచిది కాదు, చేయకూడదు అని అనుకుంటున్నారు కానీ ఆ తెలివిని శక్తిరూపంలోకి మార్చుకోలేకపోతున్నారు.

**రెండవవారు** – అర్ధంచేసుకుంటున్నారు కూడా కానీ అర్ధం చేసుకుంటూ కూడా సమయం లేదా సమస్య పూర్తి అయిపోయిన తర్వాత ఆలోచిస్తున్నారు. వారు కొద్ది సమయం ఉండగా ఆలోచిస్తున్నారు, వీరు పూర్తి అయిపోయిన తర్వాత ఆలోచిస్తారు.

**మూడవవారు** – ఇది తప్పు అని అనుభవమే చేసుకోవటం లేదు, సదా తమ తప్పుని ఒప్పుగానే రుజువు చేసుకుంటారు అంటే సత్యత యొక్క అనుభూతిశక్తి ఉండదు.

ఇప్పుడు మిమ్మల్ని మీరు నేనెవరు? అని పరిశీలించుకోండి. బాప్‌దాదా చూసారు – వర్తమాన సమయప్రమాణంగా సదా మరియు సహజ సఫలత ఏ పిల్లలు పొందారు? అని. దానిలో కూడా తేడా ఉంది. 1. సహజసఫలత పొందేవారు, 2. శ్రమ మరియు సహజం రెండింటి తర్వాత సఫలత పొందేవారు. ఎవరైతే సహజంగా మరియు సదా సఫలత పొందుతారో వారికి ముఖ్య ఆధారం ఏమిటి? ఏ ఆత్మలైతే సదా స్వయాన్ని నిర్మాణచిత్ అనే విశేషతతో నడిపించుకుంటారో వారే సహజ సఫలతను పొందుతూ వచ్చారు. నిర్మాణం అనే మాట ఒకటే కానీ నిర్మాణస్థితి యొక్క విస్తారం మరియు నిర్మాణస్థితిని సమాయానుసారం ఎలా ఉపయోగించాలి.... అనే విస్తారం చూశా

Created by Universal Document Converter

ఉంది. దాని గురించి మరోసారి ఎప్పుడైనా చెప్తాను. కానీ ఇది జ్ఞాపకం ఉంచుకోండి - నిర్మాణంగా అవ్వటమే స్వమానం మరియు సర్వుల ద్వారా గౌరవం పొందడానికి సహజ సాధనం. నిర్మాణంగా అవ్వటం అంటే వంగటం కాదు కానీ మీ విశేషత మరియు ప్రేమతో సర్వులని వంగింప చేయటం. అర్థమైందా! ఫలితం అందరూ విన్నారు. సమయం మీ కోసం ఎదురుచూస్తూ ఉంది కానీ మీరు ఏం చేస్తున్నారు? మీరు సమయం కోసం ఎదురు చూస్తున్నారా? యజమాని యొక్క పిల్లలు కదా! కనుక సమయం మీకోసం ఎదురు చూస్తుంది - నా యజమాని నన్ను ఎప్పుడు పరివర్తన చేస్తారు? అని. సమయం ఎదురుచూస్తుంది కనుక మీరు తయారవ్వాలే కానీ ఎదురు చూడకూడదు. సర్వులకు సందేశం ఇచ్చే మరియు సమయాన్ని సంపన్నం చేసే తయారీలు చేయాలి. ఎప్పుడైతే రెండు కార్యాలు సంపన్నం అవుతాయో అప్పుడు సమయం యొక్క నిరీక్షణ పూర్తి అవుతుంది. ఇలా తయారీలు అందరు చేస్తున్నారు కదా? ఎంత వేగంతో చేస్తున్నారు? సమయాన్ని చూసి, సమయం చాలా వేగంగా వెళ్ళిపోతుంది అని మీరు కూడా అంటున్నారు కదా! ఇన్ని సంవత్సరాలు ఎలా పూర్తయిపోయాయో అని అనుకుంటున్నారు కదా! అవ్యక్త తండ్రి యొక్క పాలన కూడా 25 సంవత్సరాలు పూర్తి అయిపోయాయి. సమయం ఎంత వేగంగా గడిచిపోతుంది! మీ వేగం ఎలా ఉంది? వేగంగా ఉందా? లేదా వేగంగా నడిచి అప్పుడప్పుడు అలసిపోయి మరలా విశ్రాంతి తీసుకుంటున్నారా? చేస్తున్నారు - ఇదైతే డ్రామా యొక్క బంధనలో బంధించ బడిపోయారు కానీ వేగం ఎలా ఉందో పరిశీలించుకోండి. సేవ జరుగుతూ ఉంది, పురుషార్థం చేస్తూ ఉన్నారు, ముందుకి వెళ్తూ ఉన్నారు సరే కానీ ఇప్పుడు వేగాన్ని పరిశీలించుకోండి, నడుస్తున్నామా, లేదా అని పరిశీలించుకోవటం కాదు. వేగాన్ని పరిశీలించుకోండి. అర్థమైందా! అందరు తమ పని తాము చేసుకుంటున్నారు కదా! మంచిది.

నలువైపుల ఉన్న సదా బాబా ముందు 'చిత్తంప్రభు' అనేవారికి, సదా మాస్టర్ సర్వశక్తివంతులై సర్వశక్తులను స్వయం యొక్క ఆజ్ఞానుసారం నడిపించే వారికి, సర్వశక్తులు 'చిత్తంప్రభు' అనే పాత్రను అభినయించే సదా సఫలతామూర్తి ఆత్మలకు, సదా ప్రతి కర్మలో స్మృతిస్వరూపాన్ని అనుభవం చేసుకునేవారికి మరియు చేయించే అనుభవీ ఆత్మలకు, సదా ప్రతి కర్మలో, సంబంధంలో, సంపర్కంలో నిర్మాణంగా అయ్యి విజయీరత్నాలుగా అయ్యేవారికి సదా సహజ సఫలతామూర్తి శ్రేష్ఠపిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter

# సఫలతను పొందేటందుకు సహజసాధనం – అన్నింటినీ సఫలం చేసుకోండి.....31-12-92

తమ సర్వఖజానాలను సఫలం చేసుకునే సంలగ్నతలో నిమగ్నమై ఉండే పిల్లలతో నవజీవనదాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు –

ఈరోజు నవజీవితాన్ని ఇచ్చే రచయిత అయిన బాబా నవజీవితాన్ని తయారుచేసుకునే పిల్లలను చూస్తున్నారు. ఈ నవజీవితం అంటే శ్రేష్ఠబ్రాహ్మణజీవితం ఉన్నదే నవయుగాన్ని రచించేటందుకు. ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క నవజీవితం నవయుగాన్ని తీసుకువచ్చేటందుకు. దీనిలో అన్నీ క్రొత్తవే,క్రొత్తవి, ప్రకృతి కూడా సతోప్రధానం అంటే క్రొత్తది.

ప్రాపంచిక లెక్కతో క్రొత్త సంవత్సరం జరుపుకుంటున్నారు – క్రొత్త సంవత్సరం యొక్క శుభాకాంక్షలు చెప్పుకుంటారు మరియు ఒకరికొకరు క్రొత్త సంవత్సరం యొక్క బహుమతులు కూడా ఇచ్చుకుంటారు. కానీ బాబా మీకు క్రొత్తయుగం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. సర్వాత్మలకు శుభవార్త వినిపిస్తున్నారు – ఇప్పుడు నవయుగం అంటే స్వర్ణిమప్రపంచం 'సత్యయుగం లేదా స్వర్గం' రానే వచ్చింది అని. ఇదే సేవ చేస్తున్నారు కదా! ఈ శుభవార్తను వినిపిస్తున్నారు కదా! క్రొత్తయుగం యొక్క స్వర్ణిమబహుమతిని కూడా ఇస్తున్నారు.ఏం బహుమతి ఇస్తున్నారు? జన్మజన్మలకు అంటే అనేకజన్మలకు విశ్వరాజ్యభాగ్యం.ఈ స్వర్ణిమబహుమతిలో అనేక బహుమతులన్నీ వచ్చేస్తాయి. ఈనాటి ప్రపంచంలో ఎవరు ఎంత పెద్ద బహుమతి ఇచ్చినా ఏమి ఇస్తారు? ఎవరైనా ఎవరికైనా కిరీటము లేదా సింహాసనం ఇచ్చినా కూడా అవి మీ సతోప్రధాన స్వర్ణిమబహుమతి ముందు గొప్పవా?

నవజీవన రచయిత బాబా పిల్లలైన మీ అందరికీ ఈ అమూల్య అవినాశి బహుమతిని ఇచ్చారు. అధికారి అయిపోయారు కదా! బ్రాహ్మణాత్మలు సదా తెగిపోని నిశ్చయంతో గట్టిగా చెప్తారు – ఈ విశ్వరాజ్యభాగ్యం మా యొక్క జన్మసిద్ధ అధికారం అని. ఇంత నిశ్చయం ఉందా! లేదా అప్పుడప్పుడు తక్కువ, అప్పుడప్పుడు ఎక్కువ అవుతుందా? "నిశ్చయం మరియు నిశ్చితం" – ఈ అధికారం నిర్ణయిచబడిపోయింది దీనిని ఎవరు కదపలేరు. నిశ్చయబుద్ధి ఆత్మలకు ఇది నిశ్చితం అయిపోయింది కనుక నిశ్చింతగా ఉన్నారు కదా లేదా ఏమైనా చింత ఉందా లభిస్తుందో లేదో తెలియదు? అని ఎప్పుడైనా సంకల్పం వస్తుందా? బ్రాహ్మణులు అయితే నిశ్చితం అయిపోతుంది బ్రాహ్మణుల నుండి ఫరిస్తాలు, పరిస్తాల నుండి దేవతలు. ఫక్కా నిశ్చయం ఉంది కదా! లేక కొద్దిగా అలజడి అవుతుందా? స్థిరంగా, అచంచలంగా ఉందా? ఈవిధమైన స్వర్ణిమబహుమతి బాబా మీకు ఇచ్చారు మరియు మీరేమి చేయాలి? ఇతరులకు ఇవ్వాలి. అల్పకాలిక బహుమతి అయితే ఆ సమయం సమాప్తి అయిపోతే ఆ బహుమతి కూడా సమాప్తి అయిపోతుంది. కానీ ఈ అవినాశి బహుమతి అయితే ప్రతి జన్మలో మీ తోడుగా ఉంటుంది.

వాస్తవానికి జరుపుకోవాలంటే నవయుగాన్నే జరుపుకోవాలి కానీ ఈ సంగమయుగంలో ప్రతి రోజు జరుపుకునేదే. ప్రతి రోజు మజాగా ఉండే రోజే, ప్రతిరోజు సంతోష ఊయలలో ఊగే రోజు లేదా సంతోషంలో నాట్యం చేసే రోజు, అవినాశి పాటలు పాడుకునే రోజు. కనుక

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితంలో ప్రతి రోజు జరుపుకుంటూ ఉంటున్నారు. బ్రాహ్మణాత్మలకు ప్రతిరోజూ ఉత్సాహ ఉల్లాసాలను పెంచే ఉత్సవం. అందువలనే స్మృతిచిహ్నా రూపంలో కూడా భారతదేశంలో అనేకరకాల ఉత్సవాలు జరుపుకుంటూ ఉంటారు. భారతదేశంలో సంవత్సరంలో అన్ని రోజులు జరుపుకునే రోజులు అనే ప్రసిద్ధత ఉంది. భారతదేశంలో జరుపుకునే ఉత్సవాలు మరెక్కడా జరుపుకోరు. అంటే అది బ్రాహ్మణులు ప్రతి రోజు ఉత్సవం జరుపుకున్న దానికి స్మృతిచిహ్నం. క్రొత్తసంవత్సరాన్ని జరుపుకుంటున్నారు. క్రొత్తసంవత్సరం జరుపుకునేటందుకు వచ్చారు. కేవలం ఒకరోజే జరుపుకుంటారా? మొదటి తేది అయిపోతే జరుపుకోవటం కూడా సమాప్తి అయిపోతుందా?

శ్రేష్ఠాత్మలైన మీకు క్రొత్తజన్మ అంటే ఈ బ్రాహ్మణ జన్మ యొక్క శ్రేష్ఠరాశి - ప్రతి రోజు జరుపుకోవటం, ప్రతి రోజు ఉత్సవం. మీ యొక్క ప్రతి రోజు శ్రేష్ఠాతిశ్రేష్ఠమైనది అని మీ జాతకంలో వ్రాసి ఉంది. సదా ఎగిరేకళలో ఉండటమే బ్రాహ్మణాత్మలైన మీ శ్రేష్ఠరాశి రెండు రోజులు బావుండి, ఆ తర్వాత కొద్దిగా తేడా రావటం అనేది ఉండదు. మంగళవారం బావుటుంది, గురువారం అంతకంటే బావుంటుంది కానీ శుక్రవారం విఘ్నం వస్తుంది... అనే ఇలాంటి రాశియా మీది? ఏదైతే జరుగుతూ ఉందో అది మంచిది మరియు జరగబోయేది ఇంకా మంచిది. దీనినే బ్రాహ్మణుల ఎగిరేకళ యొక్క రాశి అని అంటారు. బ్రాహ్మణ జీవితంలో రాశి మారిపోయింది. ఎందుకంటే క్రొత్తజన్మ తీసుకున్నారు కదా! ప్రాపంచిక లెక్కతో ఈరోజు క్రొత్త సంవత్సరం కానీ బ్రాహ్మణులైన మీ లెక్కతో విశేషంగా అవ్యక్త సంవత్సరాన్ని జరుపుకుంటున్నారు. క్రొత్త సంవత్సరం అంటే అవ్యక్తసంవత్సరాన్ని ప్రారంభిస్తున్నారు. కనుక ఈ క్రొత్త సంవత్సరం లేదా అవ్యక్త సంవత్సరం యొక్క ఇదే విశేష స్లోగన్‌ని సదా స్మృతి ఉంచుకోవాలి - సదా సఫలతకు విశేష సాధనం - ప్రతి సెకనుని, ప్రతి శ్వాసను, ప్రతి ఖజానాను సఫలం చేసుకోవాలి. సఫలం చేసుకోవటమే సఫలతకు ఆధారం. సంకల్పంలో అయినా, మాటలో అయినా, కర్మలో అయినా, సంబంధసంపర్కాలలో అయినా అన్నిరకాల సఫలతను అనుభవం చేసుకోవాలనుకుంటే సఫలం చేసుకుంటూ వెళ్ళండి, వ్యర్థం చేయకూడదు. స్వయం పట్ల సఫలం చేసుకోండి, ఆత్మల పట్ల సఫలం చేసుకోండి. అప్పుడు ఆ సఫలత స్వతహాగానే సంతోషాన్ని అనుభవం చేయిస్తుంది. ఎందుకంటే సఫలం చేసుకోవటం అంటే వర్తమానంలో సఫలత మరియు భవిష్యత్తుకి జమ చేసుకోవటం. ఎంతగా ఈ జీవితంలో సమయాన్ని సఫలం చేసుకుంటారో; సమయం యొక్క సఫలతకు ఫలస్వరూపంగా రాజ్యభాగ్యం యొక్క పూర్తి సమయం రాజ్యాధికారి అవుతారు. ప్రతి శ్వాసను సఫలం చేసుకుంటున్నారు; దీని ఫలస్వరూపంగా అనేక జన్మలు సదా ఆరోగ్యంగా ఉంటున్నారు. ఎప్పుడు నడుస్తూ, నడుస్తూ శ్వాస ఆగిపోదు, గుండె ఆగిపోదు. ఒకటికి వేలరెట్లు సఫలతను పొందుతున్నారు. ఈవిధంగానే సర్వఖజానాలను సఫలం చేసుకుంటున్నారు. దీనిలో కూడా విశేషంగా జ్ఞానఖజానాను సఫలం చేసుకుంటున్నారు, జ్ఞానం అంటే తెలివి. దీని ఫలస్వరూపంగా ఎంత తెలివైనవారిగా అవుతున్నారంటే - భవిష్యత్తులో అనేక మంత్రుల సలహా తీసుకోవలసిన అవసరం ఉండదు, స్వయమే తెలివైనవారిగా రాజ్యం నడిపిస్తారు. రెండవ ఖజానా - సర్వశక్తుల ఖజానా; ఎంతగా శక్తుల ఖజానాను కార్యంలో ఉపయోగిస్తారో, సఫలం చేసుకుంటారో అంతగా మీ భవిష్య రాజ్యంలో ఏ శక్తి యొక్క లోటు ఉండదు. సర్వశక్తులు స్వతహాగానే అఖండంగా, స్థిరంగా, నిర్విఘ్నంగా కార్యం యొక్క సఫలతను అనుభవం చేయిస్తాయి. ఏ శక్తి యొక్క లోటు ఉండదు.

Created by Universal Document Converter

ధర్మశక్తి, రాజ్యశక్తి రెండూ వెనువెంట ఉంటాయి. మూడవది - సర్వగుణాల ఖజానా; దీనికి ఫలస్వరూపంగా ఏవిధమైన గుణమూర్తిగా అవుతున్నారంటే అంతిమ సమయంలో కూడా మీ జడచిత్రాలకు 'సర్వగుణ సంపన్న దేవతలు' అనే మహిమ జరుగుతుంది. ఇలా ప్రతి ఖజానా యొక్క సఫలతకు ఫలస్వరూపం ఏమిటో మననం చేయండి. అర్థమైందా! పరస్పరం దీని గురించి ఆత్మికసంభాషణ చేసుకోవాలి. కనుక ఈ అవ్యక్త సంవత్సరంలో సఫలం చేసుకోవాలి మరియు సఫలతను అనుభవం చేసుకుంటూ ఉండాలి.

ఈ అవ్యక్తసంవత్సరం విశేషంగా బ్రహ్మాబాబాపై స్నేహంతో జరుపుకుంటున్నారు కదా! కనుక స్నేహానికి గుర్తు - స్నేహికి ఏది ఇష్టమో స్నేహం చేసేవారికి కూడా అదే ఇష్టం అవుతుంది. బ్రహ్మాబాబాకి దేనితో స్నేహం ఉండేది? మురళీతో. అన్నింటికంటే ఎక్కువ ప్రేమ మురళీతో ఉండేది కదా, అందుకే మురళీధరుడు అయ్యారు కదా! కనుకనే భవిష్యత్తులో కూడా మురళీధరుడు అయ్యారు. మురళీతో ప్రేమ ఉంది కనుకనే భవిష్య శ్రీకృష్ణునికి కూడా మురళిని గుర్తుగా చూపిస్తారు. బాబాకి దేనితో ప్రేమ ఉండేదో దానితో ప్రేమ ఉండటమే ప్రేమకుగుర్తు. బ్రహ్మాబాబాపై మాకు చాలా ప్రేమ ఉండేది మరియు ఉంది అని కేవలం చెప్పటం కాదు. కానీ ప్రేమకు గుర్తు ఏమిటి? ఎవరిపై బ్రహ్మాబాబాకు ప్రేమ ఉండేదో మరియు ఇప్పుడు కూడా ఉందో వారి ద్వారా సదా ప్రేమ కనిపించాలి, అటువంటి వారినే బ్రహ్మాబాబాకు ప్రియమైనవారు అని అంటారు. లేకపోతే నెంబర్‌వారీగా ప్రియమైనవారు అని అంటారు. నెంబర్‌వన్ అని అనరు, నెంబర్‌వారీ అని అంటారు. అవ్యక్త సంవత్సరం యొక్క లక్ష్యం - బాబాపై ప్రేమ యొక్క గుర్తులు ప్రత్యక్షంలో చూపించాలి - ఇదే జరుపుకోవటం. దీనినే మరోమాటలో బాబా సమానంగా అవ్వటం అని అంటారు. ఏ కర్మ చేస్తున్నా విశేషంగా అండర్‌లైన్ చేసుకోండి - కర్మ చేసే ముందు, మాట మాట్లాడేముందు, సంకల్పం చేసే ముందు ఇది బ్రహ్మాబాబా సమానంగా ఉందా? అని పరిశీలించుకోండి. ఇది ప్రేమకు గుర్తేనా? అని పరిశీలించుకుని అప్పుడు సంకల్పాన్ని స్వరూపంలోకి తీసుకురండి, మాటని నోటితో మాట్లాడండి, కర్మేంద్రియాలతో కర్మ చేయండి. మొదట పరిశీలించుకోండి తర్వాత ప్రత్యక్షంలోకి తీసుకురండి. ఆలోచించలేదు కానీ అయిపోయింది అనకండి. బ్రహ్మాబాబా యొక్క విశేష విశేషత ఏమిటంటే ఏది ఆలోచించేవారో అదే చేసేవారు, ఏది చెప్పేవారో అదే చేసేవారు. క్రొత్తజ్ఞానం కారణంగా ఎంత వ్యతిరేకత వచ్చినా కానీ తన స్వమానం యొక్క స్మృతితో, బాబా తోడు యొక్క సమర్థతతో మరియు ధృఢత, నిశ్చయం అనే శస్త్రాలతో, శక్తితో తన స్థితి అనే సీట్‌పై సదా అచంచలంగా, స్థిరంగా ఉండేవారు. స్థితిలో స్థితులైనప్పుడు వ్యతిరేకత ఏమి చేస్తుంది? వ్యతిరేకత, స్థితిని ధృఢంగా చేస్తుందే కానీ కదిలించదు, మరింత ధృడంగా చేస్తుంది. అలా ప్రత్యక్షంగా విజయీ అయిన దానికి రుజువు మీరు మరియు నలువైపుల సేవయే రుజువు. మొదట్లో వీరు గడబిడ చేసేవారు అనేవారు కానీ ఇప్పుడు అద్భుతం చేసి చూపించారు అంటున్నారు. ఇది ఎలా జరిగింది? వ్యతిరేకతను మీ శ్రేష్టస్థితి ద్వారా సమాప్తి చేసేశారు.

ఇప్పుడు ఈ సంవత్సరంలో ఏం చేస్తారు? ఎలా అయితే బ్రహ్మాబాబా నిశ్చయం ఆధారంగా, ఆత్మిక నషా ఆధారంగా, నిశ్చితం అయిపోయిన నిర్ణయం అని తెలుసుకుని సెకనులో అన్నింటినీ సఫలం చేసుకున్నారు, తన కోసం ఉంచుకోలేదు సఫలం చేసుకున్నారు. దాని యొక్క ప్రత్యక్షరుజువు చూసారు కదా - చివరిరోజు వరకు కూడా తనువుతో ఉత్తరాలు వ్రాయటం ద్వారా సేవ చేసారు,

Created by Universal Document Converter

నోటితో మహావాక్యాలను ఉచ్చరించారు. చివరి రోజు కూడా సమయం, సంకల్పం మరియు శరీరాన్ని సఫలం చేసుకున్నారు. అంటే స్నేహానికి గుర్తు – సఫలం చేసుకోవటం. సఫలం చేసుకోవటం అంటే శ్రేష్ట కార్యంలో ఉపయోగించటం. సఫలత యొక్క లక్ష్యం పెట్టుకుంటే వ్యర్ధం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. ఎలా అయితే వెలుగు ద్వారా అంధకారం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది, ఒకవేళ అంధకారన్ని తొలగించాలని అనుకుంటూ ఉంటే సమయం కూడా వ్యర్ధం అవుతుంది, శ్రమ కూడా వ్యర్ధం. ఇలాంటి శ్రమ చేయకండి, ఈరోజు క్రోధం వచ్చేసింది, ఈరోజు లోభం వచ్చేసింది, ఈరోజు వ్యర్ధం వినేశాను, మాట్లాడేశాను, ఈరోజు వ్యర్ధం అయిపోయింది అని అనుకుంటూ అనుకుంటూ శ్రమిస్తూ ఉంటే బలహీనం అయిపోతారు. దీనికి బదులు సఫలం చేసుకోవాలి అనే లక్ష్యం పెట్టుకుంటే వ్యర్ధం స్వతహాగానే సమాప్తి అయిపోతుంది. సఫలం చేసుకోవాలి అనే లక్ష్యం పెట్టుకోవటం అంటే వెలుగుని ప్రసరించటం, దీని ద్వారా అంధకారం స్వతహాగానే సమాప్తం అయిపోతుంది. అర్ధమైందా!

అవ్యక్త సంవత్సరంలో ఏమి చేయాలి? బాప్‌దాదా కూడా చూస్తారు, నెంబర్‌వన్ ప్రియమైనవారిగా అవుతారా, నెంబర్‌వారీ ప్రియమైనవారిగా అవుతారా? అందరూ నెంబర్‌వన్‌గా అవుతారా? డబల్‌విదేశీయులు ఎలా అవుతారు? నెంబర్‌వన్ అవుతారా? నెంబర్‌వన్ అవుతాం అనటం అయితే చాలా సహజం. లక్ష్యం ధృఢంగా ఉంటే లక్షణాలు తప్పక వస్తాయి. లక్ష్యం లక్షణాలను తీసుకువస్తుంది. ఇప్పుడు పరస్పరం ప్లాన్ తయారుచేసుకోండి, ఆలోచించుకోండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఒకవేళ అందరు నెంబర్‌వన్‌గా అయిపోతే ఇంకా సంతోషం. మొదటి తరగతి అనేది చాలా పెద్దది కనుక కాగలరా? మొదటి తరగతిలో అన్నీ మొదట తరగతిగానే ఉంటాయి. క్రొత్త సంవత్సరంలో అందరు నెంబర్‌వన్‌గా అయ్యేటందుకు శుభాకాంక్షలు. వ్యర్ధంపై విజయం(విన్) పొందితే మొదటి నెంబరు(వన్) అవుతారు. వ్యర్ధంపై విజయం పొందకపోతే మొదటి నెంబరు కాలేరు. వ్యర్ధఖాతా ఇప్పటికీ ఉంది – కొంతమందికి సంకల్పంలో, కొంతమందికి మాటలో, కొంతమందికి సంబంధ, సంపర్కాలలో ఉంది. ఇప్పుడు ఖాతా అంతా సమాప్తి అవ్వలేదు అందువలన అప్పుడప్పుడు బయటకి వస్తుంది. కానీ లక్ష్యం అనేది గమ్యానికి తప్పక చేరుస్తుంది. వ్యర్ధానికి స్టాప్ అనగానే స్టాప్ అయిపోవాలి. స్టాప్ చేసే శక్తి వచ్చినప్పుడు పాతఖాతా ఏదైతే ఉందో అది సమాప్తి అయిపోతుంది. ఇంత శక్తి ఉండాలి. ఇది పరమాత్మని సిద్ధి. మంత్రతంత్రాల ద్వారా అల్పకాలిక అద్భుతాలను చూపిస్తారు కానీ మీరు పరమాత్మ సిద్ధిని పొందేవారు కనుక విధి ద్వారా సిద్ధిని పొందేవారు. పరమాత్మ సిద్ధి చేయలేనిది ఏమిటి! స్టాప్ అని ఆలోచించగానే స్టాప్ అయిపోవాలి ఇంత శక్తి ఉందా? లేదా స్టాప్ అన్న తర్వాత కూడా ఒకటి, రెండు రోజులు పట్టడం, ఒక గంట లేదా 10 గంటలు అయిపోవాలి? ఇంత శక్తి ఉందా? లేదా స్టాప్ అని అనిన తర్వాత కూడా స్టాప్ అవ్వడానికి ఒకరోజు లేదా ఒకగంట పడుతుందా? స్టాప్ అనగానే స్టాప్ అయిపోవాలి. ఈ గుర్తుని బాబాకి చూపించాలి. అర్ధమైందా!

సేవా సఫలత లేదా ప్రత్యక్షత అనేది డ్రామానుసారం పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా పెరుగుతుంది కదా! మొదట వారిని మీరు ఆహ్వానించేవారు, ఇప్పుడు వారు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు. సేవా సఫలత ప్రత్యక్షం అవుతుంది కదా! మీకు ఏ స్టేజ్ లేదా డిగ్రీ లభించవలసిన అవసరం లేదు కానీ ఇది సేవ యొక్క ప్రత్యక్షత. భగవంతుని డిగ్రీ మరియు ఈ డిగ్రీ [illegible]!

Created by Universal Document Converter

(ఉదయపూర్ విశ్వవిద్యాలయం వారు దాదీజీకి డాక్టరేట్ యొక్క గౌరవ బిరుదునిచ్చారు) ఇది కూడా ప్రత్యక్షతకు ఒక సాధనం. ఈ సాధనాల ద్వారా సేవ యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. తయారైపోయిన వేదిక మీకు లభించవలసిందే. ఆరోజు కూడా రావలిసిందే – ధర్మనేతలు కూడా మిమ్మల్ని ఆహ్వానించి మిమ్మల్నే ముఖ్య అతిథిగా చేస్తారు. ఇప్పుడు కొద్దిగా బయటి రూపురేఖ కోసం వారిని ముఖ్య అతిథిగా పెట్టవలసి వస్తుంది కానీ ఈ పవిత్ర ఆత్మలకే సీట్ లభించాలి అని వారు లోపల అనుభవం చేసుకుంటున్నారు. రాజకీయ నాయకులైతే పైకి అనేస్తున్నారు కూడా – మమ్మల్ని ఛీఫ్‌గెస్ట్‌గా చేస్తున్నారు కానీ మీరు అయితేనే శ్రేష్ఠంగా ఉంటుంది అని. కానీ డ్రామాలో పేరు వారిది, పని మీది అవుతుంది.ఎలా అయితే సేవలో ప్రత్యక్షత జరుగుతూ ఉందో, విధి కూడా మారుతూ ఉందో అదేవిధంగా ప్రతి ఒక్కరు స్వయంలో సంపూర్ణత మరియు సంపన్నతను ప్రత్యక్షం చేయండి. ఇప్పుడు దీని అవసరం ఉంది మరియు తప్పక సంపన్నం అవ్వవలసిందే. మీకు సఫలత లభించే తీరుతుంది అని కల్పకల్పాల గుర్తు (విజయీమాల) రుజువు చేస్తుంది. విజయీమాల అంటే ఏమిటి? మీరు విజయీగా అయ్యారు, సఫలతామూర్తి అయ్యారు కనుకనే ఆ గుర్తు తయారయ్యింది కదా! ఈ నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు. ఇప్పుడు ఇంతగా తయారవ్వలేదు, ఇప్పుడింకా గొడవలు జరుగుతున్నాయి అని ఎవరు ఎంతగా అనుకున్నా కానీ మీరు భయపడవలసిన విషయం లేదు, కల్పకల్పాలుగా సఫలత లభించిన దానికి ఇది స్మృతిచిహ్నం. ఏమి జరుగుతుందో, ఎలా జరుగుతుందో అని ప్రశ్నార్థకం పెట్టవలసిన అవసరం లేదు. జరగాల్సిందే. నిశ్చితం అయిపోయింది కదా! నిశ్చితం అయిపోయిన నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు. నావ మరియు నావికుడు గట్టిగా ఉంటే ఏ తుఫాను అయినా కానీ నావను ముందుకి తీసుకువెళ్ళే సాధనమే అవుతుంది. తుఫాను కూడా కానుక అయిపోతుంది, అందువలన మధ్యమధ్యలో ఇటువంటి విఘ్నాలు వస్తాయి. కానీ విధి అచంచలంగా నిశ్చితం అయిపోయింది. ఇంత నిశ్చయం ఉందా? లేక పైకి క్రిందకి చూసి భయపడుతున్నారు –ఎలా అవుతుందో, ఎప్పుడు అవుతుందో తెలియదు అని. ప్రశ్నార్థకం వస్తుంది. కానీ ఈ తుఫానులే కానుకగా అయిపోతాయి. అర్థమైందా! ఇటువంటి వారినే నిశ్చయబుద్ధి విజయీ అని అంటారు. కేవలం తండ్రిని అనుసరించండి. మంచిది.

స్థిరమైన నిశ్చయబుద్ధి విజయీ ఆత్మలందరికీ, సదా ప్రతి ఖజానాను సఫలం చేసుకునే సఫలతామూర్తి ఆత్మలకు, సదా ప్రతి అడుగులో సహజంగా బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, సదా క్రొత్తజీవితం మరియు క్రొత్తయుగం యొక్క స్మృతిలో ఉండే సమర్థ ఆత్మలకు, సదా స్వయంలో బాబాపై ఉన్న స్నేహం యొక్క గుర్తులను ప్రత్యక్షం చేసే విశేషాత్మలకు శ్రేష్ఠపరివర్తన యొక్క ,అవ్యక్తసంవత్సరం యొక్క శుభాకాంక్షలు మరియు నమస్తే.

Created by Universal Document Converter